WWW.SAKSHYAM.COM

సత్యం, సమర్థత, విశ్వసనీయత


# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
బుధవారం 02 జూలై 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 184
పేజీలు: 08 | వెల: రూ.2:00



## అన్ని రైల్వే సర్వీసులు ఒకే చోట

అందుబాటులోకి 'రైల్‌వన్' సూపర్ యాప్

న్యూఢిల్లీ,జులై 1(సాక్ష్యం): రైలు ప్రయాణికులకు గుడ్ న్యూస్. రైల్వేకు సంబంధించిన అన్ని సేవలూ ఒకేచోట అందించే 'రైల్ వన్ సూపర్ యాప్' ) ఇప్పుడు అందుబాటులోకి వచ్చింది. తొలుత 'స్వరైల్' పేరిట ఈ యాప్‌ను రైల్వేశాఖ పరీక్షించింది. అయితే

మిగతా 2 లో..



## దేశ ఆర్థిక ముఖచిత్రానికి జీఎస్‌టీ కొత్త రూపు

ఆర్థికాభివృద్ధికి శక్తివంతమైన ఇంజిన్‌లా జీఎస్‌టీ

జీఎస్‌టీ 8వ వార్షికోత్సవంలో ప్రధాని నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ,జులై 1(సాక్ష్యం): భారత ఆర్థిక వ్యవస్థలో వస్తు, సేవల పన్ను(జీఎస్‌టీ) మైలురాయి లాంటి సంస్కరణ అని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. జీఎస్‌టీ 8వ వార్షికోత్సవం సందర్భంగా ఎక్స్‌లో

మిగతా 2 లో..



# వెనక్కి తగ్గేది లేదు

## జలాల విషయంలో రాజీపడేది లేదు

- తెలంగాణకు మరణశాసనం రాసిన కేసీఆర్, హరీష్‌రావు
- గోదావరి మిగులు జలాలపై ఏపీకి అనుకూలంగా నిర్ణయం
- రాష్ట్ర నీటి హక్కులు కాపాడడంలో కేసీఆర్ పూర్తిగా విఫలం
- కాళేశ్వరంతో లక్షకోట్లు వృధా చేసిన కేసీఆర్
- అది పూర్తి చేయాలంటే మరో 50వేల కోట్లు ఖర్చు చేయాలి
- ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ క్షుద్రపూజలు చేస్తున్నారు
- చంద్రబాబును భూతంగా చూపించడానికి పూజలు
- మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి
- కేసీఆర్ హయాంలోనే బనకచర్లకు శ్రీకారం
- గోదావరి జలాలను సీమకు తరలించే యత్నం
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన ఉత్తమ్



**గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీరుపై రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "పదేళ్ల పాటు నీటిపారుదల శాఖను కేసీఆర్, హరీశ్ రావులే చూశారు. వారే రాష్ట్ర నీటి హక్కులను కాపాడతారని ప్రజలంతా భావించారు. కానీ దురదృష్టవశాత్తు వారి నిర్ణయాల వల్లే తెలంగాణకు తీరని నష్టం జరిగింది" అని ఆయన అన్నారు. కృష్ణా జలాల్లో మొత్తం 811 టీఎంసీలకు గాను తెలంగాణకు కేవలం 299 టీఎంసీలు చాలని, మిగిలిన 68 శాతం నీటిని ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని 2015లో వారే సంతకాలు చేశారని రేవంత్ ఆరోపించారు.**

హైదరాబాద్,జులై 1(సాక్ష్యం): తెలంగాణ జలాల విషయంలో రాజీపడేది లేదని సీఎం రేవంత్‌రెడ్డి కుండబద్దలు కొట్టారు. రాష్ట్రానికి చెందిన నీటిహక్కులు కాపాడటంలో రాజకీయంగా, సాంకేతికంగా, న్యాయపరంగా పోరాడుతూనే ఉంటామని చెప్పారు. ప్రజాభవన్‌లో 'గోదావరి–బనకచర్ల'పై ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చింది. ప్రజాభవన్ లో బనకచర్ల ప్రాజెక్టు పైనా తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మన్లు,ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. 'నీటిపారుదల శాఖను పదేళ్లపాటు కేసీఆర్, హరీశ్‌రావు చూశారు. రాష్ట్ర నీటి హక్కులను వాళ్లు కాపాడతారని అందరూ భావించారు. కానీ వాళ్లే నష్టం చేశారు. 811 టీఎంసీల్లో తెలంగాణకు 299 టీఎంసీలు చాలని.. 68 శాతం జలాలు ఏపీకి కేటాయిస్తే అభ్యంతరం లేదని 2015లో సంతకం చేశారు. 2015లో కేసీఆర్, హరీశ్‌రావు చేసిన సంతకాలే తెలంగాణకు మరణశాసనంగా మారాయి. కృష్ణా పరివాహక ప్రాంతం పరంగా చూస్తే తెలంగాణకే ఎక్కువ దక్కాలి. ప్రాజెక్టులు పూర్తికాకపోవడంతో కేటాయించిన 299 టీఎంసీలు కూడా వాడుకోలేని పరిస్థితి

మిగతా 2 లో..

**సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం పాశమైలారం అగ్ని ప్రమాదం ఘటన లో మృతుల సంఖ్య 35కి చేరింది. పలువురు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ప్రమాదంలో 42 మంది గాయపడ్డారని సమాచారం. సోమవారం ఉదయం సిగాచి కెమికల్స్ కంపెనీలో భారీ పేలుడు సంభవించడంతో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. సోమవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు భారీ వర్షం కురవడంతో సహాయక చర్యలకు ఆటంకం తలెత్తింది. అక్కడ శిథిలాల కింద మరికొందరు చిక్కుకుని ఉంటారని అధికారులు, రెస్క్యూ టీమ్ భావిస్తోంది.**

# తీవ్ర విషాదం

- పాశమైలారంలో అరణ్య రోదన
- గంట గంటకూ మృతుల సంఖ్య
- పేలుడు ఘటనలో 42 మంది మృతి
- లభించని మరో 27 మంది ఆచూకీ
- విషమంగా 12 మంది పరిస్థితి
- సహాయ చర్యల్లో శ్రమిస్తున్న సిబ్బంది

హైదరాబాద్,జులై 1(సాక్ష్యం): పటాన్ చెరు ఇండస్ట్రియల్ ఏరియాలోని పాశమైలారంలోని ఓ కెమికల్ ఫ్యాక్టరీలో రియాక్టర్ పేలిన ఘటన దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ఘటనలో 42 మంది మృతి చెందినట్టు అధికారులు తెలిపారు. మరో 27 మంది కార్మికుల ఆచూకీ తెలియరాలేదని కలెక్టర్ అన్నారు. ఇంకా 12 మంది పరిస్థితి తీవ్ర ఉద్రిక్తంగా ఉన్నట్టు తెలుస్తోంది. క్షతగాత్రులకు తీవ్రమైన కాలిన గాయాలు కావడంతో పరిస్థితి విషమించి ప్రాణాలు కోల్పోతున్నారు.

మిగతా 3 లో..




### పాశమైలారం ఘటనపై సిఎం సీరియస్

- ప్రమాదానికి సంబంధించిన వివరాలు తెలుసుకోండి
- ఇకముదు ఇలా జరక్కుండా చర్యలు తీసుకోండి
- గతంలో ఇలా జరిగిందా అన్నది ఆరా తీయండి
- సిగాచీ యాజమాన్యంపై సిఎం రేవంత్ మండిపాటు
- ప్రమాదస్థలిని పరిశీలించి అధికారులతో సమీక్ష
- బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- మృతుల కుటుంబాలకు కోటి పరిహారం

సంగారెడ్డి,జూలై 1(సాక్ష్యం): పాశమైలారం ప్రమాదంపై సిఎం రేవంత్ రెడ్డి ఆరా తీసారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు సేకరించాలని, గతంలో ఇలాగా ఎప్పుడైనా జరిగిందా అన్నది తెలుసుకోవాలన్నారు. ప్రమాద స్థలిని సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారంఉదయం అధికారులు, మంత్రులతో కలసి పరిశీలించారు. అనంతరం పరిశ్రమలశాఖ అధికారులు, మంత్రులతో సమీక్షించారు. ప్రమాదం జరిగిన పరిశ్రమలో

మిగతా 3 లో..



# ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించడమే లక్ష్యం

- పరిశోధనాభివృద్ధి, ఆవిష్కరణల్లో ప్రైవేటుకు ప్రోత్సాహం
- ఆర్‌డీఐలో ప్రైవేటు రంగ పెట్టుబడులకు వడ్డీరహిత ఫైనాన్సింగ్
- ఈ స్కీమ్‌కు రూ.లక్ష కోట్లు కేటాయింపునకు కేబినేట్ ఆమోదం
- జాతీయ క్రీడా విధానం -2025కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం
- కేబినేట్ కీలక నిర్ణయాలు వెల్లడించిన మంత్రి అశ్వినీ వైష్ణవ్



న్యూఢిల్లీ,జులై 1(సాక్ష్యం): పరిశోధనాభివృద్ధి, ఆవిష్కరణల రంగంలో ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించ డమే లక్ష్యంగా పరిశోధన–అభివృద్ధి– ఆవిష్కరణ పథకానికి కేంద్ర కేబినేట్ ఆమోదం తెలిపింది. ఈ స్కీమ్‌కు రూ.లక్ష కోట్లు కేటాయింపునకు పచ్చజెండా ఊపింది. ఆర్‌డీఐలో ప్రైవేటు రంగ పెట్టుబడులను ప్రోత్సహించేందుకు తక్కువ వడ్డీ రేటు లేదా వడ్డీరహిత దీర్ఘకాలిక ఫైనాన్సింగ్ లేదా రీఫైనాన్సింగ్ అందించడమే ఈ పథకం లక్ష్యమని కేంద్రం పేర్కొంది. ప్రైవేట్ రంగం నిధుల విషయంలో ఎదుర్కొనే అడ్డంకులు, సవాళ్లను అధిగమించేందుకు దీన్ని డిజైన్ చేసినట్లు తెలిపింది. ప్రధానమంత్రి అధ్యక్షతన ఉన్న అనుసంధన్ జాతీయ పరిశోధనా ఫౌండేషన్ పాలక మండలి.. ఆర్‌డీఐ పథకానికి దిశానిర్దేశర చేస్తుందని పేర్కొంది. కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలను కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. కేంద్ర క్యాబినెట్ మంగళవారంనాడు పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. రూ.3 లక్షల కోట్లకు పైగా విలువచేసే పలు కీలక పథకాలకు

మిగతా 2 లో..

### ప్రముఖ ఇంద్రజాలికుడు బీవీ పట్టాభిరామ్ మృతి

గుండెపోటుతో మృతి చెందినట్లు వెల్లడి

హైదరాబాద్,జులై1(సాక్ష్యం): ప్రముఖ ఇంద్రజాలికుడు బీవీ పట్టాభిరామ్ మరణించారు. మంగళవారం హైదరాబాద్‌లో ఖైరతాబాద్‌లోని స్వగృహంలో ఆయన గుండెపోటుతో మరణించారు. ఆయన వయస్సు 75 సంవత్సరాలు. హిప్నాటిస్టుగా ఆయన పేరు పొందారు. బుధవారం ఉదయం 9 గంటలకు స్వగృహం వద్ద అభిమానుల

మిగతా 3 లో..

### తెలంగాణ రైజింగ్ - 2047' లక్ష్యం దిశగా సమాయత్తం

సీఎస్‌తో మిషన్ కర్మయోగి బృందం భేటీ

లక్ష్యసాధనతో ముందుకు సాగాలని సూచన

హైదరాబాద్,జులై 1(సాక్ష్యం): రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'తెలంగాణ రైజింగ్ – 2047' లక్ష్యం దిశగా ప్రభుత్వ యంత్రాంగాన్ని సమాయత్తం

మిగతా 3 లో..

# అందరం కలిసికట్టుగా పనిచేద్దాం



- ఎందరో కార్యకర్తల త్యాగం వల్లే ఈ స్థాయికి..
- కలసికట్టుగా పార్టీ విజయానికి కృషి
- స్థానిక ఎన్నికల నుంచి విజయం నమోదు చేద్దాం
- యువత, మహిళలు పార్టీలోకి రావాలి
- బీజేపీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన రామచంద్రరావు
- బీజేపీ అధ్యక్షుడిగా రామచందర్ రావు ఏకగ్రీవం!

3 లో

## భారత నౌకాదళంలోకి ఐఎన్ఎస్ తమల్

కాలినన్‌గ్రాడ్‌లో జల ప్రవేశం

స్టెల్త్ ఫ్రిగేట్ ఐఎన్ఎస్ తమల్ భారత నౌకాదళంలోకి చేరింది. కాలినన్‌గ్రాడ్‌లో మంగళవారం అది జల ప్రవేశం చేసింది. ఈ నౌక రష్యాలో తాయారు చేశారు. 125 మీటర్ల పొడవు, 3,900 టన్నుల బరువున్న ఈ యుద్ధ నౌక భారతీయ, రష్యన్ అత్యాధునిక సాంకేతికతల మిశ్రమంగా అధికారులు పేర్కొన్నారు.



# సంపాదకీయం

## పాశమైలారానికి ఎవరు బాధ్యులు?

కంపెనీ సైరన్ మోగే సమయానికి అంతా ఉత్సాహంగా తాము రోజూ పనిచేస్తున్న ఫ్యాక్టరీలో చేరారు. పొద్దున్నే సద్దికట్టుకుని వచ్చిన వారు కొందరు...ఇక్కడే టిఫిన్ చేద్దామనుకున్న వారు మరికొందరు.. రోజూలాగు డ్యూటీలో చేరారు. ఇదే తమకు ఆఖరి రోజని..తమ వారిని ఇక చూడలేమని వారు అనుకోలేదు. అలాగే కుటుంబీకులు కూడా రోజులాగానే వీడ్కోలు పలికినా...సాయంత్రానికి మళ్లీ వస్తారన్న నమ్మకంతో ఉన్నారు. కనీసం కడసారి చూపుకైనా నోచుకోలేని దుస్థితిలో ఇప్పుడు ఉన్నారు. 45 కుటుంబాలు ఛిద్రమయ్యాయి. దీనికి ఎవరు బాధ్యులు. రక్షణ చర్యలు తీసుకోకుండా యథాలాపంగా నడిపిన కంపెనీదా... లేకపోతే, నిర్లక్ష్యం వహించిన అధికారులదా అన్నది తేలాలి. ఏ ప్రమాదం జరిగినా కంటితుడుపు చర్యలు తప్ప కఠిన చర్యలకు ఉపక్రమించడం లేదు. పాశమైలారం కావచ్చు, ఇండస్ట్రియల్ పార్కుల్లోనే భద్రత డొల్ల అని తేలింది. సరైన భద్రతా ప్రమాణాలు లేకుండానే ఇలాంటి వందల కంపెనీలు నడుస్తున్నాయి. పేరుకే కార్మికశాఖ ఉంది. కార్మికుల గురించి వారు పెద్ద స్పందించరు. హైదరాబాద్ క్రాస్ రోడ్డులో ఉన్న అంజయ్య భవన్‌కు వెళితే ఎన్నో దీనగాధలు కనిపిస్తాయి. కార్మికశాఖ మంత్రి కావచ్చు...అసలు మంత్రులకే తమ విధులేమిటో తెలియదు. కేవలం మంత్రి పదవులే లక్ష్యంగా పెట్టుకుని రాజ్యమేలుతున్నారు. కార్మిక శాఖను చూస్తున్న మంత్రికి ఎన్ని కర్మాగారాలు ఉన్నాయి..వాటిని సక్రంగా మెయింటెయిన్ చేస్తున్నారా లేదా తెలుసుకునే అవకాశం రాలేదు. ఎందుకంటే ఆయన పదవి చేపట్టి నెలకూడా దాటి ఉండకపోవచ్చు. అలాగని గతంలో పనిచేసిన కార్మిక మంత్రులు ఎవ్వరూ కూడా ఈ ఛాలయకు రాలేదు. పదవి ఇచ్చిన రాహుల్‌కు కృతజ్ఞతలు చెప్పుకోవడం, ఇతర రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొనడంతోనే ఆయనకు సరిపోయింది. నిజానికి ఏ మంత్రికీ తమ శాఖలో ఏముందో, ఏం జరుగుతందో తెలియదు. రాజకీయాలు తప్ప మరోటి వారికి తెలియదు. బిజెపి అధ్యక్షుడు ఎవరు..బిసియా, బ్రాహ్మణుడా అన్న చర్చ చేయడంలోనే మంత్రుల కాలం గడిచింది. చనిపోయినవారిలో ఇప్పుడు ఎందరు బిసిలు, ఎస్సీలు పోయారు, ఎంతమంది అగ్రకులాల వారు తప్పించుకున్నారో ఈ మంత్రులను అడిగి తెలుసుకోవాలి. ప్రాణానికి కులమతం లేదని తెలుసు కోవాలి. అందుకే ప్రమాదానికి గల కారణాలు వెతకాలి. కఠిన చర్యలు తీసుకోవాలి. ఇలాంటి మరో దుర్ఘటన జరక్కుండా మంత్రి వివేక్ కార్మిక శాఖను అప్రమత్తం చేయాలి. సిగాచి లాంటి సంస్థలను జల్లెడ పట్టాలి. నిబంధనలకు అనుగుణంగా పరిశ్రమలు నడుస్తున్నాయా లేదా అన్నది పరిశీలించాతి. ఎందుకంటే సంగారెడ్డి జిల్లా పాశమైలారం ఘటనలో మృతుల సంఖ్య 45కు చేరింది. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. భవనం, శిధిలాల కింద మరికొందరు చిక్కుకున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. వెలికితీసిన మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశమున్నట్లు అధికారులు చెబుతున్నారు. ప్రమాద సమయంలో పరిశ్రమలో 108 మంది కార్మికులు ఉన్నట్లు సమాచారం. క్షతగాత్రుల్లో 11 మంది పరిస్థితి పరిస్థితి విషమంగా ఉంది. వారికి ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు. సిగాచి రసాయన పరిశ్రమలో రియాక్టర్ పేలడంతో మంటలు ఎగిసిపడ్డాయి. ఇలా ఎందుకు జరిగిందన్నది ప్రాథమిక విచారణ జరగాలి. పేలుడు ధాటికి కార్మికులు సుమారు 100 మీటర్ల దూరం ఎగిరిపడ్డారంటే తీవ్రత ఎంతగా ఉందో అర్థం చేసుకోవచ్చు. పేలుడు తీవ్రతకు ఉత్పత్తి విభాగం ఉన్న భవనం కూలిపోగా.. మరో భవనానికి బీటలు వారాయి. సమాచారం అందుకున్న కార్మికుల కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలతో అక్కడి పరిస్థితి భీతావహంగా మారింది. ఇక ఇక్కడ కార్మికులే కాదు..అందులో పనిచేస్తున్న ఇతర ఉద్యోగులు కూడా ఉన్నారు. సిగాచి రసాయన పరిశ్రమలో జరిగిన పేలుడు ఘటనలో ప్లాంట్ వైస్ ప్రెసిడెంట్ ఎల్ఎన్ గోవన్ దుర్మరణం పాలయ్యారు. గోవన్ ప్లాంట్‌లోకి అడుగుపెట్టిన సమయంలోనే పేలుడు సంభవించింది. ప్రమాదంలో కడపజిల్లాకు చెందిన ఓ ప్రేమజంట పెళ్లి చేసుకున్న మధురజ్ఞాపకం మరువకుండానే అనంతలోకాలు పోయారు. మొన్నటికి మొన్న ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమాన ప్రమాద ఘటనకు సంబంధించిన విషాదం మరువక ముందే ఈ ఘటన జరగడం విచారకరం. పరిశ్రమల్లో భద్రతపై త్వరలోనే ఓ కమిటీ వేస్తామని కార్మిక మంత్రి వివేక్ తెలిపారు. అధిక పనిగంటలపై కార్మికులు ఫిర్యాదు చేస్తే లేబర్ కమిషన్ దర్యాప్తు చేస్తుందన్నారు. ఫిర్యాదు చేయడం కాదు...అలా జరుగుతుందా లేదా అన్న విషయం ఆరా తీయాల్సింది కార్మికశాఖనే. ఈ పరిశ్రమలో మైక్రో క్రిస్టలైన్ సెల్యులోజ్ అనే పౌడర్ తయారు చేస్తున్నారు. గత 40 ఏళ్లుగా ఈ సంస్థ పని చేస్తోందని తెలిపారు. ఈ ఘటన నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలో పలు రసాయన పరిశ్రమల భద్రతపై అధికారులు మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఎక్కడైన ప్రమాదం జరిగినప్పుడే యాజమాన్యాలు పలు జాగ్రత్తలు తీసుకుంటాయి. తర్వాత భద్రతా పరమైన అంశాల జోలికి వెళ్లడం లేదు. ముఖ్యంగా రసాయన పరిశ్రమలను చాలా జాగ్రత్తగా నిర్వహించాల్సి ఉంటుంది. రసాయనాల మధ్య ఒత్తిడి పెరిగి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది. అందుకే కంపెనీకి సంబంధించిన ఇంజినీర్లతో యంత్రాలను తనిఖీ చేయించాలి. జిల్లా అధికారులూ పరిశ్రమలను నిరంతరంగా తనిఖీ చేయాలి. కాలుష్య నియంత్రణ మండలి, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికారి, అగ్నిమాపక శాఖ అధికారులు తనిఖీలకు వెళ్తుంటారు. వీరు తనిఖీలు చేసి ఏడాది నుంచి రెండేళ్ల కాలపరిమితికి అనుమతులు ఇస్తుంటారు. క్షుణ్ణంగా పరిశీలన చేయకపోవడంతో ఇలాంటి ప్రమాదాలకు ఆస్కారం ఏర్పడుతోంది. ప్రభుత్వం సూచించిన నిబంధనల ప్రకారం పరిశ్రమల నిర్వహణ ఉండాలి. ఇవి కాగితాల్లోనే కనిపిస్తాయి. ప్రతి పరిశ్రమలలో అగ్నిప్రమాదాల నివారణకు ఫైర్ వాహనాలు, సిబ్బంది ఉండాలి. అంతేకాదు అగ్నిమాపక సిబ్బందిని వారే నియమించుకోవాలి. ఈ కార్మికులు మూడు షిఫ్టుల్లో పనిచేయాలి. కానీ ఒక్కరిని కూడా నియమించు కోలేదు. నైపుణ్యం కలిగిన కార్మికులను తీసుకోవట్లేదు. తక్కువ వేతనాలు ఇస్తూ ఇతర రాష్ట్రాలకు చెందిన కూలీలనే పనిలోకి తీసుకుంటున్నారు. చిన్నచిన్న ప్రమాదాల బారినపడి కార్మికులు మృతిచెందిన విషయాన్ని బయటకు పొక్కకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇవన్నీ ఇకనుంచి బంద్ కావాలి. క్షేత్రస్తాయిలో ఒక్కో పరిశ్రమను అడుగడుగునా తనిఖ్రీ చేయాలి. నిపుణుల బృందంద పరిశీలించాలి. అప్పుడే ప్రమాదాలను కొంతయినా నివారించగలుగుతామని గుర్తించాలి.

# వెనక్కి తగ్గేది లేదు

మొదటిపేజీ తరువాయి..

వచ్చింది. ఉమ్మడి ఏపీలో ప్రారంభించిన ప్రాజెక్టులను పదేళ్లపాటు పట్టించుకోలేదు. ఏపీ మాత్రం పూర్తి చేసుకున్న ప్రాజెక్టులకు నీటిని తరలించుకుపోతోందని రేవంత్‌రెడ్డి అన్నారు. నీళ్ళకు తెలంగాణ ప్రజలకు అనుబంధం ఉంది.. నీళ్లలో జరిగిన అన్యాయం పైనే తెలంగాణ ఉద్యమం కొనసాగింది.. నీళ్ల విషయంలో అందరిదీ ఏకాభిప్రాయమే.. తెలంగాణ హక్కులు కాపాడాలనేది మా ఆలోచన అన్నారు. అయితే, కేసీఆర్, హరీష్ రావుల దగ్గరే తొమ్మిదిన్నరేళ్ల పాటు నీటి పారుదల శాఖ ఉంది.. వాళ్ళ మీద పెట్టిన నమ్మకం వమ్ము చేశారు.. వాళ్ళు తీసుకున్న నిర్ణయాలు తెలంగాణకి గుదిబండలాగా మారింది.. నికర జలాల మీద కేటాయింపుల్లో స్పష్టత ఉందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఇక, కృష్ణా నదిలో 811 టీఎంసీలలో 299 టీఎంసీలు తెలంగాణకు చాలు అని కేసీఆర్ సంతకం చేసి వచ్చిండు అని ముఖ్యమంత్రి రేవంత్ ఆరోపించారు. అప్పుడు కూడా మేం అభ్యంతరం వ్యక్తం చేశాం.. పరివాహక ప్రాంతాన్ని బట్టి నీటి కేటాయింపులు చేయాలని మేం వాదించాం.. 2020లో కూడా 299 టీఎంసీలు చాలు అని చెప్పారు.. కేసీఆర్, హరీష్ రావులు నీటి కేటాయింపులు సాధించలేదని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రాజెక్టులు పూర్తి చేయలేదు.. కేంద్రానికి కూడా శాశ్వత పరిష్కారం ఇవ్వాలని ముందుకు రాలేదు.. కేసీఆర్ తన దాహం తీర్చుకోవడానికి.. కాళేశ్వరం పేరుతో అంచనాలు మార్చాడని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి షేప్ రావాలంటే.. ఇంకో 50 వేల కోట్లు కావాలి.. లక్ష కోట్లు ఖర్చు చేసి 50 వేల ఎకరాలకు నీరు ఇచ్చారు .. 7 వేల కోట్ల కరెంట్ బిల్లులు అయ్యాయి.. మరో 118 టీఎంసీల నీటిని సముద్రంలో కలిపారని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. అయితే, గోదావరిని పూర్తిగా వాడుదామంటే నీళ్ల కేటాయింపు సమస్య, నిధుల సమస్య వస్తుందని సీఎం




రేవంత్ రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ చెప్తున్న అబద్దాలు.. మీరు జనంలోకి తీసుకెళ్లాలి అని సూచించారు. నదులు పునరుజ్జీవం కోసం కాదు.. బీఆర్ఎస్ పునరుజ్జీవం కోసం ప్రయత్నం చేస్తున్నారు అని మండిపడ్డారు. అందుకు ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు కుట్రలు చేస్తున్నారు.. ఫామ్ హౌస్ లో ఉండి క్షుద్ర పూజలు చేస్తున్నారని ఆరోపించారు. ఉమాభారతి దగ్గరకి వెళ్లి 3 వేల టీఎంసీల నీళ్ళు ఉన్నాయని కేసీఆర్ అన్నాడో అప్పుడే సమస్య మొదలైంది. చంద్రబాబు మేల్కొని.. తెలంగాణనీ ఇరకటంలోకి నెట్టిండు.. చంద్రబాబు వచ్చినా.. జగన్ వచ్చినా.. గోదావరి నీళ్లు తీసుకుపోతామన్నారు.. రోజా ఇంటికి వెళ్ళి.. గోదావరి నీళ్లు ఇస్తామని కేసీఆర్ అన్నారు.. కేసీఆర్ వైఖరి.. మా ఇంటికి వస్తే ఏం తెస్తావు.. మీ ఇంటికి వస్తె ఏం ఇస్తావు అన్నట్టు ఉందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. ఏపీ ప్రతిపాదిత బనకచర్ల ప్రాజెక్ట్‌కు కేంద్ర ప్రభుత్వం అనుమతులు తిరస్కరించడం తెలంగాణ ప్రభుత్వ విజయమని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బనకచర్ల ప్రాజెక్ట్‌తో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్న తెలంగాణ ప్రభుత్వ వాదనలను కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందని.. అందుకే బనకచర్ల ప్రాజెక్ట్?కు పర్యావరణ అనుమతులు తిరస్కరించిందన్నారు. బనకచర్ల ప్రాజెక్ట్‌కు కేంద్ర ప్రభుత్వం అనుమతులు తిరస్కరించడం తెలంగాణ ప్రభుత్వం సాధించిన విజయమని పేర్కొన్నారు. బనకచర్ల ప్రాజెక్ట్‌కు సంబంధించి ఏపీ సీఎం చంద్రబాబు చేసిన వాదనలు పూర్తిగా అవాస్తమని అన్నారు. కాగా, ఏపీ ప్రతిపాదిత బనకచర్ల ప్రాజెక్ట్ విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బనకచర్ల ప్రాజెక్ట్?కు పర్యావరణ అనుమతులు ఇచ్చేందుకు నిరాకరించింది. బనకచర్ల ప్రాజెక్ట్?కు పర్యావరణ అనుమతులు ఇవ్వలేమని ఆంధ్రప్రదేశ్‌కు తేల్చిచెప్పింది. ఈ మేరకు బనకచర్ల ప్రాజెక్ట్ కోసం ఆంధ్రప్రదేశ్ పంపిన ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం తిప్పిపంపింది. బనకచర్ల ప్రాజెక్ట్‌కు అనుమతులు ఇవ్వాలంటే సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ) పరిశీలించాల్సి ఉందని.. ఈ మేరకు సీడబ్ల్యూసీని అప్రోచ్ కావాలని ఏపీకి సూచించింది. సీడబ్ల్యూసీతో కలిసి ఫ్లడ్ వాటర్ అవేలబులిటి అస్సెస్ చేయాలని పేర్కొంది. అంతరాష్ట్ర జల వివాదానికి క్లియరెన్స్ తెచ్చుకోవాలని ఆంధ్రప్రదేశ్‌కు సూచించిందని అన్నారు. ఏపీ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన పోలవరం – బనకచర్ల లింక్ ప్రాజెక్ట్‌పై ప్రతిపక్షాలు బాధ్యతా రాహిత్యంగా మాట్లాడుతున్నాయని తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. పోలవరం-బనకచర్లపై కేంద్రానికి మన అభ్యంతరాలను తెలిపామని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. బనకచర్ల ప్రాజెక్టు గోదావరి వాటర్ ట్రైబ్యునల్ తీర్పునకు వ్యతిరేకమని వాదించామన్నారు. ఏపీ ప్రభుత్వం చేసిన బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదనను కేంద్రం వెనక్కి పంపిన నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ ప్రజాభవన్‌లో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. 'పోలవరం, ధవళేశ్వరానికి కలిపి ఏపీ 484 టీఎంసీలకు మించి వాడుకోరాదు. పోలవరం నుంచి నీటి ఎత్తిపోతల కోసం 2 టన్నెల్ నిర్మాణాలు ప్రతిపాదించారు. రోజుకు 20వేల క్యూసెక్కులు తరలించేలా 2 టన్నెల్స్ ప్రతిపాదన పెట్టారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే బనకచర్ల ప్రాజెక్టుకు అంకురార్పణ జరిగింది. కృష్ణా గోదావరి జలాల్లో గత పదేళ్లలో రాష్ట్రానికి అన్యాయం జరిగింది. గోదావరి జలాలను సీమకు తరలిస్తుంటే కేసీఆర్ నోరెత్తలేదని మంత్రి ఉత్తమ్ అన్నారు. మంగళవారం ప్రజా భవన్‌లో బనకచర్లపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లతోపాటు ఉన్నతాధికారులు హాజరయ్యారు. అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కృష్ణా నదిలో ఏపీకి ఎక్కువ నీళ్ల ఇచ్చేందుకు గత ప్రభుత్వం ఒప్పుకొని తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ తీరని ద్రోహం చేసిందని మండిపడ్డారు. గోదావరి జలాలను రాయలసీమకు తరలించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రయత్నాలు మొదలయ్యాయిని ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా తమ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ పార్టీ నేతలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. అయితే బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకునేందుకు తాము చేసిన ప్రయత్నం ఫలించిందన్నారు. తమ వాదనతో కేంద్రం ఏకీభవించిందని స్పష్టం చేశారు. ఏపీ ప్రభుత్వం పంపిన బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ ప్రతిపాదనను కేంద్రం వెనక్కి పంపిందన్నారు.



# ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించడమే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

ఆమోదం తెలిపింది. వీటిలో ఎంప్లాయిమెంట్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్ ), పరిశోదన–అభివృద్ధి–ఆవిష్కరణ , జాతీయ క్రీడావిధానం 2025, తమిళనాడులో కీలక మౌలిక వసతుల కల్పన ప్రాజెక్టు ఉన్నాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ కీలక నిర్ణయాలు తీసుకున్నట్టు కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. పరిశోధానాభివృద్ధి, ఆవిష్కరణ రంగంలో ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా రీసెర్చ్ డవలప్‌మెంట్ అండ్ ఇన్నొవేషన్ పథకానికి కేంద్ర క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. దీనికి రూ.1 లక్ష కోట్లు కేటాయించింది. ఇజ్రాయెల్, యూఎస్, సింగపూర్, జర్మనీ వంటి దేశాల్లో విజయవంతమైన గ్లోబల్ మోడల్స్‌ను అధ్యయనం చేసి అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ రూపొందించిన అంతర్జాతీయ రోడ్‌మ్యాప్ ఆధారంగా ఈ స్కీమ్ ఉంటుంది. ప్రైవేటు రంగం నిధుల విషయంలో ఎదుర్కొనే సవాళ్లను అధిగమించేందుకు దీన్ని డిజైన్ చేసినట్టు తెలిపింది. ఈ పథకం కింద ఆర్డీఐలో ప్రైవేటు రంగ పెట్టుబడులను ప్రోత్సహించేందుకు తక్కువ వడ్డీ, వడ్డీరహిత దీర్ఘకాలిక ÷నాన్సింగ్ అందించనున్నారు.మాన్యుఫాక్చరింగ్ రంగంలో ఉపాధి ఆధారిత ప్రోత్సాహకాల పథకానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రూ.1.07 లక్షల కోట్లతో ఈ పథకాన్ని అమలు చేస్తారు. ఇది మ్యాన్యుఫ్యాక్చరింగ్–డ్రైవెన్ ఎకానమికి కీలక గ్రోత్ ఇంజన్ అని గత బ్జడెట్‌లో వైష్ణవ్ ప్రకటించారు. దేశంలో క్రీడా మౌలిక సదుపాయాలు పెంచడం, క్రీడాకారుల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా జాతీయ క్రీడా విధానం –2025కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దీంతో పాటు ఉపాధి ఆధారిత ప్రోత్సాహకాల పథకానికి పచ్చజెండా ఊపింది. తద్వారా తయారీ రంగంలో ఉపాధి కల్పించే పరిశ్రమలకు ప్రోత్సాహం ఇవ్వనుంది. రెండేళ్ల కాలపరిమితిపై రూ.99,446 కోట్లతో ఉపాధి ఆధారిత ప్రోత్సాహక (ఇఎఎ) పథకానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అలాగే, తమిళనాడులోని పరమకుడి–రామనాథపురం హైవే నాలుగు లేన్‌ల విస్తరణకు ఆమోదం తెలిపిన క్యాబినెట్.. ఈ ప్రాజెక్టు కింద 46.7 కి.మీల పొడవైన రహదారి నిర్మాణానికి రూ.1853 కోట్ల వ్యయం చేయనుంది. గత దశబ్దా కాలంలో భారతదేశం క్రీడారంగంలో సాధిస్తున్న వృద్ధిని దృష్టిలో ఉంచుకుని జాతీయ క్రీడా విధానం–2025కు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ప్రతిభావంతులైన క్రీడాకారులను అట్టడుగు స్థాయి నుంచి ఉన్నత స్థాయికి తీసుకు వెళ్లడం, కోచింగ్ అవకాశాలు పెరుగుపరచడం, దేశంలోని క్రీడా సదుపాయాలను పటిష్టం చేయడం వంటికి ఈ పథకం ప్రధాన ఉద్దేశాలు. దక్షిణ భారతదేశంలో మౌలిక వసతులను మరింత మెరుగుపరచడంలో భాగంగా తమిళనాడులోని పరమకుడి–రామనాథపురం సెక్షన్ల మధ్య నాలుగు లేన్ల నేషనల్ హైవే విస్తరణకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. 46.7 కిలోమీటర్ల పొడవైన ఈ రహదారి నిర్మాణానికి రూ.1,853 కోట్లు వ్యయం చేయనుంది

## కమిషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం


**మూడేళ్లకే అది కాస్తా కూలేశ్వరంగా మారింది**
**నీళ్లు ఫామ్ హౌజ్‌కు.. నిధులు కెసిఆర్‌కు**
**నిజామాబాద్ సభలో మంత్రి సీతక్క ఘాటు విమర్శలు**

నిజామాబాద్,జులై 1(సాక్ష్యం): బిఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన మూడేళ్లకే కాళేశ్వరం కూలేశ్వరంగా మారిందని ఇంఛార్జీ మంత్రి సీతక్క ఎద్దేవా చేశారు. కేవలం కమిషన్ల కోసం కట్టిన ప్రాజెక్ట్ గురించి గొప్పలు చెప్పుకోవడం బిఆర్ఎస్ నేతలకు అలవాటుగా మారిందన్నారు. మంగళవారం నిజామాబాద్, జహీరాబాద్ పార్లమెంట్ ఉమ్మడి జిల్లాల కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆమె మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని నాశనం చేసిందని దుయ్యబట్టారు. 2014 తెలంగాణ నూతన రాష్ట్రం ఏర్పడిన తర్వాత బిఆర్ఎస్ పార్టీ నిధులు, నియామకాలు అని చెప్పి నిధులన్నింటిని కెసిఆర్ కుటుంబసభ్యులు నీళ్లన్నీ ఫాంహౌస్ లోకి తరలించారని ఆరోపించారు. వరి వేస్తే రైతులకు ఉరి పడ్డట్టేనని అన్నారని, కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం సన్నబియ్యం పండించిన రైతులకు రూ 500 బోనస్ ఇస్తుందని ప్రశంసించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలోని పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం అందిస్తుందని, అలాగే 200 యూనిట్ల వరకు ఉచితంగా ఇళ్లకు కరెంట్ ఇస్తోందని కొనియాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేవలం పదేళ్లలో కేవలం 60 వేల ఇళు మాత్రమే మంజూరు చేసిందని, అందులో సగానికి పైగా బిల్లులు ఇవ్వలేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ ప్రజల్లోకి వెళ్లే విధంగా ప్రతికార్యకర్త కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రూపు రాజకీయాలు పక్కన పెట్టీ పార్టీ కోసం పనిచేయాలని తెలిపారు. గ్రూపు రాజకీయాలతో పార్టీ స్థాయి తగ్గిపోతుందని కార్యకర్తలు, నాయకులను హెచ్చరించారు. ఈ నెల 4 వ తేదిన ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే నూతన పిసిసి నియామకం తర్వాత మొదటి సారిగా రాష్ట్రానికి వస్తున్నారని తెలిపారు. అందుకు ప్రతి నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు రావాలని పిలుపు ఇచ్చారు. ఆ రోజు ప్రతి కాంగ్రెస్ నాయకులకు, పార్టీ దిశ నిర్దేశర చేస్తారని తెలిపారు. అందుకే ప్రతి నియోజక వర్గ ఇంఛార్జీలు తమ పరిధి గ్రామ, మండల, జిల్లా స్థాయి నాయకులు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిలు, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, కార్పొరేషన్ ఛైర్మన్లు సురేశ్ షెట్కార్, సుదర్శన్ రెడ్డి, జీవన్ రెడ్డి, భూపతిరెడ్డి, ఈరవత్రి అనిల్, మదన్ మోహన్, లక్ష్మీ కాంతారావు, సంజయ్, బల్మూరి వెంకట్, వీరం బొజ్జ, బండి రవి తదితరులు పాల్గొన్నారు.

## బనకచర్లపై బిఆర్ఎస్‌ది అలుపెరగని పోరాటం

### ప్రభుత్వం మొద్దు నిద్ర వీడేలా చేసాం: హరీష్ రావు

హైదరాబాద్,జులై 1(సాక్ష్యం): ఎపి నిర్మిస్తున్న అక్రమ ప్రాజెక్టు బనకచర్ల విషయంలో కాంగ్రెస్‌ను మొద్దు నిద్ర లేపింది బిఆర్ఎస్ పార్టీ అని మాజీ మంత్రి హరీష్‌రావు పేర్కొన్నారు. ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు తిరస్కరించే వరకు అలుపెరుగని పోరాటం చేసింది బిఆర్ఎస్ పార్టీ అని తెలిపారు. గోదావరిలో 1000 టిఎంసిలు, కృష్ణాలో 500 టిఎంసిలు చాలు అని చెప్పిన రేవంత్‌కు.. మిగులు జలాల్లోనూ తెలంగాణకు వాటా ఉంటుందని జ్ఞానోదయం చేసింది బిఆర్ఎస్ పార్టీ అని పేర్కొన్నారు. అవే పాత అబద్దాలు ప్రచారం చేస్తున్న రేవంత్ రెడ్డి.. అపెక్స్ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని ఇప్పటికీ



ఎందుకు డిమాండ్ చేయడం లేదని ప్రశ్నించారు. చంద్రబాబు పట్ల రేవంత్‌రెడ్డి చూపుతున్న గురు భక్తికి ఇది నిదర్శనం కాదా..? అని నిలదీశారు. జిడబ్ల్యుడిటి అవార్డు ప్రకారం, సిడబ్లుసి అనుమతి పొందకుండా ఈఏసీ అనుమతి ఇవ్వదు అని తెలిపారు. ఎపి అనుమతుల కోసం సిడబ్లుసికి వెళ్లే కంటే ముందే అపెక్స్ కౌన్సిల్‌కు వెళ్లాలనే సోయి కూడా లేదు రేవంత్‌రెడ్డికి లేదని విమర్శించారు. కనీస అవగాహన లేని వ్యక్తులు నీటి పారుదల శాఖ మంత్రిగా, ముఖ్యమంత్రిగా ఉండటం రాష్ట్రానికి పట్టిన దౌర్భాగ్యం అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తొమ్మిదిన్నరేండ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రస్తావనే రాని బనకచర్ల ప్రాజెక్టు, ఇప్పుడు ఎవరి అండ చూసుకొని ముందుకు వచ్చిందో తెలంగాణ ప్రజలకు తెలియదా..? అని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి మౌనంగా ఉంటూ అందిస్తున్న సహకారం వల్లనే కదా బనకచర్ల వ్యవహారం ఇక్కడి దాకా వచ్చింది అని నిలదీశారు. తెలంగాణ నీటి హక్కుల విషయంలో అన్యాయం చేస్తూనే, లెక్కకు మించి అబద్దాలు ప్రచారం చేస్తూ.. బిఆర్ఎస్‌పై చేస్తున్న రేవంత్‌రెడ్డి క్షుద్ర రాజకీయాన్ని తెలంగాణ సమాజం గమనిస్తున్నదని, ఆయన తెలంగాణ వ్యతిరేక విధానాలను అసహ్యించుకుంటున్నదని పేర్కొన్నారు.

## అన్ని రైల్వే సర్వీసులు ఒకే చోట

మొదటిపేజీ తరువాయి..

తాజాగా దీనిని 'రైల్‌వన్' పేరిట పౌరులందరికీ అందుబాటులోకి తీసుకొచ్చింది. దీని సాయంతో రిజర్వ్‌డ్/ అన్‌రిజర్వ్‌డ్ టికెట్లు, ప్లాట్‌ఫామ్ టికెట్లు, రైళ్ల ఎంక్వైరీ, పీఎన్ఆర్, ప్రయాణ ప్రణాళిక, రైల్ మదద్, ఫుడ్ ఆన్ ట్రైన్ మొదలైన సేవలు పొందవచ్చు. ఆండ్రాయిడ్, ఐఓఎస్ యూజర్లు అందరూ ఈ సూపర్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇన్నాళ్లు రైల్వేలకు సంబంధించిన సేవలు వేర్వేరు ప్లాట్‌ఫారమ్‌ల్లో అందుబాటులో ఉండేవి. దీని వల్ల రైలు ప్రయాణికులు చాలా యాప్స్‌ను లేదా ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్స్‌ను చూడాల్సి వచ్చేంది. ఈ అసౌకర్యాన్ని తొలగించేందుకే, అన్ని సేవలు ఒకే దగ్గర లభించేలా రైల్వే ఈ సూపర్ యాప్‌ను తీసుకొచ్చింది. ఇకపై మరిన్ని సేవలను ఇందులో జోడించే అవకాశం ఉంది. ఈ రైల్‌వన్ యాప్‌ను సెంటర్ ఫర్ రైల్వే ఇన్ఫర్మేషన్ సిస్టమ్ అభివృద్ధి చేసింది. కనుక సీఆర్ఐఎస్ వార్షికోత్సవం సందర్భంగా రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ యాప్‌ను లాంచ్ చేశారు. ఈ సూపర్ యాప్‌లో సింగిల్ సైన్-ఇన్ ఆప్షన్ ఉంటుంది. కనుక యూజర్లు ఎక్కువ పాస్‌వర్డ్‌లు గుర్తుంచుకోవాల్సిన అవసరం తప్పుతుంది.రైల్‌వన్ యాప్ డౌన్‌లోడ్ చేసుకున్న తర్వాత 'రైల్ కనెక్ట్' యాప్‌లకు సంబంధించిన ప్రస్తుత యూజర్ ఐడీతో మీరు నేరుగా లాగిన్ కావచ్చు. ఇంతకు ముందు వీటి కోసం వేర్వేరు యూజర్ ఐడీలు, పాస్‌వర్డ్‌లు ఎంటర్ చేయాల్సి ఉండేది. కానీ సూపర్ యాప్‌తో ఈ అనవసర పనిభారం తప్పుతుంది.

## దేశ ఆర్థిక ముఖచిత్రానికి జీఎస్‌టీ కొత్త రూపు

మొదటిపేజీ తరువాయి..

పోస్ట్ చేసిన మోదీ భారత ఆర్థిక ముఖచిత్రానికి వస్తు,సేవల పన్ను కొత్త రూపు ఇచ్చిందని అన్నారు. జీఎస్టీ- చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు భారం తగ్గించి, వ్యాపారం సులభతరం చేసిందని ప్రధాని మోదీ తెలిపారు. దేశ ఆర్థికాభివృద్ధికి జీఎస్‌టీ శక్తివంతమైన ఇంజిన్‌లా పనిచేస్తోందని మోదీ కొనియాడారు. భారత మార్కెట్‌ను ఏకీకృతం చేసి రాష్ట్రాలను సమాన భాగస్వామ్యులను చేస్తూ నిజమైన సమాఖ్య వ్యవస్థకు అద్దంపడుతోందని చెప్పారు. మరోవైపు 'ఆర్థిక అన్యాయానికి, కార్పొరేట్ మిత్రపక్షానికి క్రూరమైన సాధనం- జీఎస్‌టీ' అని రాహుల్ గాంధీ విమర్శించారు. 'గుడ్ అండ్ సింపుల్ ట్యాక్స్ అని వాగ్దానం చేశారని, కానీ ఆ స్థానంలో 900 సార్లు సవరించిన ఐదు శ్లాబుల పన్ను విధానం వచ్చింది. కారామెల్ పాప్‌కార్న్ నుంచి క్రీమ్ బన్స్ వరకు అన్ని పన్నుల వలలో చిక్కుకున్నాయి. పన్ను విధానం పెద్ద కార్పొరేట్స్‌కే మేలు చేసింది. ఎందుకంటే వాటిలో ఉన్న లొసుగులను చెప్పగలిగే అకౌంటెంట్స్ వారి దగ్గర ఉంటారు. కానీ, చిన్న వ్యాపారులు, ఎంఎస్ఎంఈ, సాధారణ వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు. జీఎస్‌టీ పోర్టల్ సైతం ప్రజలను వేధించే అంశంగానే మారింది. ఇక భారత్‌లో ఎక్కువ ఉపాధిని కల్పించే ఎంఎస్ఎంఈలు ఎక్కువగా



నష్టపోతున్నాయి. జీఎస్‌టీ అమల్లోకి వచ్చినప్పటి నుంచి 18 లక్షలకు పైగా వ్యాపార సంస్థలు మూతపడ్డాయి. ఇప్పడు ప్రజలు టీ నుంచి ఆరోగ్య బీమా వరకు ప్రతిదానిపై జీఎస్‌టీ చెల్లిస్తున్నారు. కానీ కార్పొరేట్ సంస్థలు మాత్రం ఏటా రూ.లక్ష కోట్లకు పైగా పన్ను మినహాయింపులు పొందుతున్నాయి' అని రాహుల్ గాంధీ విమర్శించారు.పెట్రోల్, డీజిల్‌ను కావాలనే జీఎస్‌టీ పరిధిలోకి తేలేదని, దీని వల్ల రైతులు, రవాణా వ్యాపారులు, సాధారణ ప్రజలు నష్టపోతున్నారని రాహుల్ గాంధీ విమర్శించారు. బీజేపీ అధికారంలో లేని రాష్ట్రాలపై పగతో జీఎస్‌టీ బాకీలను ఆయుధాలుగా ఉపయోగిస్తున్నారు. మోదీ ప్రభుత్వ సమాఖ్య వ్యతిరేక ఎజెండాకు ఇది నిదర్శనమని ఆరోపించారు. జీఎస్‌టీని ఓ దూరదృష్టి గల ఆలోచనగా యూపీఏ ప్రభుత్వమే మొదలుపెట్టిందని అన్నారు. దాని లక్ష్యం భారతదేశ మార్కెట్లను ఏకీకృతం చేయడం, పన్నుల వ్యవస్థను సరళీకృతం చేయడమేనని చెప్పారు. కానీ, తగిన విధంగా అమలు చేయకపోవడం, రాజకీయ పక్షపాతం, అధికారం దుర్వినియోగం వల్ల ఈ ఆలోచన వక్రీకరించబడిందని చెప్పారు. జీఎస్‌టీ ప్రజలకోసం ఉండాలి, వ్యాపారానికి అనుకూలంగా ఉండాలి. నిజమైన సమాఖ్య స్ఫూర్తితో అమలులోకి రావాలని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు.

## పాశమైలారం ఘటనపై సీఎం సీరియస్

మొదటిపేజీ తరువాయి..

పరిశ్రమలశాఖ అధికారులు, బాయిలర్స్ డైరెక్టర్స్ తనిఖీలు చేశారా? బాయిలర్లను తనిఖీ చేసి ఏమైనా సమస్యలు గుర్తించారా? బాయిలర్ల పనితీరుపై యాజమాన్యానికి ఏమైనా సూచనలు చేశారా? అని ప్రశ్నించారు. పరిశ్రమల్లో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. ఈ పరిశ్రమలో గతంలో ఏమైనా ప్రమాదాలు జరిగాయా అని ప్రశ్నించారు. ఊహాజనిత సమాధానాలు చెప్పవద్దని స్పష్టం చేశారు. ప్రమాద ఘటనపై సమగ్ర దర్యాప్తు చేసి పూర్తి స్థాయి నివేదిక సమర్పించాలని సీఎం ఆదేశించారు. ప్రమాద ఘటనపై నివేదిక కోసం నిపుణులను నియమించాలని సూచించారు. నిపుణులతో చర్చించిన తర్వాతే సమగ్ర నివేదిక ఇవ్వాలన్నారు. కార్మికులకు బీమా సదుపాయం ఉందా అని అడిగి తెలుసుకున్నారు. పరిశ్రమకు అనుమతులు, భద్రతా ప్రమాణాలపై ఆరా తీశారు. సిగాచీ పరిశ్రమకు సంబంధించిన మొత్తం సమాచారం సేకరించాలని ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని పరిశ్రమల్లో తనిఖీలు చేపట్టాని స్పష్టం చేశారు. ఇలాంటి ప్రమాద సమయంలో మానవత్వంతో వ్యవహరించాలని అధికారులకు సూచించారు. పరిహారం విషయంలో తీసుకున్న నిర్ణయం చెప్పాలని కంపెనీ ప్రతినిధిని అడిగారు. ప్రమాదంపై కంపెనీ



యాజమాన్యం బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు. పరిశ్రమలో పనిచేసే వారి నైపుణ్యాల గురించి సీఎం ఆరా తీశారు. ప్రమాదం జరిగి 24 గంటలు దాటినా యాజమాన్యం ఘటనా స్థలికి రాకపోవడం బాధాకరమని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఘటనను ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందన్నారు. ప్రమాద ఘటనను కార్మిక, వైద్యశాఖ మంత్రులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. సీఎం వెంట మంత్రులు శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహ, వివేక్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు. నిన్న ఉదయం పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో పేలుడు సంభవించిన ఘటనలో ఇప్పటి వరకు 36 మంది మృతి చెందారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు. మృతుల కుటుంబాలకు కోటి రూపాయల పరిహారం ఇప్పిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. అదే విధంగా తీవ్రంగా గాయపడి ఎలాంటి పని చేసుకోలేని స్థితిలో ఉన్న బాధిత కుటుంబాలకు రూ.10 లక్షలు, స్వల్పంగా గాయపడి, తిరిగి పనిచేసుకోగలిగే వారికి రూ.5 లక్షలు ఇవ్వనున్నట్లు తెలిపారు. చనిపోయిన వారి పిల్లల చదువుల బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని, గురుకులాలో సీట్ల గురించి మాట్లాడాలని అధికారులకు సూచించామని చెప్పారు. బాధితులకు ప్రభుత్వం తరఫున వైద్యం అందించే బాధ్యత తీసుకుంటామని తెలిపారు. సిగాచి ఫ్యాక్టరీ ప్రమాదాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందని అన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన కంపెనీ యాజమాన్యం, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మంగళవారం మంత్రులు, అధికారులతో కలిసి ప్రమాద స్థలాన్ని పరిశీలించిన సీఎం రేవంత్.. ఉమ్మడి రాష్ట్రంలో, తెలంగాణలో ఇన్ని ప్రాణాలను బలిగొన్న ప్రమాదం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఫైర్, హైడ్రా, డిజాస్టర్, రెవెన్యూ శాఖల సమన్వయంతో సహాయక చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ ఘటనలో ఎలాంటి సహాయక చర్యలు తీసుకోవాలో ఆదేశించడం జరిగిందని చెప్పారు. ఈ ఘటనలో అధికారిక సమాచారం ప్రకారం 36 మంది చనిపోయారని సీఎం రేవంత్ తెలిపారు. ప్రమాద సమయంలో పరిశ్రమలో 143 మంది ఉన్నారని, 58 మంది వివరాలు అధికారుల దృష్టిలోకి వచ్చాయని, మిగతా వారు శిథిలాల కింద ఉన్నారా లేక భయంతో టచ్ లోకి రాలేదా అనేది స్పష్టంగా తెలియదని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో ప్రణాళికలన సిద్ధం చేస్తామని చెప్పారు. ఘటనలపై కమిటీ రిపోర్ట్ ఇస్తుందని.. ప్రాథమిక సమాచారం తర్వాత ప్రమాదపై పూర్తి వివరాలు చెబుతామని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం పర్యవేక్షిస్తుందని హామీ ఇస్తున్నట్లు చెప్పారు. ఇలాంటి ఘటనలను భవిష్యత్ లో జరగకుండా ఉండేందుకు.. ఓ వ్యవస్థను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు సీఎం రేవంత్ చెప్పారు.

## తెరుచుకున్న బాబ్లీ గేట్లు..

హైదరాబాద్,జులై 1(సాక్ష్యం): మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా ధర్మాబాద్ సమీపంలో గోదావరి నదిపై నిర్మించిన బాబ్లీ ప్రాజెక్టు నీటిని మంగళవారం సీడబ్ల్యూసీ పర్యవేక్షణలో ఇరు రాష్ట్రాల అధికారులు తెరిచారు. ఈ ప్రాజెక్టులో మొత్తం 14 గేట్లు నిర్మించారు. ప్రస్తుతం 1,064 అడుగుల వద్ద నీరు నిల్వ ఉందని అధికారులు తెలిపారు. బాబ్లీ గేట్లు తెరుచుకోవడంతో రైతులు, మత్స్యకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గోదావరి నీటి ప్రవాహం పెరగనున్న క్రమంలో నది పరివాహక ప్రాంత ప్రజలు, రైతులు, జాలర్లు, అప్రమత్తంగా ఉండాలని అధికారులు తెలిపారు.మహారాష్ట్ర ప్రభుత్వం గోదావరి నదిపై తెలంగాణకు ఎగువన బాబ్లీ వద్ద 2013లో ఆనకట్ట నిర్మించింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు మహారాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం జులై 1న ప్రాజెక్టు 14 గేట్లు ఎత్తి అక్టోబర్ 28 వరకు నదీ ప్రవాహానికి ఎలాంటి ఆటంకం లేకుండా తెరిచి ఉంచుతుంది. నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం కందకుర్తి వద్ద నీరు రాష్ట్రంలోకి ప్రవేశించే గోదావరి దిగువన ఉన్న శ్రీరామసాగర్ ప్రాజెక్టు వైపు ప్రవహిస్తుంది. నగరంలో మరోసారి వర్షం బీభత్సం సృష్టిస్తుంది. నగరంలోని పలు ప్రాంతాల్లో అకస్మాత్తుగా కుండపోత వర్షాలు కురవడంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. ముఖ్యంగా జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్ నగర్, కూకట్‌పల్లి, ఎల్బీ నగర్, మియాపూర్, అమీర్‌పేట, టోలిచౌకి, బీరంగూడ, పటాన్ చెరువు, బీహెచ్ఈఎల్, షేక్ పేట్, మెహిదీపట్నం, లంగర్ హౌస్, కోఠి, గచ్చిబౌలి, అత్తాపూర్ లాంటి ప్రాంతాల్లో వర్షానికి ట్రాఫిక్ తీవ్రంగా స్తంభించిపోయింది. అయితే, వర్షం కురవడంతో ఐటీ కారిడార్ లోని ఉద్యోగులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లపైకి వరద నీరు వచ్చి చేరడంతో లోతట్టు ప్రాంతాలు మునిగిపోయింది. రోడ్లపైకి నీరు రావడంతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. వర్షానికి వాహనాలు స్లోగా ముందుకు కదలడంతో ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడ్డాయి. మరి కొన్ని గంటల్లో తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షం కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని అధికారులు సూచిస్తున్నారు. ఇప్పటికే, జీహెచ్ఎంసీ టాస్క్‌ఫోర్స్, డిజాస్టర్ రెస్పాన్స్ టీమ్‌లు రంగంలోకి దిగాయి. మరోవైపు శ్రీశైలం, జూరాల ప్రాజెక్టులకు ఫ్లోటింగ్ మరింత పెరగనుంది. ఇప్పటికే జూరాల ప్రాజెక్ట్ నిండటంతో... లక్షా 60వేల క్యూసెక్కుల నీటిని దిగువకు రిలీజ్ చేస్తున్నారు. దాదాపు 14 గేట్లు ఓపెన్ చేసిన అధికారులు...11యూనిట్ల విద్యుత్ ను ఉత్పత్తి చేస్తున్నారు. తుంగభద్ర నుంచి కూడా శ్రీశైలంకు వరద మొదలవ్వనుంది. ఇదిలా ఉంటే జూరాల నుంచి శ్రీశైలంకు లక్షా 85వేల క్యూసెక్కుల వదర వచ్చి చేరుతోంది. దీంతో శ్రీశైలం.. ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా... ప్రస్తుతం 872 అడుగులకు చేరింది. వరద ఇలాగే కొనసాగితే...వచ్చేవారం శ్రీశైలం గేట్లు ఓపెన్ చేసే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. శ్రీశైలం పూర్తి స్థాయి నీటి నిల్వ : 215.7080 టీఎంసీ ఉంది. ప్రస్తుతం : 160.5282 టీఎంసీల నీళ్లున్నాయి. కుడి,ఎడమ విద్యుత్ కేంద్రాలలో ఇంకా విద్యుత్ ఉత్పత్తి మళ్లీ స్టార్ట్ చేయలేదు. గత నెలలో ఇదే సమయంలో శ్రీశైలం ప్రాజెక్ట్ లో 857 అడుగులు ఉంది. ప్రస్తుతం కర్ణాటక సహా కృష్ణ పరివాహక ప్రాంతాల్లో కురుస్తోన్న వర్షాలుకు శ్రీశైలం మరో వారం రోజుల్లో నిండే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. దీంతో శ్రీశైలం గేట్లను వచ్చే వారం ఓపెన్ చేసి నాగార్జున సాగర్ కు వదలనున్నారు. మొత్తంగా శ్రీశైలం పరివాహక ప్రాంతాల్లో కురుస్తోన్న వర్షాలు తోడు కానున్నాయి. మరోవైపు శ్రీశైలం డ్యామ్ గేట్లు ఓపెన్ చేస్తే హైదరాబాద్, ఆంధ్ర ప్రదేశ్ చుట్టుపక్కల నుంచి వేలాది మంది పర్యాటకులు శ్రీశైలంకు పోటేత్తే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.

# అందరం కలిసికట్టుగా పనిచేద్దాం



మొదటిపేజీ తరువాయి..

**ఎందరో కార్యకర్తల త్యాగం వల్లే ఈ స్థాయికి..**

**కలసికట్టుగా పార్టీ విజయానికి కృషి**

**స్థానిక ఎన్నికల నుంచి విజయం నమోదు చేద్దాం**

**యువత, మహిళలు పార్టీలోకి రావాలి**

**బీజేపీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన రామచంద్రరావు**

**బీజేపీ అధ్యక్షుడిగా రామచందర్ రావు ఏకగ్రీవం!**

హైదరాబాద్,జులై 1(సాక్ష్యం): ఎంతో మంది కార్యకర్తల త్యాగాల ఫలితంతోనే బీజేపీ ఈ స్థాయికి చేరుకుందని బీజేపీ నూతన రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. తనకు రాష్ట్ర అధ్యక్ష పదవి ఇవ్వడం గర్వంగా భావిస్తున్నాను.. ప్రతి కార్యకర్త గర్వించాలి.. అందరం కలిసికట్టుగా పని చేద్దాం అని పిలుపునిచ్చారు. తాను పేరుకే అధ్యక్షుడిని.. నేనెప్పటికీ కార్యకర్తనే.. మీ సేవకుడినే పేర్కొన్నారు. పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యాక మంగళవారం ఆయన బాధ్యతలు చేపట్టారు. కిషన్ రెడ్డి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా రామ్ మాట్లాడుతూ.. కార్యకర్తలే ఈ పార్టీకి నిజమైన సారథులు.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో జనసంఘ్ అభ్యర్థి పోటీ చేస్తే వెయ్యి ఓట్లు మాత్రమే వచ్చాయి.. కమ్యూనిస్టు పార్టీ గెలిచింది.. ఆనాడు జనసంఘ్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు టపాసులు కాల్చారు.. ఇదేందని కమ్యూనిస్టులు అడిగితే గత ఎన్నికల కంటే ఎక్కువ ఓట్లు వచ్చాయని సంబురాలు చేసుకుంటున్నామని చెప్పారు.. ఇవాళ అదే ఉత్సాహంతో తెలంగాణలో 8 ఎమ్మెల్యే, 8 ఎంపీ, 3 ఎమ్మెల్సీ సీట్లను కైవసం చేసుకున్నామని రామచందర్ రావు తెలిపారు. అయితే, పార్టీ కోసం సైకిల్ పై రాష్ట్రమంతటా తిరుగుతూ ఎంతో కష్టపడ్డామని టీబీజేపీ చీఫ్ రామచందర్ రావు పేర్కొన్నారు. బీజేపీ ఈ స్థాయికి వచ్చిందంటే.. ఎంతో మంది కార్యకర్తలు, నాయకులు త్యాగాలున్నాయి.. మీ చెమట కష్టంతోనే బీజేపీ ఎదిగింది.. అందరి ఆశీస్సులతో నేను రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికవడం గర్వంగా ఉంది.. ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. నక్సలైట్ల తూటాలకు బలైన బీజేపీ నాయకుల బలిదానాల వల్లే పార్టీ ఈ స్థాయికి ఎదిగింది.. బీజేపీ మాస్ క్యాడర్ పార్టీ, సిద్ధాంత బలమున్న పార్టీ.. కలిసికట్టుగా గోల్కొండ కోటపై కాషాయ జెండా ఎగరేద్దామని తెలిపారు. బీజేపీలో కొత్త, పాత అనే పంచాయతీ లేదు.. నది ప్రవహించాలంటే కొత్త నీరు రావాల్సిందే అన్నారు. తెలంగాణ యువత రాజకీయాల్లోకి రావాల్సిందే అని రామచందర్ రావు పిలుపునిచ్చారు. ఇక, యువకులారా.. మహిళలారా.. బీజేపీలోకి రండి అంటూ రామచందర్ రావు పిలుపునిచ్చారు. 33 శాతం రిజర్వేషన్ల ఆమలుతో మహిళలకు ఎన్నో అవకాశాలు రాబోతున్నాయి.. తెలంగాణ ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారు.. పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు గెలుపే లక్ష్యంగా పని చేస్తాను.. బీఆర్ఎస్, కాంగ్రెస్ వాట్సాప్ యూనివర్శిటీలను పెట్టుకుని ఫేక్ న్యూస్ ను ట్రోలింగ్ చేస్తున్నారు.. స్వామి వివేకానంద చెప్పిన మాటలను గుర్తు తెచ్చుకుని పోరాడుదాం.. మీకు దమ్మంటే.. నేరుగా ఎదురుగా పోరాడదాం.. నేను క్రిమినల్ లాయర్ ను.. ఫేక్ న్యూస్ సూత్రధారులను బోనులో నిలబెట్టేందుకూ వెనుకాడనని తేల్చి చెప్పారు. రామచంద్రరావు సౌమ్యుడినే.. యుద్ధంలోకి దిగితే యోధుడినే.. కత్తి దూయడంలో ముందుంటానని చెప్పుకొచ్చారు. ఇక, తెలంగాణ ప్రజల తరపున అలుపెరుగని పోరాటం చేస్తానని తెలంగాణ కమలం పార్టీ అధినేత తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ, అమిత్ షా, జేపీ నడ్డా, బీఎల్ సంతోష్ తదితరులు నాయకత్వంలో వారి సహకారంతో ముందుకెళ్తామన్నారు. 14 కోట్ల సభ్యత్వాలతో ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా భాజపా ఉంది. అలాంటి రాజకీయ పార్టీ రాష్ట్ర శాఖకు అధ్యక్షుడినయ్యా. తెలంగాణ అధ్యక్షుడిగా నన్ను ప్రకటించడం గర్వంగా భావిస్తున్నా. కార్యకర్తగానే పనిచేస్తా. పార్టీలో నాయకులంతా సమష్టిగా పనిచేస్తారు. కొత్తపాత తేడా లేదు.. ఎవరైనా భాజపాలో చేరినప్పటి నుంచే పార్టీ వ్యక్తులు. కొత్తనీరు రావాలి. యువత, మహిళలు భాజపాలో చేరాలి. పార్టీని బలపరచాలి. స్థానిక ఎన్నికల్లో విజయం సాధించాలి. కాంగ్రెస్ పార్టీ ఫేక్ న్యూస్ యూనివర్సిటీ నడుపుతోంది. భాజపా నేతలను ట్రోల్ చేస్తున్నారు. రామచందర్‌రావు సౌమ్యుడు కాదు. 14 సార్లు జైలుకు వెళ్లి వచ్చా. విద్యార్థుల కోసం పోరాడి పోలీసుల దెబ్బలు తిన్నాను. ప్రజాస్వామిక పద్ధతిలో ప్రభుత్వంపై పోరాటం చేస్తాను. తెలంగాణ ప్రజల కోసం పోరాడతాను. ప్రజలు, కార్యకర్తలు, నేతలు కలిసి రావాలి' అని రామచందర్‌రావు అన్నారు. కార్యక్రమంలో కిషన్ రెడ్డి, లక్ష్మణ్, ఈటెల, డికె అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# తీవ్ర విషాదం



మొదటిపేజీ తరువాయి..

శిథిలాల కింద మరికొందరు చిక్కుకొన్నారని, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశాలున్నాయని అధికారులు చెబుతున్నారు. తెలంగాణ చరిత్రలోనే పెను ప్రమాదంలో పాశమైలారం ఘటన ఒకటిగా చెబుతున్నారు. ఈ పరిశ్రమలో మైక్రో క్రిస్టలైన్ సెల్యూలోజ్ అనే ఔషధాన్ని తయారు చేస్తారు. దీని తయారీకి తీసుకొచ్చిన డ్రయ్యర్స్ పేలుడే ప్రమాదానికి కారణమని తెలుస్తోంది. డ్రయ్యర్ సరిగా క్లీన్ చేయకపోవడం, ఉష్ణోగ్రత అదుపులోకి రాకపోవడంతో పేలుడు జరిగిందని అధికారులు చెబుతున్నారు.
పేలుడు సమయంలో ఏకంగా 700-800 డిగ్రీల ఉష్ణోగ్రత ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ కారణంగానే అక్కడ పనిచేస్తున్న వారిలో ఐదుగురు సజీవ దహనమయ్యారు. ప్రమాద తీవ్రతకు పరిశ్రమ భవనంలో 14 అంగుళాల మందంతో ఉన్న ప్లింత్‌బీమ్‌లు సైతం విరిగి, కుప్ప కూలిపోవడంతో నష్టతీవ్రత పెరిగింది. పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ ఇలంగోవన్ క్వాలిటీ కంట్రోల్ విభాగం నుంచి కిందికి దిగుతున్న సమయంలోనే పేలుడు జరగడంతో ఆయన మృతదేహం 50 మీటర్ల దూరం వరకు ఎగిరిపడ్డారు.
కాలిపోయిన మృతదేహాలు..హాహాకారాలు చేస్తున్న క్షతగాత్రులు.. శిథిలాలు తొలగిస్తున్న కొద్దీ బయటపడుతున్న శవాలు... తమ వారికోసం బాధితుల ఆర్తనాదాలతో పరిశ్రమ చుట్టుపక్కల భీతావహ వాతావరణ నెలకొంది. స్ప్రేయర్ డ్రయ్యర్ పేలగానే దానికి సమీపంలో పనిచేస్తున్న కార్మికులు ఏం జరుగుతుందో తెలుసుకునేలోపే కాలిపోయారు. రియాక్టర్‌కు ముడి పదార్థాన్ని తీసుకొచ్చే పైపులైన్లు, తయారైన పదార్థాన్ని నిల్వ చేసేందుకు వాడే పైపులు కూడా కరిగిపోయినట్లు సహాయ చర్యల్లో పాల్గొన్న సిబ్బంది చెబుతున్నారు. శిథిలాలను తొలగిస్తున్న కొద్దీ మృతదేహాలు బయటపడుతున్నాయి. బరువైన పైపులు, సిమెంటు బీమ్‌లు, ఇనుప గడ్డర్లను క్రేన్లతో తొలగించడానికే చాలా సమయం పడుతోంది. కాలిపోయిన మృతదేహాల నుంచి వస్తున్న కమురు వాసన, రసాయనాల దుర్గంధం కలిసి ఆ ప్రాంతంలో ముక్కుపుటాలు అదురుతున్నాయి. మృతదేహాలను గుర్తుపట్టడానికి డీఎన్ఏ పరీక్షలే దిక్కని వైద్యులు చెబుతున్నారు. ఇక్కడ చనిపోయిన వారిని..వారివారి కుటుంబ సభ్యుల డీఎన్ఏలతో పోల్చిచూసి గుర్తించాల్సి ఉంటుంది.
గుజరాత్ కేంద్రంగా పనిచేస్తున్న సిగాచీ సంస్థకు తెలంగాణ, మహారాష్ట్రల్లో పరిశ్రమలు ఉన్నాయి. పాశమైలారం పారిశ్రామికవాడలో దాదాపు నాలుగు ఎకరాల విస్తీర్ణంలో ఔషధ తయారీ పరిశ్రమ ఉంది. ఇక్కడ ముడి సరకును శుద్ధి చేసి మైక్రో క్రిస్టలైన్ సెల్యులోజ్ అనే ఔషధాన్ని తయారు చేస్తారు. దీన్ని వివిధ ఔషధ తయారీ సంస్థలకు విక్రయిస్తారు. ఈ పరిశ్రమలో నాలుగు బ్లాకులున్నాయి. సెక్యూరిటీ బ్లాక్ వెనకవైపు ప్రొడక్షన్ విభాగముంది. ఇక్కడే ఔషధం తయారీ జరుగుతుంది. దీనికి పైఅంతస్తులో క్వాలిటీ కంట్రోల్, అడ్మిన్ విభాగాలు ఉన్నాయి. ఇక్కడ మొత్తం 189 మంది సిబ్బంది పని చేస్తుంటారు. వీరిలో ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన వారే ఎక్కువగా ఉంటారు. సోమవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో సిబ్బంది అంతా యథావిధిగా విధులకు హాజరయ్యారు. ముడి సరకును శుద్ధి చేసేందుకు స్ప్రేయర్ డ్రయ్యర్‌ను ఉపయోగిస్తారు. స్ప్రేయర్ డ్రయ్యర్‌లో జరిగే రసాయన మిశ్రమ ప్రక్రియతో ఉష్ణోగ్రత అనూహ్యంగా పెరుగుతుంది. దాన్ని ఎప్పటికప్పుడు స్థిరీకరించేందుకు బ్లో ఎయిర్ హ్యాండ్లర్లను ఉపయోగిస్తారు. గాలిని పీల్చుకొని వదలడంతో వీటిలో



దుమ్ము పేరుకుంటుంది. వాటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తుండాలి. లేకుంటే స్ప్రేయర్ డ్రయ్యర్ పనితీరు మందగిస్తుంది. బ్లో ఎయిర్ హ్యాండ్లర్‌ను శుభ్రం చేయడంలో నిర్లక్ష్యం కారణంగా దుమ్ము పేరుకుందని, అందుకే డ్రయ్యర్‌లో ఉష్ణోగ్రత అదుపులోకి రాకపోవడంతో పేలుడుకు దారితీసి ఉంటుందని ప్రాథమికంగా అంచనా వేసినట్లు పరిశ్రమల శాఖకు చెందిన ఓ సీనియర్ అధికారి తెలిపారు. అలానే స్ప్రేయర్ డ్రయ్యర్‌లో ముడి ఔషధాన్ని శుద్ధి చేయడానికి హైడ్రోజన్ పెరాక్సైడ్ వాడుతుంటారని, ఇది నిబంధనలకు విరుద్ధమని, పేలుడుకు ఇది కూడా కారణమై ఉండవచ్చనేది మరో వాదన వినిపిస్తోంది.
ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేసింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో ఆరు మంది సభ్యులుగా ఉన్నారు. కమిటీ 7 రోజుల్లోపు తన ప్రాథమిక రిపోర్టును..నెలరోజుల లోపు పూర్తిస్థాయి నివేదిక ఇవ్వనుంది.

## వాల్మీకి కార్పోరేషన్‌లో కర్నాటకకు చుక్కెదురు

### సిబిఐ విచారణకు ఆదేశించిన హైకోర్టు

బెంగళూరు,జులై 1(సాక్ష్యం): ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సారథ్యంలోని కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వానికి వాల్మీకి ఎస్టీ డవలప్‌మెంట్ కార్పొరేషన్ కుంభకోణంలో ఎదురుదెబ్బ తగిలింది. ఈ కుంభకోణంపై సీబీఐ దర్యాప్తునకు కర్ణాటక హైకోర్టు మంగళవారంనాడు ఆదేశించింది. దీంతో ఇంతవరకూ ఈ కుంభకోణానికి సంబంధించిన నిర్దిష్ట అవకతవకలపై దర్యాప్తునకే పరిమితమైన సీబీఐ ఇకనుంచి మొత్తం కేసులో పూర్తి స్థాయి విచారణ చేపడుతుంది. ఈ కేసులో ఇంతవరకూ జరిగిన విచారణ నివేదకలను సీబీఐకి అప్పగించాలని కూడా హైకోర్టు ఈ సందర్భంగా స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్)ను అదేశించింది. బీజేపీ నేతలు బసనగౌడ పాటిల్ యత్నాల్, అరవింద్ లింబావలి తదితరులు వేసిన పిటిషన్‌పై జస్టిస్ ఎం.నాగప్రసన్న సారథ్యంలోని ధర్మాసనం ఈ ఆదేశాలు ఇచ్చింది. వాల్మీకి స్కామ్‌కు సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ గత జూన్‌లో బళ్లారికి చెందిన కాంగ్రెస్ ఎంపీ ఇ.తుకారాం, ముగ్గురు కర్ణాటక ఎమ్మెల్యేల నివాసాలపై దాడులు జరిపింది. గిరిజన సంక్షేమానికి ఉద్దేశించిన కోట్లాది రూపాయల నిధులు దుర్వినియోగం అయ్యాయని, అక్రమంగా కార్పొరేషన్ అకౌంట్లలోని నిధులను తప్పుడు బ్యాంకు అకౌంట్లలోకి బదిలీ చేశారని ఈ కేసులో ప్రధాన ఆరోపణగా ఉంది. షెల్ కంపెనీలకు తరలించిన నిధులను 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో బళ్లారి నియోజకవర్గంలో వినియోగించినట్టు ఈడీ చెబుతోంది. రాష్ట్రంలోని ఎస్టీల సామాజిక, ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా నిర్దిష్ట సంక్షేమ పథకాల అమలుకు 2006లో కర్ణాటక మహర్షి వాల్మీకి షెడ్యూల్డ్ ట్రైబ్స్ డవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను ఏర్పాటయింది. 2024 మే 21న వాల్మీకి కార్పొరేషన్ అకౌంట్స్ సూపరింటెండెంట్ అనుమానాస్పద స్థితిలో మృతిచెందడంతో నిధుల దుర్వినియోగం విషయం వెలుగుచూసింది. కార్పొరేషన్ నుంచి అక్రమంగా వివిధ బ్యాంక్ అకౌంట్లకు నిధులు బదిలీ అయినట్టు ఆ అధికారి రాసిన సూసైడ్ నోట్‌ను అధికారులు ఆ తర్వాత కనుగొన్నారు.

## తెలంగాణ రైజింగ్ - 2047' లక్ష్యం దిశగా సమాయత్తం

మొదటిపేజీ తరువాయి..

చేసేందుకు విభాగాల వారీగా కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు.మంగళవారం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో కేంద్ర ప్రభుత్వ సంస్థ 'మిషన్ కర్మయోగి' అధికారుల బృందం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వ సీనియర్ ఐఎఎస్, ఐపిఎస్, ఐఎఫ్ ఎస్ అధికారులతో సమావేశం అయ్యింది. సమావేశంలో దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు, సిబ్బందికి వారీలో నైపుణ్యాభివృద్ధి పెంచేందుకు మిషన్ కర్మయోగి చేపట్టిన శిక్షణా కార్యక్రమాలను, కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ అడ్మినిస్ట్రేషన్ సభ్యురాలు డాక్టర్ అల్కా మిట్టల్ వివరించారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ మిషన్ కర్మయోగి సహకారంతో మన రాష్ట్రంలో కూడా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు, సిబ్బందికి పలు శిక్షణ కార్యక్రమాలు చేపట్టేందుకు ఆయా శాఖల వారీగా తగు కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు, సిబ్బందికి ఈ కార్యక్రమం చాలా ప్రయోజనకరంగా ఉంటుందని తద్వారా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలు సమర్థవంతంగా అమలైయ్యిందుకు ఈ శిక్షణా కార్యక్రమాలు ఉపయోగపడుతాయని అన్నారు. ఇదివరకే తెలంగాణ రాష్ట్రంలో డా.మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ, తెలంగాణ పోలీస్ అకాడమీ, ఫారెస్ట్ అకాడమీ, ఎక్సైజ్ అకాడమీ తదితర సంస్థలు సమర్థవంతంగా పలు శిక్షణా కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వ సిబ్బందికి అధికారులకు మార్గనిర్దేశనర చేస్తూన్నాయని సి.ఎస్ తెలిపారు. ఈ సమావేశంలో సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో మీడియా అకాడమీ తరపున ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు చేపట్టామని ప్రత్యేక కమిషనర్ సిహెచ్



ప్రియాంక వివరించారు. అదే విధంగా సమాచార శాఖ అధికారులకు, సిబ్బందికి కూడా వృత్తి నైపుణ్యం పెంచే శిక్షణా కార్యక్రమాలు చేపడుతామని ఆమె తెలిపారు. శుసంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్, రెవెన్యూ ముఖ్య కార్యదర్శి మహేష్ దత్ ఎక్కా, జిఎడి కార్యదర్శి రఘునందన్ రావు, రెవెన్యూ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, పిసిసిఎఫ్ సువర్ణ, మహిళా సంక్షేమ కార్యదర్శి అనితా రామచంద్రన్, హెచ్ఎండిఎ మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, సెర్ప్ సిఇఒ దివ్య, హౌసింగ్ ప్రత్యేక కార్యదర్శి వి.పి. గౌతమ్, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ సిహెచ్ ప్రియాంక తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ప్రముఖ ఇంద్రజాలికుడు బీవీ పట్టాభిరామ్ మృతి

మొదటిపేజీ తరువాయి..

సందర్శనార్థం పట్టాభిరామ్ పార్థీవదేహాన్ని ఉంచుతారు. అనంతరం మధ్యాహ్నం 3.00 గంటలకు జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో ఆయన అంత్యక్రియలు నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు వెల్లడించారు. వ్యక్తిత్వ వికాసంపై ఆయన పలు పుస్తకాలు రాశారు. ఆయనకు భార్య జయ, కుమారుడు ప్రశాంత్ ఉన్నారు. 1949లో బీవీ పట్టాభిరామ్ జన్మించారు. ఆయన స్వస్థలం తూర్పుగోదావరి జిల్లా. ఆయన తండ్రి పేరు రావ్ సాహెబ్ భావరాజు సత్యనారాయణ. కౌమారదశలో కాలి వైకల్యం కారణంగా.. ఆత్మన్యూనతా భావాన్ని జయించేందుకు ఇంద్రజాలికుడిగా, రచయితగా తనను తాను తీర్చిదిద్దుకున్నారు. కాకినాడలో ఉన్నత విద్యను ఆయన అభ్యసించారు. ఆ సమయంలో ఎంబెర్ రావు అనే ఇంద్రజాలికుడి వద్ద ఆ విద్యను ఆయన నేర్చుకున్నారు. ఒకటి రెండు టాలీవుడ్ చిత్రాల్లో సైతం ఆయన నటించారు. దాదాపు అర్ధ శతాబ్దం పాటు ఆయన ఇంద్రజాలికుడిగా, సైకాలజీస్టుగా సమాజానికి సేవలందించారు.

MANAPPURAM HOME FINANCE LTD.
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN : U65923K12010PIC039179
రిజిష్టర్డ్ కార్యాలయం: IV/470A (OLD) W/638A (కొత్త) మణప్పురం హౌస్ వలపాడ్ త్రిస్సూర్, కేరళ 680567
కార్పొరేట్ కార్యాలయం: మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, మూడవ అంతస్తు, యూనిట్ నం. 301 నుండి 315, ఎ వింగ్, 'కనాకియ వాల్ స్ట్రీట్', అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబై-400093, మహారాష్ట్ర. ఫోన్ నంబర్: 022-66211000, వెబ్‌సైట్: www.manappuramhomefin.com
స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కోసం)
అయితే, కింద సంతకం చేసిన వ్యక్తి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 (54 ఆఫ్ 2002) కింద మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (MAHOFIN) యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు, 2002లోని నిబంధన 9తో సహా సెక్షన్ 13(12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ, ఆ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు మరియు దానిపై వడ్డీ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీసు జారీ చేశారు. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న నిబంధనలలోని *[చట్టం] 9వ నియమంతో చదవబడిన సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని వాస్తవ స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడుతోంది. ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు క్రింద పేర్కొన్న విధంగా సంబంధిత ప్రతి ఆస్తికి మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ఛార్జీకి లోబడి ఉంటాయి:

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీత పేరు/LAN/ బ్రాంచ్ | ఇంట్రెస్ట్ క్రియేట్ చేయబడిన సెక్యూర్డ్ అసెట్‌కు సంబంధించి వివరణ | డిమాండ్ నోటీసు పంపిన తేదీ & బకాయి మొత్తం | స్వాధీనం తేదీ |
|---|---|---|---|---|
| 1 | మంద రవి, మంద రమాదేవి & మిరాల రాజు /NHL01110008460 తిరుమల టాలీస్ × రోడ్ | ఇం.నం. 12-4-117, వార్డ్ 12, బ్లాక్ 4, ఎల్కలపల్లి గ్రామం, పాలకుర్తి మండలం, జడ్‌పిహెచ్‌ఎస్ స్కూల్ దగ్గర, కరీంనగర్, జిల్లా -పెద్దపల్లి, పి.ఓ. ఫెర్టిలైజర్ సిటీ, కరీంనగర్, తెలంగాణ, పిన్: 505210 | 13-06-2024 & రూ. 4,57,142/- | 26-06-2025 |

తేది: 2 జులై 2025 ప్రదేశం: తిరుమల టాలీస్ × రోడ్
సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

## స్థానిక సంస్థల ఎన్నికల్లో మాలలకు ప్రాధాన్యత కల్పించాలి

చౌటుప్పల్ జూలై 01 (సాక్ష్యం)
స్థానిక సంస్థల ఎన్నికల్లో మాలలకు అన్ని పార్టీలు ప్రాధాన్యత కల్పించాలని మాల మహానాడు మండలాధ్యక్షులు జువ్వి నర్సింహ, ప్రధాన కార్యదర్శి సంగెమ్ నర్సింగరావు లు డిమాండ్ చేశారు. మంగళవారం చౌటుప్పల్ మండలం చింతలగూడెం దామెర తంగడపల్లి లో మాల మహానాడు గ్రామ




శాఖ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నామినేటెడ్ పదవులలో మాలలకు ప్రాధాన్యత కల్పించడం లేదని ఆరోపించారు.. ఎస్సీ వర్గీకరణతో మాలలకు తీవ్ర అన్యాయం జరిగిందని విమర్శించారు. మాలలు తమ హక్కుల కోసం ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతన కమిటీలను ఎన్నుకున్నారు. చింతలగూడెం అధ్యక్షుడిగా ఆవుల గణేష్, ఉపాధ్యక్షుడుగా కట్ట రాజు ప్రధాన కార్యదర్శి జువి యాదయ్య, దామెర అధ్యక్షుడిగా సాతిరి భానుచందర్, ప్రధాన కార్యదర్శిగా సాతిరి సురేష్, తంగడపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఇటీకకమల్ల మహేందర్, ప్రధాన కార్యదర్శిగా లక్కు నర్సింహా కమిటీ కార్యవర్గం సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎడ్ల లింగస్వామి, కట్ట శంకరయ్య, జువ్వి రఘుపతి, దౌడీ యాదగిరి, జువ్వి శివ, గోలి స్వామి, నామ బాలరాజు, సరిపెల్లి యాదయ్య, సాతిరి రమేష్ వల్లబోతు భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేషెంట్లకు నాణ్యమైన వైద్యం అందించాలి

**- తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్**

చౌటుప్పల్ జూలై 01 (సాక్ష్యం ):
వివిధ రోగాలతో ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేషెంట్లకు నాణ్యమైన వైద్యం అందించాలని తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్ అన్నారు. మంగళవారం రోజు చౌటుప్పల్ మండల కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సందర్శించారు .హాస్పిటల్ లోని మెడికల్, క్యాజువాలిటీ, ఐసీయూ, మెడికల్ కేర్, , జనరల్ సర్జికల్ వార్డు, మెడికల్ స్టోర్, డయాలసిస్, ఏక్స్ రే తదితర వార్డులను సందర్శించి చికిత్స





పొందుతున్న ఇన్ పేషెంట్, అవుట్ పేషెంట్, తదితరులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి లో కావలసిన అన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ హస్పటల్ స్థితిగతులను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. హాస్పటల్ ను పరిశీలించిన తర్వాత సంతృప్తి వ్యక్తం చేశారు. హాస్పిటల్ నిర్వహణ తీరు మంచిగా ఉందని కొనియాడారు.నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ తో మాట్లడారు. కాంట్రాక్టర్ కమిషనర్ కు నిర్మాణ పనులు చివరి దశకు వచ్చాయని త్వరగా పనులు పూర్తి చేసి ఇవ్వడం జరుగుతుందని కాంట్రాక్టర్ వివరించారు. వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు..ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి మనోహర్, హాస్పిటల్ సూపర్డెంట్ చిన్నా నాయక్, డిప్యూటీ డి.ఎం.హెచ్ .ఓ యశోద సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు మెటీరియల్ ను సరసమైన ధరలకు అందించాలి

### చౌటుప్పల్ ఎంపీడీవో బి.సందీప్ కుమార్
### సిమెంటు, స్టీల్, కంకర, ఇటుక,రాయి, సప్లై దారులు సుతారి మేస్త్రీల తో సమీక్ష సమావేశం

చౌటుప్పల్,జులై 01 (సాక్ష్యం)
యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు మెటీరియల్ కొరకు



సిమెంటు,స్టీల్,కంకర, ఇటుక్, రాయి అమ్మకందారులు మరియు సంబంధిత సుతారి మేస్త్రీలు,క్రషర్ యజమానుల రేటు నిర్ధారణ కొరకు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి బి.సందీప్ కుమార్ అధ్యక్షతన మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి మెటీరియల్ ను సరఫరా చేసే సంబంధించిన యజమానులను మెటీరియల్ ను అతి తక్కువ ధరలకు అందించాలని ఎంపీడీవో కోరారు.ఇందుకుగాను సంబందిత యజమానులు సానుకూలంగా అంగీకరించారు.అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన సామాగ్రి మరియు నిర్మాణంలో ఎవరైనా సరే నిబంధనను అతిక్రమించి అధిక రేట్లను డిమాండ్ చేసినట్లయితే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ఈ సమావేశంలో తహసిల్దారు బి.వీరాబాయి,హౌసింగ్ సహాయక ఇంజనీర్ ఎండి రాజీయుద్దీన్,మండల పంచాయతీ అధికారి వి.అంజిరెడ్డి,సబ్ ఇన్స్పెక్టర్ డి.నర్సిరెడ్డి తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే వేడుకలు

### ప్రాణదాతలకు పాదాభివందనాలు : డాక్టర్ మునీర్ షరీఫ్ అహ్మద్

**మిర్యాలగూడ, జూలై 01 (సాక్ష్యం న్యూస్):** తల్లిదండ్రులు జన్మనిస్తే డాక్టర్లు పునర్జన్మ




ని ఇస్తారు వైద్యం ఎలాంటిదైనా ఎంతటిదైనా కొన ఊపిరితో వచ్చిన రోగుల కోసం యముడితో పోరాడి బతికిస్తుంటారు. అందుకే వైద్యులను దేవుళ్ళతో పోల్చుతుంటారు. అని డాక్టర్ మునీర్ షరీఫ్ అహ్మద్ అన్నారు. ప్రస్తుతం స్వార్థ సమాజంలో చాలామంది వైద్యులు నిస్వార్థంగా సేవలు అందిస్తూ ఎంతోమంది ప్రాణాలు కాపాడుతున్నారు. కరోనా సమయంలోను అవిశ్రాంతంగా సేవలందించి లక్షల మందిని కాపాడారు. దైవం మన కంటికి కనిపించదు కానీ ధైర్యం నింపుతుంది వైద్యం మన ఆయుష్షును నిలుపుతుంది అందుకే వైద్యమే దైవం అలాంటి వైద్యం చేసే డాక్టర్ దేవుడితో సమానమని డాక్టర్ మునీర్ షరీఫ్ అహ్మద్ అన్నారు.ఈరోజు డాక్టర్స్ డే సందర్భంగా మిర్యాలగూడలోని జనయేత్రి ఫౌండేషన్ కార్యాలయంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ డాక్టర్స్ కి చిరు సన్మానం చేసి వారి సేవలను కొనియాడి వారిని గౌరవించుకోవడం జరిగింది డాక్టర్ జె.రాజు మాట్లాడుతూ డాక్టర్స్ డే విశిష్టతను తెలియజేస్తూ ప్రతి వైద్యులు కూడా వైద్యంతో పాటు సమాజానికి ఎంతో కొంత సేవ చేయడానికి ముందుకు రావాలని తెలిపారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన గౌరవ డాక్టర్స్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ కేస రవి , ఇంటూరు శ్రీనివాస్ రెడ్డి , బాలాజీ, తులసీరామ్ ముస్తాక్ అహ్మద్, విజేందర్ ,నాగు, బసవ పున్నారావు, రోహిత్, చక్రవర్తి, మోఈజ్ ,రఫీ, శ్రీనివాసరాజు, చక్రవర్తి నాగేశ్వరరావ్ ,మహేష్ కుమార్, నాగు నాయక్, వికాస్, జాఫర్ ,ఝాన్సీ లక్ష్మీబాయి ,స్వాతి, భవాని రెడ్డి వహీదా బేగం తదితరులను నేడు జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని నల్గొండ జిల్లా ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు షేక్ అహ్మద్ కార్యదర్శి తాజ్ బాబా కార్యనిర్వాహక అధ్యక్షులు కొమరోలు యాదగిరి మరియు ఫౌండేషన్ సభ్యులు కలిసి డాక్టర్స్ బృందానికి శాలువాతో సన్మానం చేసి మెమొంటో అందజేసి చిరు జ్ఞాపిక కూడా అందజేయడం జరిగిందని తెలిపారు.



## వైద్యులు కనిపించే ప్రత్యక్ష దైవాలు

### మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు
### ఘనంగా ట్రినిటీ విద్యాసంస్థలలో ప్రపంచ వైద్యుల దినోత్సవం కార్యక్రమం

చౌటుప్పల్ జూలై 01 (సాక్ష్యం )
వైద్యులు కనిపించే ప్రత్యక్ష దైవాలని చౌటుప్పల్ మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు అన్నారు. చౌటుప్పల్ పట్టణ







కేంద్రంలోని ట్రినిటీ విద్యాసంస్థలలో మంగళవారం వరల్డ్ డాక్టర్స్ డే దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వైద్య వృత్తిలో వైద్యులు మరియు సిబ్బంది రోగుల పట్ల చేసే వృత్తి ధర్మాన్ని కళ్ళకు కట్టినట్టుగా చూపిన ప్రదర్శన చూపరులను అలరించాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వైద్యులు కనిపించే ప్రత్యక్ష దైవాలని చెప్పారు. రోడ్డు ప్రమాదాలు సంభవించినా, అత్యవసర పరిస్థితుల్లో రోగులు లేక వ్యాధిగ్రస్తులు ఉన్నట్లయితే హాస్పిటల్‌కు వెళ్లి వైద్యులను సంప్రదించాలన్నారు మారుతున్న కాలానుగుణంగా ప్రతి ఒక్కరు మారాలన్నారు.
మారుమూల కుగ్రామాలు, పల్లెలు, తండాల్లో కొంతమంది అజ్ఞానంతో ఇంకా నాటు వైద్యం తీసుకుంటున్నారని, దీనివల్ల ప్రాణాలకే ప్రమాదం సంభవిస్తుందని చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రభుత్వం కేటాయించిన 108 వాహనాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.హట్రినిటీ పాఠశాల యందు చదివి ప్రస్తుతం అపోలో మెడికల్ కళాశాల నందు వైద్య విద్యార్థినిగా చదువుతున్న ముత్తిరెడ్డి హరిణి ని మరియు డెంటిస్ట్ డాక్టర్ రాజు ని శాలువాలతో, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కేవీబీ కృష్ణారావు, డైరెక్టర్,ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్య, వైద్యం, పౌరసరఫరాల శాఖల సంక్షేమ ప్రగతి పై సమీక్షించిన కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా ప్రతినిధి, జూలై 1( సాక్ష్యం న్యూస్ ):
బుధవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు విద్యా ,వైద్యం, పౌరసరఫరాల శాఖల ప్రగతిపై సంబంధిత జడ్పీ సీఈఓ ఎల్లయ్య, తో కలిసి కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యాశాఖ ద్వారా చేపట్టిన బడిబాట కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని, డ్రాప్ అవుట్ , ఎన్రోల్మెంట్ పై దృష్టి సారించాలన్నారు ,మన ఊరు మనబడి కార్యక్రమం ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మత్తులు విషయంలో చర్యలు తీసుకోవాలి అన్నారు , సోలార్ కిచెన్స్ ఏర్పాటు చేయడంలో భాగంగా పూర్తి వివరాలతో సమగ్ర కార్యచరణ రూపొందించాలని, టెన్త్ పాస్ ఆయన పిల్లలు ఇంటర్మీడియట్ లో ఇంటర్ పాస్ అయిన పిల్లలు డిగ్రీలో ఎన్రోల్మెంట్ చేయాలని, అక్షయపాత్ర ద్వారా మధ్యాహ్న భోజన పథకం సమగ్రంగా అమలు చేయాలని, ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా యాక్షన్ ప్లాన్ తయారుచేసి సంవత్సరానికి రెండుసార్లు ఆర్ బి ఎస్ కే ద్వారా సంక్షేమ పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు,వంట చేసే సిబ్బందికి , వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు సీఎంఆర్ డెలివరీ విషయంలో పౌరసరఫరాల శాఖ ద్వారా ప్రగతిని సాధించాలన్నారు. అన్ని సంక్షేమ పాఠశాలల్లో నాణ్యమైన మెనూ పరిశుభ్రంగా తయారు చేయాలని, వర్షాకాలం దృష్టిలో పెట్టుకుని వేడి ,వేడి ఆహార పదార్థాలు వడ్డించాలన్నారు తప్పనిసరిగా అన్నం కూరలపై మూతలు ఉండాలన్నారు , ఫుడ్ ఇంచార్జ్ తప్పనిసరిగా రుచి చూసిన తర్వాత వడ్డించడం అనేది జరగాలన్నారు.అలా జరిగిన పక్షంలో మెనూ నాణ్యత పరిశీలించడంతోపాటు ఫుడ్ పాయిజింగ్ జరగకుండా నివారించవచ్చని తెలిపారు. ఫుడ్ టెస్టింగ్ విషయంలో రిజిస్టర్ ఏర్పాటు చేసి వంట రుచి చూసిన వారి వివరాలను తప్పనిసరిగా రాయలన్నారు సంక్షేమ పాఠశాలల్లో స్టోర్ రూమ్ పరిశుభ్రంగా ఉంచుకోవడంతోపాటు కిచెన్ కు ఉపయోగించే సామాగ్రి, కూరగాయలను భద్రపరచి విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు . టెండర్ ద్వారా హాస్టల్కు సరఫరా చేసే వస్తువులు నాణ్యత లోపిస్తే రిటన్ చేయాలన్నారు ఈ కార్యక్రమంలో డిఇఓ రాధా కిషన్, ఎస్సీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, గిరిజన సంక్షేమ అధికారి నీలిమ, బి డబ్ల్యు ఓ హైమావతి, మైనార్టీ సంక్షేమ అధికారి జమ్లా నాయక్ ఇతర సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపికి బీసీలపై ఉన్న కపట ప్రేమ బయటపడింది

మిర్యాలగూడ, జూలై 01 (సాక్ష్యం న్యూస్):
తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షుని ఎన్నిక ద్వారా బిజెపికి బీసీలపై ఉన్న కపట ప్రేమ బయటపడింది అని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్ ఆరోపించాడు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఓటు బ్యాంకు కోసం బీసీల అభివృద్ధి కట్టుబడి ఉన్న పార్టీ అని చెబుతూ ముఖ్యమంత్రి అభ్యర్థి బీసీ అని ప్రకటించిన బిజెపి పార్టీ యొక్క నిజ స్వరూపం అధ్యక్షుని ఎన్నిక బయటపడిందని అన్నారు తెలంగాణలో బీజేపీ పార్టీ బలోపేతానికి బీసీ




నాయకులు మాత్రమే కృషి చేసినప్పటికీ అగ్రకులాల వారికి అధ్యక్ష పదవి ఇవ్వడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. చాలాకాలంగా బీసీలకే అధ్యక్ష పదవి అని ఊదరగొడుతూ బీసీల సెటిల్మెంట్ ని వాడుకొని అనూహ్యంగా అగ్రకులల వారికి కట్టబెట్టడాన్ని బీసీల అణచివేత ధోరణిగా అభివర్ణించారు. తెలంగాణలో బిజెపి పార్టీ బలపడింది అంటే ఒక్క బీసీ అధ్యక్షులుగా ఉన్న సమయంలో మాత్రమే అని గుర్తుంచుకోవాలన్నారు ఇక తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ బీసీల వ్యతిరేక పార్టీగా సమాజం గుర్తిస్తుంది అన్నారు. బిజెపి పార్టీలోని బీసీ నాయకులందరూ వారి పదవులు పట్టుకుని వేలాడకుండా బీసీ వాదం, బీసీల అభివృద్ధి , బిసి రాజ్యాధికారం కోసం పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కర్నాటి శివరామకృష్ణ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుణగంటి వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మాల జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్ష నియామకం

సాక్ష్యం న్యూస్, జులై 01, దంతాలపల్లి ప్రతినిధి:
తెలంగాణ మాల జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా నూతన ఉపాధ్యక్ష ఎన్నికలు మాలమహానాడు రాష్ట్ర, జిల్లా నాయకత్వం,జర్నలిస్ట్ మాల అసోసియేషన్ జిల్లా కమిటీ సభ్యుల సమక్షంలో నెల్లికుదురు మండల కేంద్రములో ఏర్పాటు చేయగా జిల్లా మాల జర్నలిస్ట్ అసోసియేషన్ నూతన ఉపాధ్యక్షులుగా అనపర్తి వీరన్నను ఎంపిక చేశారు.ఈ సందర్భంగా మాలమహానాడు జిల్లా అధ్యక్షులు చిట్టీమల్ల మహేష్ మాట్లాడుతూ.. అనపర్తి వీరన్న జిల్లా



ఉపాధ్యక్షులుగా ఎన్నికవ్వడం హర్శించదగ్గ విషయమని మాల జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేయాలని జర్నలిస్టుల హక్కులపై పోరాటం చేయాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలను జర్నలిస్టులకు చేరేలా కృషి చేయాలని కోరుకున్నారు.అనంతరం అనపర్తి వీరన్న మాట్లాడుతూ.. ఈ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ పదవిని బాధ్యతగా స్వీకరించి మాల జర్నలిస్ట్ ల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ ఇచ్చిన పిలుపును తుచా తప్పకుండ పాటిస్తూ జర్నలిస్ట్ ల హక్కులకై పోరాటం చేస్తానని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నుండి జర్నలిస్ట్ లకు వచ్చే సంక్షేమ పథకాలను నాతోటి జర్నలిస్ట్ లకు చేరేలాగా నావంతు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మాల జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చంద శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి బేతమళ్ళ సహదేవ, గౌరవ అధ్యక్షులు బొడ్డు అశోక్,కమిటీ సభ్యులు, జాతీయ మాల మహానాడు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చినుకు పడితే బురదమయం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 01(సాక్ష్యం న్యూస్):
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం లో ఎలమంచిలి తండా గ్రామపంచాయతీలో చినుకు పడితే చాలు, మోకాళ్ళ లోతు నీరు నిలిచిపోయి గ్రామస్తులకు నరకం చూపుతోంది. గత ప్రభుత్వ హయాంలో ఉన్న దుస్థితి ప్రస్తుత ప్రభుత్వంలోనూ కొనసాగుతుండటంతో స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పరిస్థితుల్లో ఏమాత్రం





మార్పు లేదని ఆవేదన చెందుతున్నారు. ఈ పరిస్థితి ఎలమంచిలి తండ – 01అంగన్‌వాడి కేంద్రానికి వెళ్లే చిన్నారులకు పెద్ద సమస్యగా మారింది. బురదమయమైన దారుల్లో చిన్నారులు నడవాలంటే జారి పడిపోతామేమోనన్న భయం వెంటాడుతోంది. అంతేకాదు, ఎలమంచిలి తండా గ్రామపంచాయతీ కార్యాలయం కూడా నీట మునిగిపోవడంతో పనుల నిమిత్తం వెళ్ళేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని రోజులుగా నిల్వ ఉన్న నీటి కారణంగా దుర్వాసన వెదజల్లుతోందని, దోమల బెడద ఎక్కువై ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. ఈ సమస్యను పట్టించుకోకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇకనైనా స్పందించి, నిలిచిపోయిన నీటిని బయటకు పంపేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, తద్వారా తమ కష్టాలు తీర్చాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## 9న జరిగేసార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

### మండల కమిటీ సమావేశంలో సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 1 (సాక్ష్యం న్యూస్): కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని, పెట్టుబడిదారీ ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలి తీసుకునేందుకు తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెను



విజయవంతం చేయాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక కనకదుర్గ ఫంక్షన్ హాల్ లో మండల కమిటీ సమావేశం కందాల రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సాధుల శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా సాధించుకున్న 29 రద్దు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య, మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్, మండల నాయకులు బాణాల రాజన్న, జిన్నా లచ్చన్న ,కందల రమేష్, కొండ ఉప్పలయ్య, బోడపట్ల రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## మహా న్యూస్ కార్యాలయం పై దాడిని ఖండించిన ఖేడ్ జర్నలిస్ట్ జేఏసీ

### మీడియా స్వేచ్ఛను కాపాడుకుందాం

నారాయణఖేడ్ జులై 1( సాక్ష్యం న్యూస్ ) నారాయణఖేడ్ పట్టణంలో నారాయణఖేడ్ జర్నలిస్ట్ జేఏసీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించి ఆర్డీఓ గారికి మెమొరండం అందజేత స్థానిక గెస్ట్ హౌస్ నుండి రాజీవ్ చౌక్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి ఆర్డీవో గారికి మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ నాయకులు మాట్లాడుతూ... హైదరాబాద్‌లోని






మహా న్యూస్ టీవీ కార్యాలయంపై టీఆర్ఎస్ కార్యకర్తలు జరిపిన దాడిని ఖేడ్ జర్నలిస్ట్ జేఏసీ తీవ్రంగా ఖండించింది. ఈ దాడిని మీడియా స్వేచ్ఛపై దాడిగా అభివర్ణిస్తూ,అది పాశవిక చర్యగా విమర్శించారు.మీడియా కథనాలపై అభ్యంతరాలుంటే చట్టపరంగా స్పందించాలి కానీ భౌతిక దాడులకు దిగడం కంటే దుర్మార్గం మరొకటి లేదు అని ఖేడ్ జర్నలిస్ట్ జేఏసీ ప్రతినిధులు పేర్కొన్నారు.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.మీడియా హక్కులకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.

## వసతి గృహాన్ని అశ్రమ పాఠశాలగా మార్చాలి

### డిఎస్ ఎఫ్ ఐ అద్వర్యంలో డి టి డి వో కు వినతి పత్రం

వరంగల్, జులై1 (సాక్ష్యం న్యూస్ ) : వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణ కేంద్రంలోని వడ్డెర కాలనీలో ఉన్న ఎస్టి బాలుర వసతి గృహాన్ని ఆశ్రమ పాఠశాలగా మార్చాలని వరంగల్ డి టి డి ఓ సౌజన్యకు భారత ప్రజాతంత్ర విద్యార్థి సంఘం



(డి ఎస్ ఎఫ్ ఐ) ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు అజ్మీర వెంకట్ నాయక్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని ఎస్టి బాలుర వసతి గృహంలో ఉండే విద్యార్థులు ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో చదువుకోడానికి వెళ్లాలంటే దాదాపుగా రెండు మూడు కిలోమీటర్లు ఖాళీ నడకతో వెళ్లాల్సిన పరిస్థితి ఉందన్నారు. దీంతో విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రైవేటు పాఠశాలలో చదివే విద్యార్థులు తల్లిదండ్రులు ఫీజులు కట్టలేక ప్రైవేటు పాఠశాలల ఒత్తిడి తట్టుకోలేక అనేక రకాలుగా ఇబ్బంది పడుతూ గిరిజనులు విద్యకు దూరమవుతున్నారన్నారు. గిరిజన విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని గిరిజన ఉన్నతాధికారులు స్పందించి ఆశ్రమ పాఠశాలగా అఫ్ గ్రేడ్ చేయాలని కోరారు. పరిస్థిత ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు భారత్ భాస్కర్ నాయక్ వంశీ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేతన్నల రుణాలను సంపూర్ణంగా మాఫీ చేయాలి

### చేనేత ఐక్యవేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పరికిపండ్ల అశోక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 1 (సాక్ష్యం న్యూస్): చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకొని వారి రుణాలను ఎలాంటి షరతులు లేకుండా పూర్తిగా మాఫీ చేయాలని చేనేత ఐక్యవేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పరికిపండ్ల అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల చేనేత శాఖ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఒక లక్ష రూపాయల వరకు మాత్రమే రుణమాఫీ చేయనున్నట్లు తెలిపిన తీర్మానం నేతన్నల పట్ల అన్యాయంగా ఉందని అశోక్ పేర్కొన్నారు. కార్మికులు అప్పుల భారంతో బతుకుదెరువు సాగిస్తున్న పరిస్థితుల్లో ఈ నిర్ణయం సరియైనది కాదని తెలిపారు. ప్రభుత్వం రుణమాఫీపై ఎలాంటి పరిమితులు లేకుండా అన్ని రకాల రుణాలను సహకార సంఘాల రుణాలతో సహా పూర్తిగా మాఫీ చేసి, తిరిగి రుణ సౌకర్యం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చేనేత రుణమాఫీ హామీ పైన రాష్ట్ర ప్రభుత్వం తీ రకాసు పెడుతున్నదని, అసలుకు మాత్రమే మాఫీ చేసి మిత్తికి మంగళం పాడేందుకు సిద్ధమైందని, నేతన్నల రుణమాఫీపై జరుగుతున్న ప్రభుత్వ కసరత్తులో ఈ విషయం బయటపడిందని, లక్షలోపు రుణం తీసుకున్న చేనేత కార్మికులకు పూర్తి



మాఫీ చేస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, కానీ ఇప్పుడు క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపితే రుణంలో అసలు మాత్రమే మాఫీ చేయడానికి చర్యలు చేపట్టినట్లు తెలుస్తున్నదని, వడ్డీని రుణ గ్రహీత తిరిగి బ్యాంకులకు చెల్లిస్తేనే రుణం పొందిన అసలు సొమ్ము మాఫీ జరుగుతుందని అధికారులు తేల్చి చెబుతున్నారని, ఆ విషయమై బ్యాంకులకు ఆదేశాలు జారీ చేశారని డాక్టర్ అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రం మొత్తం మీద చేనేత కార్మికులు 6600 మంది ఉన్నారని, మొత్తంగా చూస్తే సుమారు 33 కోట్ల రూపాయలు మాత్రమే చేనేత రుణమాఫీ కోసం అవసరం అవుతాయని, అసలు, మిత్తి మొత్తం కలిపి రుణమాఫీ సంపూర్ణంగా చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.అంతేగాక గత పదేళ్లలో చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు జరగకపోవడం మరియు ప్రస్తుత ప్రభుత్వం కూడా ఎన్నికలు వాయిదా వేయడం వల్ల సహకార వ్యవస్థ నష్టపోయిందని విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే యుద్ధ ప్రాతిపదికన ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు టెస్కోకు ఎన్నికలు నిర్వహించి పాలకవర్గాలను ఏర్పాటు చేయాలని కోరారు.

# నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు : నిజామాబాద్ సిపి సాయి చైతన్య

ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ ( జులై 1): నిజాంబాద్ జిల్లాలోని పలు పట్టణాలు గ్రామాలలో నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని నిజాంబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య వెల్లడించారు. తను విధించిన ఆంక్షలు వివరిస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా విగ్రహాలను ప్రతిష్టించరాద నీ, ముఖ్యంగా జనరద్దీగా ఉండే ప్రాంతాలు, పార్కులు, ఐలాండ్, ప్రభుత్వ భవనాలు లాంటి చోట్ల ఎటువంటి విగ్రహాలను ఏర్పాటు చేపట్టరాదు. విగ్రహాల ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ ఆద్వర్యంలోని కమిటీ యొక్క అనుమతులు తప్పనిసరిగా పొందవలసి ఉంటుందని ఆయన పేర్కొన్నారు.ఎక్కువశబ్దంతో డి.జే లను ఏర్పాటుచేయరాదని, ఇలా చేయడం వల్ల దీర్ఘకాలికంగా అనారోగ్యంతో బాధపడే వృద్ధులు, చిన్న పిల్లలు, మహిళలు ఇబ్బంది పడే అవకాశాలు ఉన్నందున ప్రజలు జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. రెసిడెన్షియల్ స్థలంలో, కమర్షియల్ స్థలాల్లో రాత్రి సమయంలో 55 డెసిబెల్స్ సౌండ్ వాడాలని రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు డి.జే ల సౌండ్ సిస్టం పూర్తిగా నిషేదం గలదు. పోలీసుల అనుమతి తప్పనిసరి తీసుకోవాల నీ ఆయన సూచించారు.ఊరేగింపులు, బహిరంగ సభల్లో పరిమితులకు మించిన ధ్వని శబ్దం ఉత్పత్తి చేసే డి. జేలు. సౌండ్ సిస్టంలు నిజామాబాద్ కమిషనరేటు కమిషనర్ అనుమతి తప్పనిసరి 500 మంది కంటే ఎక్కువ జనాలతో కూడిన కార్యక్రమనికి 72 గంటల ముందుగా పోలీస్ కమిషనర్ అనుమతి తీసుకోవాల నీ ఆయన తెలిపారు.మాల్స్, సినిమా



పరిధిలో నిషేదం ఉన్నందున ఎవరైనా సభలు, సమావేశాలు జన సంచార ప్రదేశాల్లో లౌడ్ స్పీకర్లు పెట్టాలని భావిస్తే సంబంధిత అధికారుల నుండి ముందస్తుగా అనుమతి తీసుకోవాలి. 500 మందితో కూడిన సమావేశాలు లేదా సభలు నిర్వహించాలని భావిస్తే సంబంధిత అసిస్టెంటు పోలీస్ థియేటర్స్, హోటల్స్, ఎగ్జిబిషన్, బిజినెస్ ప్రదేశాల వద్ద ప్రజల కోసం సెక్యూరిటి నిబంధనలు తప్పనిసరి పాటించాలి. ప్రతీ ఒక్కరు క్యూ పద్దతిని తప్పనిసరి పాటించాల నీ, డ్రోన్ల వాడకం వలన ఎక్కువ ప్రమాదాలు పొంచి ఉన్న నేపద్యంలో నియంత్రణ చర్యలు తీసుకోవడం జరగుతుందని, ఈ డ్రోన్ల ఉపయోగం వలన జనజీవనానికి విఘాతం కలగడమే కాకుండా శాంతి భద్రతలకి విఘాతం వాటిల్లే అవకాశాలు ఎక్కువగా ఉ న్నాయని ,ఎవరయినా ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రారంభిం చదలచినచో ముందస్తుగా సంబంధిత ప్రభుత్వ సంస్థలు, పోలీసు లా, ఏవియేషన్ అధికారుల నుండి క్లియరెన్స్ తప్పనిసరిగాతీసుకోవాలి. జిల్లాలో నకిలీ గల్ఫ్ ఏజెంట్ల,ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పాస్ పోర్టు, వీసా, రవాణా, టూరిస్ట్ తదితర సేవలు కల్పిస్తామని మాయమాటలు చెప్పి చాలా మంది గల్ఫ్ ఏజెంట్లు అనదికారికంగా వ్యాపారాలు నిర్వహిస్తూ,అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు. కావున జిల్లా ప్రజలు గల్ఫ్ ఏజెంట్లకు తమ ఇల్లు అద్దెకు ఇస్తే ముందుజాగ్రత్తగా తమకు సమాచారం ఇచ్చే విధంగా వ్యవహరించాలని తెలిపారు. అటువంటి వారు అద్దెకు వస్తే ముందస్తుగా వారి సమాచారాని సంబంధిత పోలీసు స్టేషన్ వారికి తెలియజేయండి. ఎవరైనా అనుమానస్పదంగా కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా నిజామాబాద్ జిల్లాలో “ ఎ “ (పెద్దలు) సర్టిఫికేట్ పొందిన సినిమాలను మైనర్లు చూడటానికి థియేటర్లను అనుమతించరాదు. బిబహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వ్యక్తులు నిజామాబాద్ వీదుల్లో చట్టాన్ని గౌరవించే పౌరుల పట్ల ముఖ్యంగా మహిళలు మరియు పిల్లల పట్ల అసభ్యకరమైన వికృత, అసభ్యకరమైన ప్రవర్తన ను ప్రదర్శిస్తున్నట్లు నివేధికలు సూచిస్తున్నాయి. సాధారణంగా రోడ్డు వినియోగదారులకు, ముఖ్యంగా మహిళలు, పిల్లలకు చికాకు, ఆటంకము కలిగించి ప్రజా ప్రశాంతతకు దారితీస్తుంది. కావున బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడాన్ని నిషేధిస్తూ ఆదేశాలు జారీచేయడం జరిగింది. కావున ఈ నిబంధానాలను ఎవరు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఆయన ఘాటుగా హెచ్చరించారు. ఈ నిబంధనలు వరాగ్ గణేష్ జులై ఒకటో తేదీ నుండి జూలై 15వ తేదీ వరకు అమల్లో ఉంటాయని, నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్లోని పోలీస్ స్టేషన్ లకు ఈ నిబంధనలు వర్తిస్తాయని ఆయన తెలిపారు.

# నకిలీ పట్టాల కేసులో వల్లభనేనికి ఊరట

### షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసిన కోర్టు

విజయవాడ,జులై 1(సాక్ష్యం): వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్‌కు కోర్టులో భారీ ఉపశమనం లభించింది.. ఏలూరు జిల్లాలోని నూజివీడు కోర్టు తాజా వల్లభనేని వంశీకి బెయిల్ ఇచ్చింది.. నకిలీ ఇళ్ల పట్టాల కేసులో బెయిల్ మంజూరు చేసింది నూజివీడు కోర్టు.. అయితే, లక్ష రూపాయలకు సంబంధించి 2 ష్యూరిటీలు, వారానికి 2 సార్లు స్టేషన్ కి రావాలంటూ షరతులు పెట్టింది.. అయితే, ఇప్పటి వరకు 10 కేసుల్లో వల్లభనేని వంశీకి బెయిల్ మంజూరు అయ్యింది.. వంశీకి అన్నీ కేసుల్లో బెయిల్ రావటంతో జైలు నుంచి విడుదల అయ్యే ఛాన్స్ ఉంది.. మరోవైపు, వంశీ బెయిల్ రద్దు చేయాలని సుప్రీంకోర్టులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పిటిషన్ దాఖలు చేసింది.. ప్రభుత్వ పిటిషన్‌పై రేపు విచారణ చేపట్టనుంది సుప్రీంకోర్టు.. దీంతో, రేపు ఏం జరగబోతోంది అనేది ఉత్కంఠగా మారింది.. కాగా, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ను హైదరాబాద్ రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలోని మైహోం భుజాలో ఫిబ్రవరి 13వ తేదీన అరెస్ట్ చేశారు విజయవాడ పటమట పోలీసులు.. ఆ తర్వాత హైదరాబాద్ నుంచి విజయవాడకు తరలించారు.. కిడ్నాప్, దాడి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బీఎన్ఎస్ సెక్షన్లు 140(1), 308, 351(3), రెడ్‌విత్ 3(5) కింద వంశీపై వచ్చినా.. మరోవైపు, కొత్త కేసులతో ఆయన జైలులోనే ఉండాల్సిన పరిస్థితి.. ఇక, కోర్టు అనుమతితో ఆయనకు ఆస్పత్రికి తరలించినా.. ఆ తర్వాత మళ్లీ వంశీని



కేసు నమోదు చేశారు పోలీసులు.. ఇక, ఆ తర్వాత.. వరుసగా వంశీపై కేసులు నమోదు అవుతూ వచ్చాయి.. తీవ్ర అనారోగ్య సమస్యలు ఎదుర్కున్న వంశీ.. ఎప్పటికప్పుడూ.. బెయిల్ కోసం ప్రయత్నిస్తూ జైలుకు తరలించారు.. అయితే, ఇప్పుడు అన్ని కేసుల్లో బెయిల్ రావడం ఓవైపు.. రేపు సుప్రీంకోర్టులో విచారణ నేపథ్యంలో.. ఎలాంటి డెవలప్‌మెంట్స్ ఉంటాయి అనేది ఆసక్తికరంగా మారిందనే చెప్పాలి..

## బాలికల హాస్టల్‌ను సందర్శించా.. హాస్టల్‌లో మెనూ పాటించని వార్డెన్

### అందుకే సస్పెండ్ చూస్తూ ఆదేశించాం: అనిత

విజయనగరం,జులై 1(సాక్ష్యం): పాయకరావుపేట బీసీ బాలికల కాలేజ్ హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సమయంలో ఏపీ హోంశాఖ మంత్రి వంగలపూడి అనితకు ఊహించని ఘటన ఎదురైంది.. హాస్టల్‌లో బాలికలతో కలిసి



భోజనం చేస్తుండగా.. ఆమె తన ప్లేట్ వైపు చూసి.. కొంత ఆశ్చర్యానికి గురయ్యారు.. దీంతో, విద్యార్థులు అంతా నవ్వారు.. అయితే, ఇక్కడే హోంమంత్రి అనిత భోజనం చేస్తుండా.. ఆమె భోజనంలో బొద్దింక వచ్చిందనే ప్రచారం జరిగింది.. ఆ వార్తలపై హోం మంత్రి అనిత.. క్లారిటీ ఇచ్చారుసోమవారం రోజు తాను పాయకరావుపేట బీసీ బాలికల కాలేజీ హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశానని తెలిపిన అనిత.. విద్యార్థులకు మంచి వసతలు కల్పించడమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యం అన్నారు.. పాయకరావుపేట హాస్టల్ లో మెనూ పాటించలేదు. వార్డెన్ అందుబాటులో లేరు.. హాస్టల్ లో సెక్యూరిటీ కూడా లేరు.. దీంతో, వార్డెన్ ను సస్పెండ్ చేశామని తెలిపారు.. అన్ని హాస్టల్స్ ను తనీఖీలు చేయమని అధికారులను ఆదేశించామన్నారు.. అయితే, మంచిని కూడా చెడులాగ వైసీపీ వాళ్లు ప్రచారం చేస్తున్నారు.. వైసీపీ అఫిషియల్ ఫేజ్ లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.. భోజనంలో చిన్న తల వెంట్రుక కనిపించింది అన్నారు.. మరోవైపు, గత ఐదు సంవత్సరాల్లో ఒక ఎమ్మెల్యే అయినా హాస్టల్స్ కు వెళ్ళరా? అని నిలదీశారు మంత్రి అనిత.. శ్రీశైలం ప్రసాదంలో బొద్దింక అని నిన్న ప్రచారం చేశారు. ఈ రోజు భోజనంలో బొద్దింక అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు.. ఏదో రకంగా బురద జల్లాలని చూస్తున్నారని మండిపడ్డారు.. మేం చిత్తశుద్ధితో ఉన్నాం.. ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్నాం.. ఒక సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా తొలి అడుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు.. అసలు వైసీపీ వాళ్ళకు మానవత్వం ఉండదా? అధికారంలోకి రావాలి.. సీఎం కుర్చీలో కూర్చోవాలనే ఆలోచన తప్ప అని హోం మంత్రి వంగలపూడి అనిత దుయ్యబట్టారు..

## సేవా కార్యక్రమాలతో పాటు లైన్స్ క్లబ్ కు మరింత పేరు ప్రతిష్టలు వచ్చేలా కృషి చేస్తా

సాక్ష్యం న్యూస్, జులై 01, తొర్రూరు ప్రతినిధి: సేవా కార్యక్రమాలతో పాటు లైన్స్ క్లబ్ కు మరింత పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చేలా అహర్నిశలు కృషి చేస్తానని తొర్రూరు లైన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ రామ నర్సయ్య అన్నారు. మంగళవారం స్థానిక పట్టణ కేంద్రంలో లైన్స్ క్లబ్ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో లైన్స్ క్లబ్ అధ్యక్ష బాధ్యతలు



అప్పజెప్పిన లైన్స్ క్లబ్ సీనియర్లకు జిల్లా గవర్నర్లు మాజీ అధ్యక్షులకు సభ్యులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ లైన్స్ క్లబ్ ను మరింత బలోపేతం చేస్తూ తొర్రూరు లైన్స్ క్లబ్ కు మరిన్ని పేరు ప్రతిష్టలు తీసుకురావడమే లక్ష్యంగా అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. మంగళవారం జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా వైద్యులందరికీ జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## జైపాల్ హత్య కాసులో 8 మంది నిండుతులను ఆడుపులోకి తీసుకొన్న పోలీసులు..

నారాయణఖేడ్ జులై 1( సాక్ష్యం న్యూస్ ) సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండలం ఖాజాపూర్ గ్రామంలో ఆదివారం జరిగిన హత్య కేసులో 8 మంది నిందితులను మంగళవారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు కాంగ్టీ సీఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



జూన్ 29వ తేదీన ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల 30 నిమిషాలకు రమేష్ అతని స్నేహితుడు జయపాల్ ఇద్దరు కలిసి ఆవులకు నీళ్లు పెడదామని పొలంలోకి వెళ్లగా సాయి గొండా మరియు అతని కుమారులు హనుమ గోండా, రాజు, పండరి, అతని భార్య, కిష్టవ్వ, కోడలు కవిత , వసుధ, మరో వ్యక్తి డాక్ గొండ ఎనిమిది మంది కలిసి కట్టెలు గొడ్డలితో జైపాల్ మరియు రమేష్ లపై దాడి చేశారు. జైపాల్ అక్కడికక్కడే మృతి చెందాడు. రమేష్ పై దాడి చేస్తున్న తరుణంలో అక్కడికి అతని అమ్మ మన అమ్మ మరియు గ్రామస్తులు చూసి అరిచేసరికి రమేష్ ని వదిలి పారిపోయారు. 8 మందిని అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి రిమాండ్కు పంపించడం జరిగిందని సీఐ తెలిపారు. ఆయన వెంట సిర్గాపూర్ ఎస్సైచ్ఓ వెంకటరెడ్డి, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## నెల్లూరులో చీమకు హాని చేసినా వదిలిపెట్టం

### జగన్ పర్యటన సందర్భంగా సోమిరెడ్డి హెచ్చరిక

నెల్లూరు,జులై 1(సాక్ష్యం): నెల్లూరులో చీమకు హాని చేసినా వదిలిపెట్టమని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి సర్వేపల్లి ఎమ్మెల్యే, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సోమరెడ్డి హెచ్చరించారు. నెల్లూరు జైలులో ఉన్న మాజీ మంత్రి, వైసీపీ నేత కాకాణి గోవర్ధన్ రెడ్డి పరామర్శకి రప్పా రప్పా పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ వస్తున్నారని సోమిరెడ్డి ఎద్దేవా చేశారు. జులై 3న పర్యటన సందర్భంగా నెల్లూరులో సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. అయితే వైఎస్ జగన్ పర్యటన కోసం 50 వేల మందిని సమీకరించాలంటూ ఆ పార్టీ నేత తలశిల రఘురామ్‌ను గత వారం రోజులుగా నెల్లూరులో మకాం వేశారన్నారు సోమిరెడ్డి. రెంటపాళ్లలో తనను నమ్మి బెట్టింగ్‌లకు పాల్పడిన వ్యక్తి విగ్రహావిష్కరణకు వైఎస్ జగన్ వెళ్లారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆ క్రమంలో 89 కిలోమీటర్ల మేర ర్యాలీ చేసి బీభత్సం సృష్టించారని మండిపడ్డారు. పర్యటనకు 600మందికిపైగా పోలీసులను పెడితే రోప్ పార్టీ లేదన్నారంటూ వైఎస్ జగన్‌పై సోమిరెడ్డి నిప్పులు చెరిగారు. నెల్లూరులో జగన్‌తోపాటు ఆయన వెంట కొంత మందికే అనుమతి కోరారని.. కానీ 50 వేల మందిని సమీకరిస్తున్నారని అన్నారు. 'ఎంతైనా డబ్బు ఖర్చు పెట్టండి.. రౌడీలను తీసుకురండి.. గంజాయి బ్యాచ్‌లను రప్పించడంటూ' వైసీపీ అధినేత పిలుపు ఇస్తున్నారని ఆరోపించారు. 'వైఎస్ జగన్.. ఫ్యాక్షన్ రాజకీయాలు చేయాలని చూస్తున్నావు.. ఇది కడపలో కూడా కుదరదని' సోమిరెడ్డి స్పష్టం చేశారు. నీలాంటి వారిని ముఖ్యమంత్రిగా చూడటమే ప్రజల దౌర్భాగ్యమన్నారు. ÷ల్లూరు పర్యటనకు వచ్చినప్పుడు చిన్న చీమకి ఇబ్బంది జరిగినా సహించేది లేదంటూ వైఎస్ జగన్‌కు ఈ సందర్భంగా సోమిరెడ్డి మాస్ వార్నింగ్ ఇచ్చారు. దేశంలోనే ఏపీ మద్యం కుంభకోణం వంటిది ఎవరూ చూడలేదన్నారు. విదేశాలకి మ్యాపింగ్ చేయడం చూసి దేశ ప్రజలు సైతం ఆశ్చర్యపోతున్నారని వ్యంగ్యంగా పేర్కొన్నారు. మద్యం కుంభకోణంలో కూరుకుపోయావంటూ వైఎస్ జగన్‌పై మండిపడ్డారు. క్క పరిశ్రమ కానీ, క్వాంటమ్ వంటివి కానీ.. ఏపీకి తేవాలనే ఆలోచన మీకు ఏనాడైనా వచ్చిందా? అంటూ వైఎస్ జగన్‌ను సూటిగా ప్రశ్నించారు. మీ ఇష్టం వచ్చినట్లు పిచ్చిపిచ్చి కార్యక్రమాలు చేస్తామంటే కుదరదన్నారు. 'జాగ్రత్తగా మసులుకోండి. మేము శాంతి కాముకులం.. తేడా వస్తే మేమూ లక్షల మందిని సమీకరించ గలమంటూ' వైఎస్ జగన్‌ను సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హెచ్చరించారు.

## బెయిల్‌పై విడుదలైన జర్నలిస్ట్ కృష్ణంరాజు

### షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసినహైకోర్టు

గుంటూరు,జులై 1(సాక్ష్యం): రాజధాని అమరావతి ప్రాంత మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో జర్నలిస్టు కృష్ణంరాజుకు ఏపీ హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో మంగళవారం ఆయన గుంటూరు జైలు నుంచి విడుదలయ్యారు.సాక్షి టీవీ చర్చ కార్యక్రమంలో రాజధాని అమరావతి మహిళలపై నీచ వ్యాఖ్యలు చేసిన వ్యవహారంలో ఆయన్ని ఏపీ పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంపై ఆయన్ని పోలీసులు విచారించారు. ఈ సందర్భంగా ఆయన బెయిల్ కోసం ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. దీంతో షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. దీంతో రూ.10 వేలతో రెండు పూచీకత్తులు సమర్పించాలని.. దర్యాప్తునకు సహకరించాలని.. అలాగే వారంలో ఒక రోజు దర్యాప్తు అధికారి ముందు హాజరు కావాలని ఆదేశించింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె. శ్రీనివాసరెడ్డి సోమవారం ఉత్తర్వులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇక కృష్ణంరాజు చేసిన ఈ వ్యాఖ్యలపై రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు వ్యక్తమయ్యాయి. ఆ క్రమంలో రాజధాని ప్రాంతానికి చెందిన దళిత జేఏసీ నాయకురాలు కంభంపాటి శిరీష తుళ్లూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఈ కేసులో కృష్ణంరాజును ఏ1గా, యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావును ఏ2గా, సాక్షి చానెల్ యాజమాన్యాన్ని ఏ3గా పేర్కొంటూ.. పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఏ2గా ఉన్న కొమ్మినేనికి కొద్ది రోజుల కిందటే షరతులతో కూడిన బెయిల్ మంజూరైన విషయం విదితమే. మరోవైపు ఇసుకపల్లి రాజుపై దాడి కేసులో అరెస్ట్ అయిన మాజీ ఎంపీ నందిగం సురేష్‌కు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. దీంతో ఆయన సైతం గుంటూరు జిల్లా జైలు నుంచి మంగళవారం విడుదలయ్యారు. దాదాపు 44 రోజుల పాటు గుంటూరు జిల్లా జైల్లో మాజీ ఎంపీ నందిగం సురేశ్ ఉన్నారు.

## సింగయ్య మృతి కేసులో జగన్‌కు ఊరట

### రెండు వారాలపాటు చర్యలు నిలిపివేత హైకోర్టు ఆదేశాలు

అమరావతి,జులై 1(సాక్ష్యం): సింగయ్య మృతి ఘటనలో వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డికి ఊరట దక్కింది. జగన్‌తో పాటు ఇతరులపై నమోదైన కేసులో ఏపీ హైకోర్టు రెండు వారాలపాటు స్టే విధించింది. ఈ కేసులో రెండు వారాల పాటు తదనంతర చర్యలు తీసుకోవద్దని పోలీసులకు న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసును కొట్టివేయాలంటూ జగన్ దాఖలు చేసిన పిటిషన్ మంగళవారం హైకోర్టులో విచారణకు వచ్చింది. తమ వద్ద ఉన్న వీడియో ఆధారాలు, ఇతర సాక్ష్యాలు కోర్ట్ ముందు ఉంచేందుకు రెండు వారాలు సమయం కావాలని కోర్టును అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ కోరారు. అయితే ఇప్పటికే ఈ కేసును బీఎన్ఎస్ కింద 105 సెక్షన్‌కు మార్చారని పిటిషనర్ తరఫు న్యాయవాదులు వాదించారు. అందువల్ల తదనంతర చర్యలు, అరెస్ట్ నుంచి రక్షణ కల్పించాలని కోర్టును జగన్ తరఫు న్యాయవాదులు కోరారు. దీంతో రెండు వారాల పాటు తదనంతర చర్యలపై హైకోర్టు స్టే విధించింది. కాగా, ఇటీవల మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి.. పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం రెంటపాళ్ల పర్యటన సందర్భంగా సింగయ్య అనే వృద్ధుడు మృతిచెందాడు. జగన్ ప్రయాణిస్తున్న కారు కిందపడి ప్రాణాలు కోల్పోయాడు. తొలుత జగన్ కాన్వాయ్ వాహనం ఢీకొని వృద్ధుడు చనిపోయాడని వార్తలు వచ్చినప్పటికీ నాలుగు రోజుల తర్వాత జగన్ కారు కిందే సింగయ్య పడిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ క్రమంలో జగన్ సహా పలువురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో హైకోర్టును జగన్ ఆశ్రయించారు. తమపై పెట్టిన కేసును కొట్టివేయాలంటూ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు రెండు వారాలపాటు స్టే విధించింది.

## నటి వాసుకికి పవన్ సాయం

అమరావతి,జులై 1(సాక్ష్యం): డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ మరోమారు పెద్ద మనసు చాటుకున్నారు. 'పాకీజా'గా తెలుగు ప్రేక్షకులకు నవ్వులు పంచిన నటి వాసుకికి ఆర్థిక సాయం అందించారు. సొంతంగా 2లక్షలను అందించారు. ఒకప్పుడు తెలుగులో వైవిధ్యమైన పాత్రలతో అలరించిన ఆమె ప్రస్తుతం ఆర్థిక కష్టాలు ఎదుర్కొంటున్నారు. ఇటీవల ఆమె విడుదల చేసిన వీడియో చూసి, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ స్పందించారు. పాకీజా దీనస్థితి ఆయన దృష్టికి రావడంతో మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయానికి పిలిపించి రూ.2లక్షలు తక్షణ ఆర్థిక సాయం చేశారు. ఈ మొత్తాన్ని శాసన మండలిలో ప్రభుత్వ విప్ పి. హరిప్రసాద్, పి.గన్నవరం శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ వాసుకికి అందజేశారు. తన దుస్థితి తెలిసి ఆర్థికసాయం చేసిన పవన్‌కల్యాణ్‌కు కృతజ్ఞత చెబుతూ, ఆమె భావోద్వేగానికి గురయ్యారు.ఇటీవల వాసుకి ఓ వీడియోను విడుదల చేశారు. తాను పూట గడవక దీనస్థితిలో ఉన్నట్లు అందులో తెలిపారు. 'నేను హాస్య నటి పాకీజా. ఏపీ సీఎం, డిప్యూటీ సీఎంలకు నా నమస్కారాలు. నేను చాలా కష్టాల్లో ఉన్నా. మూడేళ్లుగా షూటింగ్స్ లేక ఇబ్బంది పడుతున్నా. ఇండస్ట్రీలో అవకాశాలు లేకపోవడంతో నా సొంత ఊరు కారైకుడికి వచ్చేశా. ఏదైనా సాయం చేస్తారేమోనని సీఎంను కలవడానికి నేను రెండుసార్లు విజయవాడ వచ్చా. కానీ, కలవడం చాలా కష్టమైంది. ఆ తర్వాత డిప్యూటీ సీఎంను కలవాలని ప్రయత్నించినా కలవలేకపోయానని పేర్కొంది. తమిళనాడులో నాకు ఆధార్ ఉంది. దీని ఆధారంగా ఏపీలో నెల నెలా పెన్షన్ వచ్చేట్లు ఏదైనా సాయం చేయండి. మీ కాళ్లు పట్టుకుని వేడుకుంటాను. భర్త, పిల్లలు ఎవరూ లేరు. అనాథగా ఉంటున్నా. గతంలో చిరంజీవి గారు, నాగబాబు గారు సాయం చేశారు. ఇప్పుడు ఏపీ సీఎం చంద్రబాబు గారు, పవన్ గారు దయచేసి నన్ను ఆదుకోవాలి. నాకు కనీసం పెన్షన్ అందేలా చేయండి' అని వాసుకి కోరారు. ఆమె మాటలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ విషయాన్ని డిప్యూటీ సీఎం పవన్ దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన ఆయన తక్షణం రూ.2లక్షలు ఆర్థిక సాయం అందించారు.

# పేదలను ఆదుకునేలా 'పేదల సేవలో' కార్యక్రమం

**ఒకటో తేదీన పెన్షన్లు ఇవ్వండతో ప్రజల్లో ఆనందం**

**గత ప్రభుత్వ హయాంలో జీతాలు, పెన్షన్లు సరిగా ఇవ్వలేదు**

**వైసీపీ హయాంలో జరిగిన విధ్వంసాన్ని ఎప్పుడూ చూడలేదు**

**నెలలోపు డీఎస్సీ ఉద్యోగాలు ఇస్తామని ప్రకటన**

**మలకపల్లి ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు**

రాజమండ్రి,జులై 1(సాక్ష్యం): పేదలను ఆదుకునేలా 'పేదల సేవలో' కార్యక్రమం చేపట్టామని.. ఈ కార్యక్రమం ప్రపంచంలో ఎక్కడా జరగడం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఒకటో తేదీన పింఛన్లు ఇవ్వటం వల్ల ప్రజలు ఆనందంతో ఉన్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో జీతాలు, పెన్షన్లు సరిగా ఇవ్వలేదని విమర్శించారు. వైసీపీ హయాంలో జరిగిన విధ్వంసాన్ని తన జీవితంలో ఎప్పుడూ చూడలేదని అన్నారు. నెలలోపు డీఎస్సీ ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించారు. తూర్పుగోదావరి జిల్లా మలకపల్లి ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. భారతదేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా పింఛన్లు ఇస్తున్నామని వెల్లడించారు. నూటికి 13 మందికి పింఛన్లు ఇచ్చే ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని చెప్పుకొచ్చారు. సూపర్ సిక్స్ పథకాల అమలుకు కట్టుబడి ఉన్నామని సీఎం



చంద్రబాబు మరోసారి స్పష్టం చేశారు. ఏపీని పునర్నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చామని.. విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తామని అన్నారు. గతంలో వ్యవస్థలన్నీ పడకేశాయని, ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నదని వ్యాఖ్యానించారు. 'అభివృద్ధి చేస్తాం.. సంపద సృష్టిస్తాం.. ఆదాయం పెంచుతామని' వెల్లడించారు. పెరిగిన ఆదాయం పేదలకు పంచి అభివృద్ధికి ఖర్చు పెడతామని చెప్పుకొచ్చారు. తన తల్లి పడిన కష్టం ఏ మహిళకూ ఉండకూడదని ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామన్నారు చంద్రబాబు. ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం ఇస్తున్నామని వివరించారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. పింఛన్లు ఇచ్చేటప్పుడు ఉద్యోగులు సేవా భావంతో ఉండాలని సూచించారు. పింఛన్ల పంపిణీలో పేదవారిని చులకనగా చూస్తే సహించనని హెచ్చరించారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కష్టపడుతున్నానని తెలిపారు. మానవత్వంతో దివ్యాంగుల కోసం 12 రెట్లు పింఛన్లు పెంచామన్నారు. రాజకీయ ముసుగు వేసుకొని ప్రజాధనాన్ని దోచుకుంటే సహించనని వార్నింగ్ ఇచ్చారు. ఎన్డీయే కార్యకర్తలు దగ్గరుండి మరీ లబ్దిదారులకు పింఛన్ల పంపిణీ పరిశీలించాలని ఆదేశించారు. 'డ్రగ్స్, గంజాయి విక్రయించే వారి తాట తీస్తా. ఆడబిడ్డపై చేయివేసే వారికి అదే చివరి రోజు. రౌడీయిజాన్ని సహించను' అని తీవ్రంగా హెచ్చరించారు. 'సాధారణ కుటుంబంలో పుట్టి దేవుని కృప వల్ల అంచెలంచెలుగా అభివృద్ధి చెందాం. డాక్టర్ అంబేద్కర్ సాధారణ కుటుంబం నుంచి జన్మించి తరతరాలు గుర్తుండే రాజ్యాంగాన్ని రచించారు. లక్ష బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్నాం. రూ.10లక్షల కోట్ల అప్పులు తీర్చాలని' అన్నారు. పోలవరాన్ని వైసీపీ భ్రష్టుపట్టించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలవరాన్ని 2027కి పూర్తి చేసే అదృష్టం దేవుడు తనకే ఇచ్చారన్నారు. డిసెంబర్ నాటికి డయాఫ్రమ్ వాల్ నిర్మాణం పూర్తి అవుతుందన్నారు. గోదావరి పుష్కరాలు మూడోసారి తానే చేయబోతున్నానని.. కనీవినీ ఎరగని రీతిలో గోదావరి పుష్కరాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. రాజకీయాల్లోకి రౌడీలు వస్తున్నారని చంద్రబాబు మండిపడ్డారు. పాయకరావుపేట హాస్టల్‌లో సరిగ్గా భోజనం పెట్టని ఉద్యోగులను సస్పెండ్ చేశామన్నారు. వివేకా మృతిపై ఆయన కుమార్తె అనుమానం వ్యక్తం చేస్తే గొడ్డలి పోటుగా నిర్ధారించామని అన్నారు. రౌడీషీటర్‌ను పలకరించటానికి జగన్ వెళ్లి రౌడీయిజం చేశారని ఫైర్ అయ్యారు. జగన్ కారు కిందపడి చనిపోతే కుక్కను లాగినట్టు పక్కన లాగి పాడేశారన్నారు. 'నా జీవితంలో నేను ఎక్కడా ఎవర్ని కొట్టలేదు, నాపై కేసులు లేవు. ప్రజలను కాపాడేందుకు నేరస్తులతో రాజకీయ పోరాటం చేస్తున్నా. నేరస్తులకు ఓటు వేసి గెలిపిస్తారా' అని సీఎం ప్రశ్నించారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఆగస్టు 15 నాటికి నూరు శాతం సేవలు అందిస్తామన్నారు. గతేడాది కంటే ఈ ఏడాది తలసరి ఆదాయం రూ.30వేలు పెంచామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# మహా కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాలు

**వరుసగా మూడోసారి పుష్కరాలను నిర్వహించే అదృష్టం**

**కొవ్వూరు సీహెచ్‌సీని 50 నుంచి 150 పడకలకు పెంపు**

**పోలవరం ప్రాజెక్టును 2027 కి పూర్తి చేస్తాం**

**సిఎం చంద్రబాబు నాయుడు వెల్లడి**

రాజమండ్రి,జులై 1(సాక్ష్యం): గోదావరి పుష్కరాలను మహా కుంభమేళా తరహాలో నిర్వహిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించారు. వరుసగా మూడోసారి గోదావరి పుష్కరాలను ముఖ్యమంత్రిగా నిర్వహించే బాధ్యత నాకేదెక్కిందని హర్షం వెలిబుచ్చారు. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసే అవకాశం దేవుడు తనకే కల్పించాడని ఆశాభావం వ్యక్తం చేశారు. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గంలోని తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామంలో పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్ట్నర్షిప్ (పి 4) కార్యక్రమానికి చంద్రబాబు శ్రీకారం చుట్టారు. ప్రతి కుటుంబాన్ని బంగారు కుటుంబంగా తీర్చిదిద్దే బృహత్తర కార్యక్రమం పి.4. సమాజం మీకు ఎంతో ఇచ్చింది.. అందులో కొంత తిరిగి ఇవ్వలసిన అవసరం ఇది మీ బాధ్యత.. అంటూ ఈ




ఈ కార్యక్రమం చేపట్టారు. సుమారు మూడున్నర గంటల ఆలస్యంగా చంద్రబాబు పర్యటన కొనసాగింది. కాపవరం హెలిప్యాడ్ వద్ద దిగవలసిన చంద్రబాబు హెలికాప్టర్ వాతావరణం అనుకూలించక తిరిగి గన్నవరం ఎయిర్ పోర్ట్ కు వెళ్లిపోయింది.. అక్కడినుండి మళ్లీ ప్రత్యేక విమానంలో చంద్రబాబు రాజమండ్రి విమానాశ్రయానికి చేరుకున్నారు. ఎయిర్ పోర్టు నుండి రోడ్డు మార్గం ద్వారా మలకపల్లి చేరుకున్నారు.. మలకపల్లి గ్రామంలోని పెన్షన్ లబ్దిదారుల ఇంటి వద్దనే ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రజావేదికపై.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. మాట్లాడుతూ రాష్ట్రానికీ పది లక్షల కోట్లు అప్పులు ఉన్నాయని వివరించారు. గత వైసీపీ ప్రభుత్వంలో పోలవరం విధ్వంసం అయ్యిందని ఆరోపించారు. డయఫ్రం వాల్ దెబ్బతిని నిర్మాణం జరగలేదని అన్నారు. గడిచిన ఏడాదిలో పోలవరం ప్రాజెక్ట పనులు 6 శాతం పూర్తి చేశామని తెలిపారు. ఇప్పటికీ. 82 శాతం పనులు పూర్తి అయ్యాయని. పోలవరం ప్రాజెక్టును 2027 కి పూర్తి చేస్తామని ప్రకటించారు. ఇక, రాజకీయాలకు రౌడీలు వస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరోపించారు. రౌడీలే రాజ్యమేలే పరిస్థితికి చేరారని విమర్శించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు రౌడీయిజం చేస్తున్నారని చంద్రబాబు పలు సంఘటనలను వివరించారు. వైఎస్ వివేకానంద హత్య కేసులో నన్ను మోసం చేశారని అన్నారు. పోస్టుమార్టం కూడా చేయకుండా అంత్యక్రియలు చేయడానికీ ప్రయత్నించి గుండెపోటు అని నమ్మించాలని చూశారని అన్నారు. పోస్టుమార్టం చేస్తే గుండెపోటు కాదు కత్తిపోటు అని తేలిందని తెలిపారు. రాష్ట్రంలో నేను రౌడీలతో పోరాటం చేస్తున్నానని అన్నారు. రౌడీయిజం చేస్తే తాటతీస్తానని హెచ్చరించారు. పెళ్లి చేసే ముందు ఏడు తరాలు వెనుకకు చూడటమే కాకుండా పుట్టు మచ్చలు సైతం చూస్తున్నారని, కానీ, ఓటు వేసే ముందు ఇవేవి చూడకుండా వేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ గంజాయి వినియోగించి కొంద రు మహిళలపై అగైత్యాలు పాల్పడుతున్నారని అనిపించారు. ఇటువంటివారు తల్లికి చెల్లికి వెళ్ళడానికి తేడా తెలియకుండా అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని అన్నారు. అమ్మాయిలు జోలికి వస్తే అదే ఆఖరి రోజు అవుతుందని చంద్రబాబు హెచ్చరించారు. కొవ్వూరు సీహెచ్‌సీ ఆసుపత్రిని 50 నుంచి 150 పడకల ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి చేస్తామని ఆయన హామీ అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలను కూడా నిర్మిస్తామని ఆయన తెలియజేశారు. గోదావరి పరివాహక ప్రాంతాల్లోని అన్ని ఎత్తిపోతల పథకాలకు మరమ్మత్తులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని జల వనరులు శాఖ మంత్రి ఆమేరకు ప్రతిపాదనలు సిద్ధం చెయ్యాలని సూచనల చేస్తున్నట్లు తెలియజేశారు. గోదావరి జిల్లా పరిధిలో ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చెయ్యడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కాపవరం గ్రామంలోని. కొవ్వూరు నియోజకవర్గ టిడిపి కార్యకర్తల సమావేశం నిర్వహించారు, సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వికాసం.. విధ్వంసం మధ్య యుద్ధం. జరుగుతుందన్నారు.. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం సాధించిన అభివృద్ధి, సంక్షేమ విజయాలను ఇంటింటికి తీసుకెళ్లి వివరించాలని టిడిపి శ్రేణులను ఆదేశించారు. సుపరిపాలనలో తొలి అడుగు పేరిట రేపటి నుంచి మంత్రులు ఎమ్మెల్యేలు ప్రజల్లోకి వెళ్లాలని పిలుపునిచ్చారు. ఏడాది కాలంలో సాధించిన విజయాలు, సంక్షేమం, అభివృద్ధి, భవిష్యత్ కార్యాచరణ ప్రజలకు తెలియజేసేలా సీఎం నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశర చేశారు.. కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే ఏపీ అభివృద్ధి సాధ్యం

### మనమే ఐదు సీట్లు ఇచ్చే స్థాయికి ఎదగాలి

### బిజెపి అధ్యక్షుడి బాధ్యతల స్వీకరణలో కేంద్రమంత్రి వర్మ

### పార్టీ కోసం తనవంతుగా కష్టపడి పనిచేశానన్న పురందేశ్వరి

విజయవాడ,జూలై1(సాక్ష్యం): డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే ఏపీ అభివృద్ధి సాధ్యమని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ వ్యాఖ్యానించారు. కూటమి నేతలతో సమన్వయం చేస్తూనే.. ఏపీ బీజేపీని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. మనం ఐదు శాతం సీట్లు తీసుకోవడం కాదని.. మనమే మరో పార్టీకి సీట్లు ఇచ్చే స్థాయికి ఎదగాలని కోరుకున్నారు. మంగళవారం విజయవాడ బీజేపీ కార్యాలయంలో శ్రీనివాస వర్మ మీడియాతో మాట్లాడారు. ఏపీ బీజేపీ రథసారథిగా ఎంపికైన పీవీఎన్ మాధవ్‌కు శ్రీనివాస వర్మ శుభాకాంక్షలు తెలిపారు. పురంధేశ్వరి ఏపీ బీజేపీ అధ్యక్షురాలిగా పార్టీ కోసం ఎంతో పనిచేశారని శ్రీనివాస వర్మ కొనియాడారు. తాను ఎంపీగా, కేంద్రమంత్రిగా పురంధేశ్వరి సహకారంతో ఎదిగానని ఉద్ఘాటించారు. పీవీఎన్ మాధవ్ కూడా నిత్యం పార్టీ కోసం పని చేస్తారని అన్నారు. మాధవ్ తండ్రి చలపతిరావు కూడా పార్టీ కోసం పరితపించే వారని గుర్తుచేసుకున్నారు. అప్పటి నాయకులకు చలపతిరావు సేవల గురించి తెలియదని చెప్పారు. 1980 నుంచి 1986 వరకు బీజేపీ ఏపీ అధ్యక్షుడిగా ఎన్నికైన తొలి వ్యక్తి చలపతిరావే అని గుర్తుచేసుకున్నారు. ఆ కుటుంబం నుంచి వచ్చిన మాధవ్ కూడా సొంతంగా ఎదిగారని కొనియాడారు. మాధవ్ ఏపీ బీజేపీని బలోపేతం చేస్తారనే నమ్మకం తమకు ఉందని ఉద్ఘాటించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేసేలా పీవీఎన్ మాధవ్ చూడాలని



కోరారు. కింది స్థాయి కార్యకర్తలతో మాట్లాడి.. వారి సమస్యలు పరిష్కరించేలా మాధవ్ పని చేయాలని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ సూచించారు. ఇకపోతే రాజకీయాల్లో స్వలాభాపేక్ష ఏ రోజూ తాను చూసుకోలేదని బీజేపీ ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి చెప్పారు. పార్టీకి లాభం చేకూర్చాలనే భావన తప్ప.. తన రెండు సంవత్సరాల ప్రస్థానంలో మరే ఆలోచన లేదన్నారు. తనను ప్రోత్సహించిన, ప్రతిఘటించిన కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. పీవీఎన్ మాధవ్ కూడా కార్యకర్తలకు అనుగుణంగా వెళతారని తాను ఆశిస్తున్నానని ఎంపీ పురంధేశ్వరి పేర్కొన్నారు. ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా మాధవ్ ఎన్నికయ్యారు. బీజేపీ జెండాను మాధవ్‌కు ఇచ్చి.. పార్టీ బాధ్యతలను పురంధేశ్వరి అప్పగించారు. మాధవ్ ప్రమాణ స్వీకారోత్సవ సభలో పురందేశ్వరి మాట్లాడారు. '2013లో బీజేపీలోకి నేను వచ్చాను. బీజేపీలోకి వచ్చిన నాటి నుంచి నాకు పార్టీ గౌరవం ఇస్తోంది. అన్ని విధాలుగా నాకు గౌరవం ఇచ్చిన పార్టీకి కృతజ్ఞతలు. పీవీఎన్ మాధవ్ తండ్రి చలపతిరావు పోరాట యోధులు. చలపతిరావు నుంచి పట్టుదల, ఎలా ముందుకు వెళ్లాలో నేర్చుకున్నాను. వెంకయ్య నాయుడు నుంచి చనువు, చొరవ నేర్చుకున్నాను. ఏపీ బీజేపీకి జీవితం అంకితం చేసిన నాయకుల నుంచి నేను చాలా నేర్చుకున్నా. నన్ను ప్రోత్సహించిన, ప్రతిఘటించిన కార్యకర్తలు ఇరువురికి నా ధన్యవాదాలు' అని రాజమండ్రి ఎంపీ పురంధేశ్వరి చెప్పారు. కార్యకర్త సహకారం లేకపోతే ఎమ్మెల్యేలు, ఎంపీలు గెలవడం సాధ్యం కాదు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలిగా రెండేళ్లల్లో పార్టీ బలోపేతం కోసం నా వంతు కృషి చేశా. నాకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించా. స్వలాభాపేక్ష ఏ రోజూ నేను చూసుకోలేదు. పార్టీకి లాభం చేకూర్చాలనే భావన తప్ప.. నా రెండు సంవత్సరాల ప్రస్థానంలో మరే ఆలోచన లేదు. పీవీఎన్ మాధవ్ కూడా కార్యకర్తలకు అనుగుణంగా వెళతారని నేను ఆశిస్తున్నాను. ప్రభుత్వంలో భాగస్వాములుగా ఒకొక్క మాట ఆచితూచి మాట్లాడాలి' అని ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి సూచించారు. గత రెండేళ్లుగా ఏపీ బీజేపీ అధ్యక్షురాలిగా పురంధేశ్వరి పని చేసిన విషయం తెలిసిందే.

## మరోమారు రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర

### కూటమి అక్రమాలను ఎండగట్టడమే లక్ష్యం

### వైసీపీ యూత్ వింగ్‌తో భేటీలో జగన్ ప్రకటన

అమరావతి,జులై 1(సాక్ష్యం): మరోమారు రాష్ట్రంలో పాదయాత్ర చేపట్టి అధికార కూటమి ప్రభుత్వాన్ని నిలదీస్తానని వైకాపా అధినేత జగన్ ప్రకటంచారు. 2019 ఎన్నికల్లో వైసీపీ అఖండ మెజారిటీతో గెలవడానికి ప్రధాన కారణాల్లో వైఎస్ జగన్ సుదీర్ఘ పాదయాత్ర ఒకటి అని నిస్సందేహంగా చెప్పచ్చు. 3 వేల 648 కిలోమీటర్ల మేర 341 రోజులు జరిగిన ఈ పాదయాత్ర ఒక ట్రెండ్ సెట్టర్ అని చెప్పాలి. ఈ పాదయాత్రకు వచ్చిన రెస్పాన్స్ అప్పట్లో దేశవ్యాప్తంగా హాట్ టాపిక్ అయ్యింది. ఇప్పుడు మళ్ళీ అదే సీన్ రిపీట్ కానుందని తెలుస్తోంది. 2029 ఎన్నికలకు ముందు మరోసారి పాదయాత్ర చేస్తానని ప్రకటించారు జగన్. మంగళవారం తాడేపల్లిలో వైసీపీ యూత్ వింగ్ తో భేటీ అయినా జగన్ ఈమేరకు సంచలన నిర్ణయం ప్రకటించారు. యూత్ వింగ్ పార్టీలో క్రియాశీలక మైందని.. ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని నిలదీయడంలో యువతది కీలక పాత్ర అని అన్నారు జగన్. పార్టీ సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలని.. లీడర్లుగా ఎదిగేందుకు ప్రతిపక్షంలో ఉన్నప్పుడే గొప్ప అవకాశం ఉంటుందని అన్నారు జగన్. వచ్చే ఎన్నికలకు ముందు ఎలాగో తన పాదయాత్ర ఉంటుందని.. అప్పుడు సోషల్ మీడియా యాక్టివిస్టులు ప్రతి ఒక్కరిని పేరుపేరునా పిలిచి కలుస్తానని అన్నారు జగన్. పార్టీ పెట్టిన కొత్తలో అందరూ కొత్తవాళ్లే అని.. అప్పట్లో పార్టీలో తాను, తన తల్లి మాత్రమే ఉన్నారని, తన మీద



వ్యక్తిగతంగా అభిమానం ఉన్నవాళ్లు పార్టీలోకి వచ్చారని జగన్ అన్నారు. పార్టీ పెట్టడంతోనే తన ప్రస్థానం మొదలైందని.. ఎన్ని కష్టాలు వచ్చినా.. విలువలు, విశ్వసనీయతకే పెద్దపీట వేశానని అన్నారు. రాజకీయంగా ఇబ్బందులు వచ్చినా రాజీ పడలేదని.. ఉప ఎన్నికల్లో దేశంలోనే అత్యధిక మెజార్టీ తనకు వచ్చిందని అన్నారు. పార్లమెంటులో ప్రతి సభ్యుడూ తనవైపు చూసే పరిస్థితి ఉండేదని.. దాన్ని జీర్ణించుకోలేక తనమీద పగబట్టారని అన్నారు జగన్. 18 మంది ఎమ్మెల్యేలు పార్టీలోకి వస్తే వాళ్లందరిచేతా రాజీనామా చేయించానని.. ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధించామని అన్నారు. ఆ ఉప ఎన్నికల్లో తెలుగుదేశం, కాంగ్రెస్ కాంగ్రెస్ కలిసి పోటీచేశాయని గుర్తు చేశారు. 2014లో 67 మందితో గెలిచామని.. గెలిచిన 67 మందిలో 23 మందిని చంద్రబాబు లాక్కున్నారని అన్నారు. దేవుడి స్క్రిప్ట్ ప్రకారం 2019 ఎన్నికల్లో వాళ్ళు లాక్కున్న 23 సీట్లకే పరిమితమయ్యారని అన్నారు జగన్. ప్రజలకు అందుబాటులో ఉండడం చాలా ముఖ్యమని.. ప్రజలకు సమస్య వచ్చినప్పుడు ప్రజలకు తోడుగా నిలబడాలని.. మంచి పలకరింపు అన్నదికూడా చాలా ముఖ్యమని.. ఇవి చేయగలిగితే.. లీడర్‌గా ఎదుగుతారని అన్నారు జగన్. మళ్ళీ పాదయాత్ర ఉంటుందని వైఎస్ జగన్ ప్రకటించడంతో వైసీపీ శ్రేణుల్లో ఉత్సాహం రెట్టింపయ్యింది. ఈసారి వైసీపీ అధికారంలోకి రావడం ఖాయమని.. జగన్ 2.0 లోడింగ్ అంటూ కామెంట్ చేస్తున్నారు వైసీపీ శ్రేణులు.

# విద్యార్థులకు స్టేషనరీ అందజేత



**చిట్యాల జూలై 01(సాక్ష్యం న్యూస్):** నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గం, చిట్యాల పట్టణంలో 2006-07 సంవత్సరం కి చెందిన పూర్వ విద్యార్థులు ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పెన్నులు, జామెంట్రీ బాక్స్ లు, పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయడం సంతోషంగా ఉందన్నారు ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసి పిల్లలను ఒక బంగారు భవిష్యత్తు కు పూర్వ విద్యార్థుల సహకారం అందించడం చాలా ఆనందదాయకం అని అన్నారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థులకు ఎలాంటి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అంబటి సత్తయ్య, ఉపాధ్యాయులు బాదం బిక్షపతి, సుధకర్ రెడ్డి, శారద, హరిత, సతీష్, చైతన్య, వెంకటేశ్వర్లు, పూర్వ విద్యార్థులు చినపాక నాగరాజు, పాల రాకేష్, వంగాళ మహేష్, జిట్టా శేఖర్, దమ్మలా నరేందర్, జడల మహేష్, కరే దేవేందర్,పాల శంకర్, తాజుద్దీన్, ఏర్పుల రాజు, అక్కేనపల్లి అనిల్, జిట్ట దశరథ, పెరుమాళ్ళ జ్యోతి, కోళ్ల అశ్విని, బోల్లగిరి నిళ్ళమ్మ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థినికి రెసిడెన్షియల్ కళాశాలలో ప్రవేశం కల్పించిన ఆసరా ఫౌండేషన్ అధ్యక్షుడు హరికృష్ణ



**నల్గొండ జులై 01( సాక్ష్యం న్యూస్ ):** నల్గొండ జిల్లా, చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ మునుగోడు కు చెందిన నిరుపేద విద్యార్థిని వరికుప్పల స్వాతి కి సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల డిగ్రీ కళాశాలలో ప్రవేశం కల్పించేలా కృషి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ మంచి మార్కులతో పూర్తి చేసి ఉన్నత చదువులకు పెట్టుబడి లేక చదివించలేని స్థితిలో ఉన్న విద్యార్థిని తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని వెంటనే విద్యార్థిని ఉన్నత చదువుల కోసం అండగా నిలబడి సూర్యాపేటలోని జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ కళాశాలలో సీటు వచ్చేలా కృషి చేసి ఆమెను కళాశాలలో అడ్మిట్ చేశానన్నారు. పేద విద్యార్థుల విద్య అభివృద్ధి కోసం తాను ఎప్పుడు ముందుంటానని అన్నారు. విద్యార్థిని తల్లిదండ్రులు హరికృష్ణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే వేడుకలు

- లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్యులకు సన్మానం



**చిట్యాల జూలై 01( సాక్ష్యం న్యూస్ ):** చిట్యాల పట్టణంలో మంగళవారం నాడు డాక్టర్స్ డే సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని వైద్యులను శాలువాతో సత్కరించి మెమొంటో అందజేయడం జరిగింది. అనంతరం చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ గా పనిచేసి ఇటీవలనే ఉద్యోగ విరమణ చేసిన కోమటిరెడ్డి నరసింహారెడ్డిని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జనగాం రవీందర్ గౌడ్, జనరల్ సెక్రెటరీ రేగులగడ్డ నరసింహా గౌడ్, వాస రామ్మోహన్, పొన్నం లక్ష్మయ్య గౌడ్, పందిరి రమేష్,రంగా వెంకటేశ్వర్లు, అవినేని రమణయ్య, బుస్సా శ్రీనివాస్, కోనేటి ఎల్లయ్య,ఏర్పుల పరమేష్, గంగాపురం భాస్కర్ గౌడ్, నిమ్మనగోటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి సంపులో పడి బాలుడు మృతి



**కోదాడ జులై 1 (సాక్ష్యం)** నీటి సంపులో పడి బాలుడు మృతి చెందాడు. ఈ ఘటన ఆ కుటుంబంలో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. మంగళవారం స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కోదాడ మండల పరిధిలోని గుడిబండ గ్రామానికి చెందిన శ్రీపాదిగోపి, నాగేశ్వరి దంపతులకు మూడు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వారికి 20 నెలల బాలుడు మహదేవ్ (లక్కీ) ఉన్నాడు. అయితే తండ్రి కార్పెంటర్ వృత్తినిత్య మిర్యాలగూడెం వెళ్లాడు. తల్లి నాగేశ్వరి వద్ద నిద్రిస్తున్న మహదేవ్ నిద్రలేచి ఆడుకుంటూ ఇంటి వెనకాల ఉన్న సంపు వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు జారిపడ్డాడు. నాగేశ్వరి లేచి చూసేసరికి దగ్గర బాలుడు లేకపోవడంతో కంగారు పడింది. దీంతో బాలుడిని వెతుకుతున్న క్రమంలో ఇంటి వెనకాల సంపులో పడి ఉన్నాడు. తల్లి కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు అక్కడికి చేరుకొని బాలుని హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే బాలుడు మృతి చెందాడని వైద్యులు నిర్ధారణ చేశారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిర్వహించారు. బాలుడు తండ్రి గోపి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు.

## నంది కంది గ్రామంలో చెరువుల నుండి 100 టిప్పర్లు నాలుగు జెసిబిలతో అక్రమ మట్టి తరలింపు



**సాక్ష్యం న్యూస్ సదాశివపేట** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం పట్టణ పరిధిలోగల నంది కంది గ్రామంలో చెరువులు నుండి 100 టిప్పర్లు నాలుగు జెసిపిలు ఎలాంటి అనుమతులు లేకుండా ఎలాంటి పర్మిషన్ కూడా లేకుండా వారి ఇష్టానుసారంగా రాత్రి పగలు చెరువులో నుండి ఎక్కడెక్కడికో మట్టి తవ్వకాలు కొట్టడం జరుగుతుంది వీరికి అధికారుల సంబంధం ఉందా మరి లేదా తక్షణమే అధికారులు ఈ యొక్క మట్టి తవ్వకాలను ఆపాలని నంది కంది గ్రామ ప్రజలు లబోదిబో అని మొరపెట్టుకోవడం జరుగుతుంది అన్నారు.



## ఎమ్మెల్యేను కలిసిన ట్రస్మా జిల్లా కార్యవర్గం



**సాక్ష్యం 02, 07.25** యాదాద్రి జిల్లా బోనగిరి ఈరోజు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ట్రస్మ జిల్లా అధ్యక్షుని పాలకూర్ల వెంకటేష్ సమక్షంలో భువనగిరి ఎమ్మెల్యేను కుంభం అనిల్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. త్వరలో జరిగే జిల్లాస్థాయి విద్యాసదస్సుకుముఖ్యఅతిథిగా రావాలని కోరినారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శ్రీరాములు జిల్లా కోశాధికారి వంగూరు పాండు గౌరవ అధ్యక్షులు మోతే సోమిరెడ్డి గౌరవ సలహాదారులు మెరుగు మధు,రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సత్యనారాయణ, తస్మా పట్టణ అధ్యక్షుడు చిన్నప్ప తుంగతుర్తి పూర్ణ చందర్రావు రంగారావు, కాసుల వెంకటేష్, సురేష్ తోటకూర యాదయ్య దాసోజీ చారి

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవం




**కోదాడ జూన్ 1 (సాక్ష్యం)** జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా మంగళవారం వాసవి క్లబ్ కోదాడ ఆధ్వర్యంలో ఇద్దరు వైద్యులు వంగవీటి భరత్ చంద్ర ను కోదాడ కే ఎస్ అపార్ట్మెంట్లో,వంగవీటి కళ్యాణి ను కోదాడ లోని ఆమె క్లినిక్ లో వాసవి క్లబ్ కోదాడ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు శాలువాతో సన్మానించి, వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సెక్రెటరీ పత్తి నరేందర్, కోశాధికారి వెంపటి ప్రసాద్, ఐ పి సి చల్లా విజయ శేఖర్, డి పి వో బండారు శ్రీనివాస రావు,ఉపాధ్యక్షులు గుడుగుంట్ల సాయి, ఆర్యవైశ్య నాయకులు గరిణే శ్రీధర్ వంగవీటి శ్రీనివాసరావు,ఆర్య వైశ్య మహిళా నాయకులు దోగుపర్తి హైమావతి శ్రీనివాస రావు,గన్నవరపు కనకమాలక్ష్మి పాల్గొన్నారు.

## మునిసిపల్ కమిషనర్‌కు ఆహ్వానం



**కోదాడ జూలై 1 (సాక్ష్యం).** ఇండియన్ వెంటరన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 100 అడుగుల జాతీయ జెండా ఏర్పాటుచేసి జులై 2వ తేదీతో సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా నిర్వహించే వేడుకలకు హాజరుకావాల్సిందిగా మునిసిపల్ కమిషనర్ రమాదేవికి మంగళవారం ఆహ్వాన పత్రిక అందజేశారు. దేశభక్తిని పెంపొందించే వేడుకల్లో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఐవీఓ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మధుసూదన్ రావు, జిల్లా అడ్వైజర్ రమేష్, రహీం, ప్రసాద్, నవీన్ పాల్గొన్నారు.

### నూతనంగా వచ్చిన మున్సిపల్ కమిషనర్‌ను ఘనంగా సన్మానించిన సివిల్ కాంట్రాక్టర్లు




**చౌటుప్పల్ జులై 01( సాక్ష్యం )** చౌటుప్పల్ మున్సిపల్ నూతన కమిషనర్ జి. వెంకటరామిరెడ్డి ని మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో సివిల్ కాంట్రాక్టర్లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో పూలమాలతో ఘనంగా సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు . సన్మానించిన వారిలో సివిల్ కాంట్రాక్టర్లు ఏనుగు రంగారెడ్డి, చెవగొని వెంకటేష్ గౌడ్, నాగిళ్ల రాంబాబు, ఊదరి శేఖర్, నెలిధకంటి నగేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ఛార్టర్డ్ అకౌంటెంట్స్ డే




**కోదాడ జులై 1 :** కోదాడ వాసవి క్లబ్ కోదాడ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కోదాడ వాసి కోదాడ లో ఛార్టర్డ్ అకౌంటెంట్ గా ఉన్న పత్తి నరేందర్ ను మంగళవారం శాలువాతో సన్మానించారు. క్లబ్ సెక్రటరీ పత్తి నరేందర్ కోశాధికారి వెంపటి ప్రసాద్ ఐ పి సి చల్లా విజయ శేఖర్,వంగవీటి లోకేష్,ఆర్ సి బెలిదే భరత్ కుమార్, జడ్ సి వంగవీటి నాగరాజు, ఆర్ యస్ బోనాల సైదారావు,డి పి వో ఇమ్మడి సతీష్ బాబు,ఉపాధ్యక్షులు చుండూరు నాగ మల్లేశ్వర రావు,గుడు గుంట్ల సాయి పాల్గొన్నారు.

## వైద్యో నారాయణ హరి అంటే వైద్యులు దేవునితో సమానం అని అర్థం: ఎమ్మెల్యే

**మల్కాజిగిరి జూలై 1 (సాక్ష్యం న్యూస్)** మల్కాజ్గిరి ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్స్ డే సందర్భంగా లయన్ దొంతి శ్రీనివాస్ ఏర్పాటుచేసిన డాక్టర్లకు సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరై కేక్ కట్ చేసి డాక్టర్లను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్స్ డే సందర్భంగా లైన్స్ క్లబ్ వారు ఏర్పాటు చేయడం ఎంతో అభినందనియమని అన్నారు. మల్కాజ్గిరి ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసి డాక్టర్లన్నీ అందరిని సన్మానించుకోవడం వారి సేవలను వినియోగించుకోవడం శుభ పరిణామామని, ఈ సందర్భంగా డాక్టర్లు అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపర్డెంట్ రాజు, డాక్టర్ సునీత, డాక్టర్ సంగీత్, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సభ్యులు లయన్ గంప నాగేశ్వరరావు, లయన్ దొంతి శ్రీనివాస్, లయన్ లింగారెడ్డి, లయన్ మనోహర్ రెడ్డి, లయన్ రవీందర్ నాథ్ గుప్తా, లయన్ కమలాకర్, లయన్ సాంబశివరావు , మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బద్దం పరశురాం రెడ్డి, జేఏసీ వెంకన్న, జీకే హనుమంతరావు, అమినుద్దీన్, చిన్న యాదవ్, రాము యాదవ్, హేమంత్ పటేల్, ఉపేందర్, సురేష్, మల్లేష్ యాదవ్, నవీన్ యాదవ్, సర్వీస్ యాదవ్, శ్రీనివాస్, వెంకటేష్, వాసు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సన్ రైజ్ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్



**అల్వాల్ సర్కిల్ జులై 1 (సాక్ష్యం న్యూస్)** మల్కాజ్గిరి నియోజకవర్గం పరిధిలోని వెంకటాపురం డివిజన్ సన్ రైజ్ కాలనీలో మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల అనుసారం కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు కాలనీలోగల పార్కు స్థలం చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించాలని కార్పొరేటర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ పార్కు స్థలానికి కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ఎన్.ఓ.సి. ఇవ్వాలని అల్వాల్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీనివాస్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కాలనీవాసులు ప్రదీప్, పూర్ణచందర్ రెడ్డి, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, విజయ్ శేఖర్, మోసిన్ తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీ గణేష్



**కంటోన్మెంట్ జులై 1 (సాక్ష్యం న్యూస్)** కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలోని వార్డు 3 అన్ననగర్ లోని రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయంలో గౌడ సంఘం అధ్వర్యంలో నిర్వహించిన అమ్మవారి కళ్యాణం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీగణేష్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎంతో మహిమ కలిగిన రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయాన్ని దర్శించుకోవడం అమ్మవారి కళ్యాణంలో పాల్గొనడం తన అదృష్టం అని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శ్రీ గణేష్ ప్రారంభించి భక్తులకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు కుమారస్వామి గౌడ్, శ్రీశైలం గౌడ్, రాజు గౌడ్, రవికుమార్ గౌడ్, రామచందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేష్, రాజేష్ యాదవ్, మురళి, నాగరాజు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే, కార్పొరేటర్



**అల్వాల్ జులై 1 (సాక్ష్యం న్యూస్)** మల్కాజ్గిరి నియోజకవర్గం పరిధిలోని అల్వాల్ డివిజన్ లోని వాటర్ ట్యాంక్, జై జై నగర్ కాలనీలో గల రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో జరిగిన కళ్యాణ మహోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. కార్యక్రమంలో గిరి, పులి, ప్రశాంత్, యాదగిరి, లడ్డు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

## విద్యార్థులకు హాస్టల్ జీవితం మర్చిపోలేనిదని కలెక్టర్

- విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యత ఆధునిక సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలతోనే సాధ్యం
- వసతి గృహాలు పరిశుభ్రంగా ఉండాలి
- విద్యార్థుల సామర్థ్యాలు పరీక్షించిన కలెక్టర్

**మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్) 1 జులై** టేక్మాల్ మండలం కేంద్రంలో షెడ్యూల్ కులాల, బీసీ బాలుర వసతి గృహాలను పరిశీలించిన కలెక్టర్ మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మంగళవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా టేక్మాల్ మండలం షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ వసతిగృహాన్ని , బీసీ బాలుర వసతి గృహాన్ని కలెక్టర్ పరిశీలించారు. వంటగది, మరుగుదొడ్లను, విద్యార్థులు నిద్రించే రూమ్లను , పరిశీలించిన అనంతరర్టోర్ రూమ్ను తనిఖీ చేసి కోడి గుడ్ల బరువు ను పరిశీలించారు. అదేవిధంగా పల్లీల నాణ్యత, ఆయిల్ ప్యాకెట్ తయారి తేదీలను పరిశీలిస్తూ, వస్తువులను దిగుమతి చేసుకున్నప్పుడు పరిశీలించి తీసుకోవాలని తెలియజెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూముందుగా విద్యార్థులు తృప్తిగా భోజనం చేయాలంటే మెనూ పగడ్బందీగా అమలు చేయాలన్నారు .విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలని ప్రభుత్వం నాణ్యమైన భోజనానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు ఆరోగ్యవంతంగా ఉన్నప్పుడే చదువుపై మరింత శ్రద్ధ పెరుగుతుంది. చెప్పారు. విద్యార్థులతో మాట్లాడే మెనూపై వారి ఇష్ట ఇష్టాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సామర్థ్యాలు పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారుఅనంతరం బీసీ సంక్షేమ శాఖ గృహాన్ని పరిశీలించారు. తాసిల్దార్ కార్యాలయంలో భూభారతి రెవిన్యూ సదస్సులు నిర్వహించి తీసుకున్న దరఖాస్తుల ఆన్లైన్ మాడ్యూల్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు



# బిటి 3 పత్తి విత్తనాలను నియంత్రించాలి

### సిపిఐ మరిపెడ మండలం కార్యదర్శి మారగాని బాలకృష్ణ



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 1 (సాక్ష్యం న్యూస్)** మరిపెడ మండలంలోని రబీ సీజన్ వ్యవసాయ పనులు ప్రారంభమైన వేల మరిపెడ మండలంలోని అమాయకులైన రైతులను ఆసరాగా చేసుకుని బీటీ3పత్తి విత్తనాలను విచ్చలవిడిగా మరిపెడ మండలంలోని వివిధ గ్రామాల్లో విక్రయిస్తున్నారు అదేవిధంగా మరిపెడ మండలంలోని అనుమతి లేని ఫెర్టిలైజర్స్ అనుమతులు ఉండి రెన్యువల్ చేయని చేయని ఫెర్టిలైజర్స్ షాపులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ నిషేధించినటువంటి క్రిమి సహారక రసానిక ఎరువులను అన్ని ఫెర్టిలైజర్ షాపులు నిల్వలు లేకుండా చూడాలని రైతులకు ఎమ్మార్పీ ధరలకు ఎరువుల బస్తాలు క్రిమి సారక మందులను అందించాలని వారు డిమాండ్లతో కూడిన వినపత్రాన్ని మరిపెడ ఏవో కి సిపిఐ మరిపెడ మండలం తరపున కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు, ఎండి అబ్దుల్ రషీద్, యాకన్న, సత్యం, రాజేష్ ,తదితరులు పాల్గొన్నారు.

### తార్నాక ఆత్మీయ మహిళా

# మండలిలో ఘనంగా గోరింటాకు వేడుక



**సికింద్రాబాద్, సాక్ష్యం జూలై 1..** ఆత్మీయ మహిళా మండలిలో గోరింటాకు ఫంక్షన్ జరిగింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని ఆడుకొని పాటలు పాడుకొని సరదాగా గడిపారు. ప్రతీ సంవత్సరాల 45 సంవత్సరాల నుంచి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్,ఆత్మీయ సంస్థ ప్రెసిడెంట్ డా. లక్క రాజు నిర్మల తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ డ్రాయింగ్ వెంకట్ మహిళలు పెద్దయెత్తున పాల్గొన్నారు.

### శ్రీ చైతన్య స్కూల్ నాచారంలో

# ఘనంగా పర్యావరణ దినోత్సవ వేడుక




**సికింద్రాబాద్, సాక్ష్యం జూలై 1...** విద్యార్థులు పర్యావరణపై అవగాహన పెంచుకోవడం ముఖ్యమని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ చంద్రకాంత్ రెడ్డి. పర్యావరణాన్ని రక్షించుకోవడంలో మానవుల పాత్ర చాలా ప్రముఖమైదన్నారు. విద్యార్థి దశ నుంచే పర్యావరణంపై పిల్లలకు స్కూలు నుండే బోధించాలని సూచించారు. శ్రీ చైతన్య స్కూల్ సీబీఎస్ఇ నాచారం లో మంగళవారం పర్యావరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా హాజరైన రేంజ్ ఆఫీసర్ చంద్రకాంత్ రెడ్డి, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ఎం. అనిత ప్రసంగించారు. నారాయణగూడ జోన్ ఏజీఎం మహమ్మద్ నూర్ అలీ మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షించుకోపోతే మానవ మనుగడే ప్రశ్నార్థకంగా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి పర్యావరణాన్ని రక్షించాలని విద్యార్థులను వారి తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ రీజినల్ ఇంచార్జ్ మల్లికార్జున నాయుడు, ప్రిన్సిపల్స్ మౌనిక, శరణ్ జ్యోతి, కోఆర్డినేటర్స్ రవి , పుల్లారావు, అకడమిక్ డీన్ రాజేంద్ర ప్రసాద్, ప్రోగ్రామ్ ఇన్చార్జెస్, దుర్గా రావు, జ్ఞానేశ్వర్ రెడ్డి, మోహన్, త్రివేణి,సరస్వతి మరియు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### నెల్లికల్ ఎత్తిపోతల పథకం

# పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలి

### - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





**నల్గొండ జులై 01( సాక్ష్యం న్యూస్):** వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని నెల్లికల్ ఎత్తిపోతల పథకం పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రాజక్ట్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా, తిరుమలగిరి సాగర్ మండలం, నెల్లికల్ లో నిర్మిస్తున్న నెల్లికల్ ఎత్తిపోతల పథకం పంపు హౌస్, పైప్ లైన్ నిర్మాణ పనులను తనిఖీ చేశారు. వర్షం వల్ల పనులు ఆగిపోకుండా ముందే పూర్తి చేసే విధంగా ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు, ప్రాజెక్టు ఏజెన్సీ చర్యలు తీసుకోవాలని, అదే సమయంలో కార్మికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని పనులు పూర్తి చేయాలని కలెక్టర్ చెప్పారు. ప్రెషర్ మెయిన్ కు సంబంధించి భూసేకరణ అవార్డు పాస్ చేయడమే కాకుండా, చెల్లింపులు సైతం చేయడం జరుగుతున్నదని, ఈ పని సైతం త్వరగా పూర్తి చేయాలన్నారు .గ్రావిటీ మెయిన్ కు సంబంధించి సర్వేను వేగవంతం చేయాలన్నారు. కాగా నాగార్జునసాగర్ ప్రాజెక్టు జలాల ఆధారంగా తిరుమలగిరి సాగర్ మండలం లోని గ్రామాలు, మరికొన్ని గ్రామాలు కలిపి మొత్తం 11 గ్రామాలలో ని 24624 ఎకరాలకు సాగునీరు అందించేందుకు ఉద్దేశించి చేపట్టిన నెల్లికల్ ఎత్తిపోతల పథకం పనులు శరవేగంగా నడుస్తున్నాయి. ఈ పనుల్లో భాగంగా పంప్ హౌస్, పైపులైన్ పనులు కొనసాగుతున్నాయి. గ్రావిటీ మెయిన్ సర్వే పనులు నడుస్తుండగా, ప్రెస్సర్ మెయిన్ కు సంబంధించి భూసేకరణ పూర్తయింది. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ప్రాజెక్టు డిప్యూటీ ఇంజనీర్ సీతారాం, అసిస్టెంట్ ఇంజనీరు రవి, పెద్దఊర తహసిల్దార్ శ్రీనివాస్, ఏజెన్సీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



### ఎంపీ రఘునందన్ రావును

# పరామర్శించిన రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు



**సికింద్రాబాద్, సాక్ష్యం జూలై 1...** సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మెదక్ పార్లమెంటు సభ్యుడు రఘునందన్ రావును మంగళవారం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్ రావు, మొండ డివిజన్ కార్పొరేటర్ కొంత దీపిక తదితరులు పరామర్శించారు.

# డాక్టర్స్ సేవలు మరువలేనివి

### డాక్టర్ ప్రేమ్ కుమార్

- రోగుల పట్ల డాక్టర్లు చేసే సేవా ఎంతో విలువైనవి
- సొంత కుటుంబ సభ్యులు చెయ్యలేని సేవ డాక్టర్స్ చేస్తారు





**అలంపూర్ డివిజన్ సాక్ష్యం జూలై 1..** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం యాక్తపురం గ్రామం నివాసి సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్,డాక్టర్స్ డే సందర్భంగా మాట్లాడుతూ,ఇటిక్యాల పీహెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి.రాధిక ను మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే.శాలువ తొ సన్మానించారు.రోగుల ప్రాణాలు కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తూ రోగులకు మానసిక ధైర్యం నింపుతూ వారి ఆరోగ్య పై డాక్టర్లు చూపుతున్న శ్రద్ధ ఎంతో అభినందనీయం అని డాక్టర్లు వారి సేవ మరిచిపోలేనివని.అలాగే రోగులు.వారి తరుపున హాస్పిటల్ వచ్చే బంధువులు డాక్టర్స్ కి సహకరించి డాక్టర్స్ నుండి మెరుగైన వైద్యం చేయించుకోవాలని. డాక్టర్స్ పట్ల దురుసుగా ప్రవర్తించడం తగదని.మనకు సేవ చేసే డాక్టర్స్ ను ప్రేమతో అభిమానించాలని నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ మాట్లాడడం జరిగింది.

### పోలీస్‌ల అనుమతి లేకుండా

# సభలు ర్యాలీలు నిర్వహించరాదు

### జిల్లాలో ఈనెల 30 వరకు పోలీస్ యాక్ట్ అమలు




**మహబూబ్ నగర్ బ్యూరో సాక్ష్యం జూలై 1..** పోలీస్ ల అనుమతి లేకుండా సభలు ర్యాలీలు నిర్వహించరాదని జిల్లాలో శాంతి భద్రతల దృష్ట్యా ప్రశాంతతను పెంపొందించేందుకు 01-07-2025 నుండి 31-07-2025 వరకు జిల్లా అంతటా పోలీస్ ఆక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డి.జానకి ఒక ప్రకటనలో తెలిపారు.పోలీస్ ఆక్ట్ 1861 అమలులో ఉన్నందున జిల్లాలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి లేదా పోలీస్ ఉన్నత అధికారుల నుంచి అనుమతి లేకుండా ఎటువంటి పబ్లిక్ మీటింగులు ఊరేగింపులు ధర్నాలు జరుపరాదు.నిషేదిత ఆయుధములు అయిన కత్తులు చాకులు కర్రలు జెండా కర్రలు. దోడ్డుకర్రలు తుపాకులు ప్రేలుడు పదార్థములు నేరమునకు పురిగొల్పే ఎటువంటి ఆయుధములను వాడరాదు. ప్రజలకు ఇబ్బంది చిరాకు కలిగించేందుకు దారితీసే పబ్లిక్ మీటింగ్ లను జనసమూహం ప్రోగు అవుట వంటివి నిషేధం. రాళ్ళను జమ చేయుట వంటివి నిషేధం. లౌడ్ స్పీకర్ లు డీజే లు వంటివి ఈ సమయంలో నియమా నిబంధనలు ఎవరైనా ఉల్లంఘిస్తే పోలీస్ ఆక్ట్ 1861 కింద శిక్షార్హులు అవుతారని ఆమె తెలిపారు.

### వనపర్తి జిల్లా ఔట్సోర్సింగ్

# ఉద్యోగుల నూతన కమిటీ ఎన్నిక

**వనపర్తి టౌన్, సాక్ష్యం జూలై 1.** వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో జిల్లాలో వివిధ శాఖలలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఉద్యోగులకు సంబంధించిన పలు అంశాలపై కార్యాచరణ గురించి ఈ సమావేశంలో చర్చించుకున్నారు. అలాగే నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. కమిటీ జిల్లా అధ్యక్షులుగా పి భరత్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా జి.వినోద్ సాగర్, ఉపాధ్యక్షులుగా భాస్కర్, పవన్ కళ్యాణ్, వెంకటేష్, కోశాధికారిగా నరసింహ, రామకృష్ణ, సహాయ కార్యదర్శిలుగా వీ.రవి సాగర్, మహేష్, ప్రతాప్, కమిటీ మెంబర్లుగా గోవిందు, లక్ష్మి, సంతోష్, నాగరాజు, సత్యమ్మ, సరోజ, తదితరులు నూతన కమిటీగా ఎన్నిక కావడం జరిగింది. నూతన కమిటీకి పలు సంఘాల ఉద్యోగాలు శుభాకాంక్షలు తెలియజేశారు.

# మద్దూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి ఆటంకాలు చేయవద్దు

- ముఖ్యమంత్రి చొరవతో మద్దూరు మండలం అభివృద్ధి
- సీఎం చొరవతో మద్దూర్ నూతన మున్సిపాలిటీకి 150 కోట్లు
- మన ప్రాంత అభివృద్ధి కోసం ప్రతిపక్ష పార్టీలు సహకరించాలి:దకాంగ్రెస్ నాయకులు






**నారాయణపేట జిల్లా ప్రతినిది సాక్ష్యం జూలై 1..** నారాయణపేట జిల్లా మద్దూరు మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలోనీ రేనివట్ల నందు 20 కోట్లతో నూతనంగా రోడ్డు ఏర్పాటు చేయబడుతుంది.ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు అశోక్ గౌడ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పట్టణ అభివృద్ధిలో భాగంగా రేనివాట్ల లో రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఇండ్లను తొలగించవలసి వస్తుంది అన్నారు.ఇల్లు కోల్పోయిన వారికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఇందిరమ్మ ఇల్లు నిర్మించడం అలాగే ఆర్థికపరంగా ఆదుకోవడం జరుగుతుందని అన్నారు. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధిలో భాగంగా కొంత నష్టపోవాల్సి వస్తుందని దీని ఆసరా చేసుకొని ప్రతిపక్ష పార్టీల నాయకులు తమ రాజకీయం మనుగడ కోసం అల్లర్లు సృష్టించడం సమంజసం కాదని సూచించారు. కొడంగల్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న రేవంత్ రెడ్డి సీఎం కావడం మన అదృష్టమని ఇందులో భాగంగా మన ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవాలని దీనికి విరుపాక్షాల పార్టీ నేతలు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు యాసిన్, పాపిరెడ్డి, మహీమూద్, ప్రభాకర్ రెడ్డి, సాయిలు, బాబు, చంద్రప్ప, రాజు, ఓంకార్, లాలప్ప, కనకప్ప, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# తహశీల్దార్లతో జిల్లా కలెక్టర్ సమీక్ష





**నారాయణపేట జిల్లా ప్రతినిది సాక్ష్యం జూలై 1..** నారాయణపేట జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వీసీ హాల్ లో మంగళవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్లతో వరదల ప్రవాహం, భూ భారతి పెండింగ్ దరఖాస్తులు,నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం భూసేకరణ, కొత్త రేషన్ కార్డుల జారీ పై సమీక్ష జరిపారు. ప్రస్తుతం సీజన్ లో వరదల ప్రవాహ సమాచారంపై అధికారులు అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.వరద నివారణ పై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కృష్ణా నదీ తీర ప్రాంతాల్లో ముందస్తుగా చేపట్టాల్సిన చర్యల గురించి మక్తల్,మాగనూరు, కృష్ణా మండలాల తహసీల్దార్ల కు తగు సలహాలు,సూచనలు ఇచ్చారు.జిల్లాలోని నదుల ప్రవాహం మొదటి దశ ఎంత, ప్రమాద స్థాయి ఎంత అనే పూర్తి వివరాలను ఆయా మండలాల తహసీల్దార్లను అడిగి తెలుసుకున్నారు. భూ భారతి పెండింగ్ దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం మూడో దశ భూ సేకరణ పనులు ఎంత వరకు వచ్చాయని, ఇంకా ఎన్ని ఎకరాల భూ సేకరణ చేపట్టాల్సి ఉందని అడిగారు. అధికారులు సమన్వయంతో భూ సేకరణ ను పూర్తి చేయాలన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులందరికీ కార్డులు వచ్చేలా చూడాలని తహసీల్దార్లకు ఆమె సూచించారు. ఈ సమీక్షలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, ఆర్డీవో రామచందర్ నాయక్, అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

# అశ్రునయనాల మధ్య వెంకటరెడ్డికు కన్నీటి వీడ్కోలు



**జడ్చర్ల సాక్ష్యం జూలై 1..** జడ్చర్ల నియోజకవర్గంలోని మిడ్జిల్ తాజా మాజీ సర్పంచ్ రాధిక భర్త బిఆర్ఎస్ నేత మన్నెం వెంకట్ రెడ్డి 47 హఠంమరణన్నీ తట్టుకోలేక మిడ్జిల్ గ్రామం గ్రామమే ఏడ్చింది ఏ పండుగ వచ్చినా పబ్బం వచ్చిన ఆపద వచ్చినా ప్రతి విషయంలో ముందుండి అందరికీ అండగా నిలబడే వెంకట్ రెడ్డి లేడనే విషయాన్ని జీర్ణించుకోలేక శోకసంద్రంలో మునిగిపోయింది మిడ్జిల్ గ్రామం అశ్రునయనాల మధ్య వెంకట్ రెడ్డి అంత్యక్రియలు నిర్వహించారు. మాజీ మంత్రి లక్ష్మారెడ్డి వివిధ పార్టీల నాయకులు వెంకట్ రెడ్డి భౌతిక కాయాన్ని నివాళులర్పి కుటుంబ సభ్యులను ఓదార్చారు. గ్రామ ప్రజలతో పాటు ఉమ్మడి మండలం, జడ్చర్ల నుండి భారీ ఎత్తున తరలివచ్చి వెంకట్ రెడ్డి అంత్యక్రియలో పాల్గొన్నారు కడచూపు చూసి వెంకట్ రెడ్డి కు కన్నీటితో వీడ్కోలు పలికారు గ్రామంలో ఏ పండుగ వచ్చినా ముందుండి అన్ని తానై నిర్వహించేవాడని అతి ముఖ్యంగా మొహరం పండుగ అంటేనే వెంకట్ రెడ్డి అనే విధంగా నిర్వహించేవాడని తన భార్య సర్పంచ్ గా ఉన్నప్పటికీ అన్నీ తానై గ్రామ అభివృద్ధిలో తనదైన ముద్ర వేశాడని అందరితో కలివిడిగా ఉంటూ చేరగని చిరునవ్వుతో ఆత్మీయంగా పలకరిస్తూ ఉండే వెంకట్ రెడ్డి ఒక్కసారిగా అనారోగ్యానికి గురై హఠాన్మరణం పొందడం జీర్ణించుకోలేక పోతున్నామని గ్రామ ప్రజలు పార్టీ నేతలు తెలిపారు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.







# టి20 పవర్ ప్లేలో సరికొత్త రూల్స్

## బౌలర్లకు అనుకూలంగా కొత్త నిబంధనలు

ప్రస్తుతం క్రికెట్‌లో టి20 ఫార్మాట్ హవా నడుస్తుంది. ఐపీఎల్ రాకతో టి20లకు మరింత క్రేజ్ పెరిగిపోయింది. ఫ్యాన్స్ కూడా టి20లను చూసేందుకు ఎక్కువగా ఆసక్తిని ప్రదర్శిస్తున్నారు. ఫ్యూచర్‌లో టెస్టు ఫార్మాట్, టి20లకు మాత్రమే ఆదరణ ఉండే అవకాశం ఉంది. వన్డేలు కనుమరుగవ్వడం ఖాయం. ఇక టి20ల్లో జూలై నుంచి కొత్త రూల్స్ రానున్నాయి. ఇందుకు సంబంధించి ఐసీసీ కీలక ప్రకటన చేసింది. టి20ల్లో జూలై నుంచి కొత్త నిబంధనలు అమల్లోకి రానున్నాయి. ఇందులో పవర్ ప్లేకు సంబంధించిన రూల్స్ అందరినీ ఆశ్చర్యపరిచే అవకాశం ఉంది. బౌలర్లకు అనుకూలంగా ఐసీసీ రూల్స్ ఉన్నాయి. టి20 ఫార్మాట్‌లో పవర్ ప్లే 6 ఓవర్ల పాటు ఉంటుంది. అంటే మొదటి ఆరు ఓవర్లలో 30 గజాల సర్కిల్‌లోనే 9 మంది ప్లేయర్లు ఉండాల్సి ఉంటుంది. ఆ సర్కిల్ బయట కేవలం ఇద్దరు మాత్రమే ఉంటారు. పవర్ ప్లే ముగిసిన తర్వాత 30 గజాల సర్కిల్ బయట 5గురు ప్లేయర్లు ఉంటారు. ఇక వర్షంతో మ్యాచ్ కుదించినపుడు పవర్ ప్లేలో మార్పులు ఉంటాయి. అయితే ఇంతకుముందు ఓవర్ల ప్రకారం కుదించిన పవర్ ప్లే ఉండేది. అయితే ఇకపై అది బంతుల లెక్కన ఉండనుంది. ఉదాహరణకు వర్షం కారణంగా మ్యాచ్ ఇన్నింగ్స్‌కు ఐదు ఓవర్ల పాటు కుదించాల్సి వస్తే.. అప్పుడు పవర్ ప్లే 1.3 ఓవర్లు ఉంటుంది. అంటే 9 బంతులుగతంలోనూ ఇది ఉండేది. అయితే 1.3 ఓవర్లను 2 ఓవర్లకు మార్చేవారు. అయితే ఈసారి కచ్చితత్వం ఉండాలనే ఉద్దేశంతో బంతుల లెక్కన పవర్ ప్లే ఉండనుంది. 5 ఓవర్లకు 1.3 బంతులు పవర్ ప్లే ఉంటుంది. 6 ఓవర్ల ఇన్నింగ్స్‌కు 1.5 ఓవర్లు.. అంటే 11 బంతులు పవర్ ప్లే ఉంటుంది. 7 ఓవర్లకు 2.1 ఓవర్లు.. 8 ఓవర్లకు 2.2 ఓవర్లు.. 9 ఓవర్లకు 2.4 ఓవర్లు.. 10 ఓవర్లకు 3 ఓవర్లు.. 11 ఓవర్లకు 3.2 ఓవర్లు.. 12 ఓవర్లకు 3.4 ఓవర్లు.. 13 ఓవర్లకు 3.5 ఓవర్లు.. 14 ఓవర్లకు 4.1 ఓవర్లు.. 15 ఓవర్లకు 4.3 ఓవర్లు.. 16 ఓవర్లకు 4.5 ఓవర్లు.. 17 ఓవర్లకు 5.1 ఓవర్లు.. 18 ఓవర్లకు 5.2 ఓవర్లు.. 19 ఓవర్లకు 5.4 ఓవర్ల చొప్పున పవర్ ప్లే ఉండనుంది. ఇక వైడ్స్ విషయంలోనూ రూల్స్ మారనున్నాయి. వన్డే, టి20ల్లో బంతి లెగ్ సైడ్ వెళితే చాలు వైడ్ గా ప్రకటిస్తారు. షాట్ ఆడే సమయంలో బ్యాటర్ పక్కకు జరిగినా దానిని పెద్దగా ప్రకటించుకోరు. ఈ క్రమంలో వైడ్ విషయంలో బౌలర్లకు అన్యాయం జరుగుతూ వస్తోంది. ఇకపై బంతిని విడుదల చేసే సమయంలో బ్యాటర్ కాలు ఎక్కడ ఉందనే దానిని బట్టి నిర్ణయం తీసుకుంటారు. ఐపీఎల్‌లో ఇప్పటికే ఈ తరహా రూల్ అమలులో ఉంది. తాజాగా దానినే ఐసీసీ అంతర్జాతీయ క్రికెట్‌లో కూడా ఉపయోగించనుంది. ఇక కన్‌కషన్ సబ్‌స్టిట్యూట్ విషయంలోనూ మార్పు ఉండనుంది. గతంలోలాగా ఎవర్ని పడితే వారిని కంకషన్ సబ్ స్టిటూట్‌గా చేసే అవకాశం లేదు. ముందే పేర్లను ఇవ్వాల్సి ఉంటుంది. ఇంపాక్ట్ ప్లేయర్ విషయంలో ఎలా అయితే పేర్లు ఇస్తారో.. కంకషన్ సబ్ స్టిట్యూట్‌కు కూడా ఇవ్వాల్సి ఉంది. ఆటలో ప్లేయింగ్ ఎలెవెన్‌లో ఉన్న ప్లేయర్లలో ఎవరికైనా తలకు గాయమై ఆడలేని స్థితిలో ఉంటే అప్పుడు కంకషన్ సబ్ స్టిట్యూట్ నుంచి రీప్లేస్ చేస్తారు.

### 58 ఏళ్లుగా ఎడ్జ్‌బాస్టన్ లో గెలవని టీమిండియా

ఇక్కడ ఇప్పటి వరకు 8 టెస్ట్‌లు ఆడిన టీమిండియా.. ఒక్క మ్యాచ్ కూడా గెలవలేదు. ఏడు మ్యాచ్‌ల్లో ఓడిన టీమిండియా ఒకే ఒక్క మ్యాచ్ డ్రా చేసుకుంది. అది కూడా 39 ఏళ్ల క్రితం(1986) డ్రా చేసుకుంది. 1967 నుంచి ఈ మైదానంలో టెస్ట్ మ్యాచ్‌లు ఆడుతున్న టీమిండియా ఒక్క విజయం సాధించలేదు. 2022లో చివరిసారిగా ఇక్కడ జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియా 7 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ 378 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేధించింది. ఈ వేదికపై విరాట్ కోహ్లీ , రిషభ్ పంత్‌కు మెరుగైన రికార్డ్ ఉంది. ఎడ్జ్‌బాస్టన్ పిచ్ సాంప్రదాయకంగా పేస్ బౌలర్లకు అనుకూలంగా ఉంటుంది. ముఖ్యంగా తొలి రెండు రోజులు పేస్‌కు సహకరిస్తోంది. వాతావరణం చల్లగా ఉండి, పిచ్‌పై పచ్చ గడ్డి ఉంటే బంతి స్వింగ్ అవుతోంది. మ్యాచ్ సాగుతున్నా కొద్ది పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా మారుతోంది. ఆట ఆఖరి రోజుకు చేరితే పిచ్‌పై పగుళ్లు ఏర్పడి స్పిన్‌కు అనుకూలిస్తోంది. ఇక్క టాస్ గెలిచిన జట్టు బౌలింగ్ ఎంచుకోవడానికి మొగ్గు చూపుతోంది. పిచ్ కండిషన్స్ నేపథ్యంలో రెండో టెస్ట్‌లో బుమ్రా ఆడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.



## నేడు భారత్ ఇంగ్లండ్ జట్ల మధ్య

# రెండో టెస్టు

### ఎడ్జ్ బాస్టన్ వేదికగా జరగనున్న మ్యాచ్

### నెట్స్ లో తీవ్రంగా శ్రమిస్తున్న ఇరు జట్ల ఆటగాళ్ళు

భారత్ ఇంగ్లండ్ జట్ల మధ్య రెండో టెస్టు బుధవారం (జూలై 2న) ఆరంభం కానుంది. ఎడ్జ్ బాస్టన్ వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. ఇరు జట్లు కూడా ఈ మ్యాచ్ లో విజయం సాధించాలనే పట్టుదల మీద నెట్స్ తీవ్రంగా శ్రమిస్తున్నాయి. తొలి టెస్టులో విఫలం అయిన శార్దుల్ ఠాకూర్, సాయి సుదర్శన్‌లను పక్కన పెట్టాలనే యోచనలో టీమిండియా మేనేజ్ మెంట్ ఉన్నట్లు తెలుస్తుంది. తొలి టెస్టులో శార్దుల్ ఠాకూర్ రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ కలిపి కేవలం 4 పరుగులు చేశాడు. రెండు వికెట్లు మాత్రమే తీశాడు. ఇక సాయి సుదర్శన్ విషయానికి వస్తే తొలి ఇన్నింగ్స్‌లో డకౌట్ అయ్యాడు. రెండో ఇన్నింగ్స్ లో 30 పరుగులు చేసి ఫర్వాలేదనిపించాడు.

అయితే జట్టు ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని వీరిద్దరిని పక్కన పెట్టాలనే ఉద్దేశంలో టీమిండియా ఉంది. వీరిద్దరి స్థానాల్లో నితీశ్ కుమార్ రెడ్డి, కుల్దీప్ యాదవ్‌లు తుది జట్టులో వచ్చే అవకాశం ఉంది. ఇక తొలి టెస్టు మాదిరే రెండో టెస్టులోనూ బరిలోకి దిగే ప్లేయింగ్ ఎలెవెన్‌ను 48 గంటల ముందుగానే ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచింది. టీమిండియా ఇప్పటి వరకు తుది జట్టును ఒక్కసారి కూడా ముందుగా ప్రకటించలేదు. కానీ, ఇంగ్లండ్ అలా కాదు.. ముందే ప్రకటించింది. ఇక రెండో టెస్టులో జోఫ్రా ఆర్చర్‌కు తుది జట్టులో చోటు కల్పించలేదు. తొలి టెస్టులో బరిలోకి దిగిన జట్టుతోనే బరిలోకి దిగనుంది. తొలి టెస్టులో నెగ్గిన ఇంగ్లండ్ ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో ఆధిక్యంలో కొనసాగుతుంది. ఈ



క్రమంలో రెండో టెస్టులో ఓడినా వారికి పెద్దగా నష్టం జరగదు. దాంతోనే ఇంగ్లండ్ జోఫ్రా ఆర్చర్‌ను పక్కన పెట్టి ఉండొచ్చు. విన్నింగ్ టీమ్‌ను ఎందుకు మార్చడం అనే ఉద్దేశంలో కూడా ఇంగ్లండ్ మేనేజ్ మెంట్ ఉండొచ్చు. ఇక తొలి టెస్టులో ఇంగ్లండ్ తరపున ఒలీ పోప్, బెన్ డకెట్‌లు సెంచరీలు బాదారు. క్రాలీ, బ్రూక్, రూట్, స్టోక్స్‌లు ఆకట్టుకున్నారు. ఇక బౌలింగ్ లో టంగ్, కార్స్, స్టోక్స్‌లు రాణించారు. ఈ క్రమంలో రెండో టెస్టులో కూడా ఇదే తరహా ప్రదర్శన ఇవ్వాలనే యోచనలో ఇంగ్లండ్ ఉన్నట్లు తెలుస్తుంది. ఇక పిచ్ విషయానికి వస్తే.. నాలుగో ఇన్నింగ్స్ కష్టంగా ఉంటుంది. టాస్ గెలిచిన జట్టు బ్యాటింగ్ ఎంచుకునే అవకాశం ఉంటుంది. ఇక్కడ నాలుగు ఇన్నింగ్స్‌ల సగటును చూస్తే.. తొలి ఇన్నింగ్స్‌లో 310 పరుగులు.. రెండో ఇన్నింగ్స్ లో 280 పరుగులు.. మూడో ఇన్నింగ్స్‌లో 230 నుంచి 250 పరుగులు.. నాలుగో ఇన్నింగ్స్‌లో 170 నుంచి 200 పరుగుల మధ్య ఉంది.

**ఇంగ్లండ్ తుది జట్టు :** జాక్ క్రాలీ, బెన్ డకెట్, ఒలీ పోప్, జో రూట్, బ్రూక్, బెన్ స్టోక్స్ (కెప్టెన్), జెమీ స్మిత్, క్రిస్ వోక్స్, కార్స్, టంగ్, బషీర్

**టీమిండియా తుది జట్టు (అంచనా) :** శుబ్ మన్ గిల్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, రిషభ్ పంత్, కరుణ్ నాయర్, రవీంద్ర జడేజా, నితీశ్ కుమార్ రెడ్డి, కుల్దీప్ యాదవ్, బుమ్రా/అర్ష్ దీప్ సింగ్, సిరాజ్, ప్రసిధ్ కృష్ణ



### యశ్ దయాల్‌పై కేసు నమోదు

క్రికెటర్ యశ్ దయాల్ తనను పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేసి, లైంగికంగా వేధించాడని ఒ మహిళ ఆరోపించింది. బాధితురాలు మాట్లాడుతూ, %=జడీ% స్టార్ బౌలర్ యశ్ దయాల్‌తో తాను 5 సంవత్సరాలు రిలేషన్‌లో ఉన్నానని, అయితే ఆ సమయంలో తను శారీరకంగా, మానసికంగా వేధించాడని మహిళ సంచలన ఆరోపణలు చేశారు. గత శనివారం తొలిసారిగా ఆరోపణలు రాగా, యశ్ దయాల్‌కు చాలా మంది మహిళలతో సంబంధాలు ఉన్నాయని ఆరోపణలు రావడం కలకలం రేపుతోంది. దైనిక్ భాస్కర్ ప్రకారం, యూపీలోని ఘజియాబాద్ కు చెందిన ఓ మహిళ చీఫ్ మినిస్టర్ ఆన్‌లైన్ గ్రీవెన్స్ పోర్టల్ ద్వారా క్రికెటర్ యశ్ దయాల్‌పై ఫిర్యాదు చేశారు. అతడికి పలువురు మహిళలతో సంబంధాలు ఉన్నాయని ఆమె ఆరోపించారు. ఫిర్యాదుపై స్పందించిన ఘజియాబాద్ పోలీసులు ఆమె వాంగ్మూలాన్ని నమోదు చేసిన తర్వాత ఆర్సీబీ పేసర్ యశ్ దయాల్‌కు నోటీసులు పంపారు. యశ్ దయాల్‌కు ఈ మహిళతో సోషల్ మీడియా ద్వారా పరిచయం కాగా, వారి మధ్య చాటింగ్ ప్రారంభమైందని ఇదే నివేదికలో పేర్కొన్నారు. ప్రయాగ్ రాజ్‌లో కలిసినట్లు తెలిపింది. ఈ మహిళ యశ్ దయాల్ కుటుంబంతో సైతం క్లోజ్‌గా ఉండేదని, వారి ఇంటికి కూడా వెళ్లానని చెబుతోంది. ఆమె గతంలో ఎడ్ టెక్ కంపెనీలో జాబ్ చేసింది. అయితే యశ్ దయాల్ తండ్రి మాత్రం ఆరోపణలు చేసిన మహిళను గుర్తించడానికి నిరాకరించారు. ఫిర్యాదు చేసిన మహిళ మాట్లాడుతూ, తాను ఫిబ్రవరి 2025లో %=జడీ% ఆటగాడి వివాహ వేడుకలో పాల్గొన్నానని తెలిపింది. అప్పుడే యష్ దయాల్ నిశ్చితార్థం గురించి చర్చ జరిగింది. తనతో రిలేషన్ లో ఉన్న సమయంలోనూ ఆటగాడు పలువురు మహిళలతో రిలేషన్‌లో ఉన్నాడని ఆమె చెప్పింది. ఏప్రిల్ 17న తనకు మరో మహిళ నుండి ఫోన్ వచ్చిందని, యశ్ దయాల్ తనతో రిలేషన్‌లో ఉన్నట్లు ప్రూఫ్స్ ఉన్నాయని పేర్కొంది. మరో ముగ్గురు మహిళలు కూడా క్రికెటర్‌పై ఇలాంటి ఆరోపణలు చేయడంతో హాట్ టాపిక్ అవుతోంది. దైనిక్ భాస్కర్ ప్రకారం, ఆ మహిళ మాట్లాడుతూ, "అధికారం, డబ్బు, పరపతి ద్వారా ఈ కేసును నీరు గార్చడానికి ప్రయత్నిస్తున్నారు. నాకు భారత న్యాయ వ్యవస్థపై పూర్తి నమ్మకం ఉంది. అతను నన్ను మోసం చేస్తున్నాడు. అతడి కుటుంబ సభ్యులు నాతో తప్పుగా ప్రవర్తించడంతో నేను చట్టాన్ని ఆశ్రయించాను" అని పేర్కొంది. ఐపీఎల్ ఫైనల్ సందర్భంగా ఆమె యశ్ దయాల్ కుటుంబంతో కలిసి నరేంద్ర మోడీ స్టేడియంలో కనిపించింది. ఆ ఫైనల్లో గుజరాత్ టైటాన్స్ విజయం సాధించింది. ఆ తర్వాత ఆ జంట జూన్‌లో యశ్ దయాల్ సోదరి, స్నేహితుడితో కలిసి ఊటీకి వెళ్లి వెస్టన్ వ్యాలీ రిసార్ట్‌లో స్టే చేశారు. ఆ ట్రిప్ లో తీసుకున్న ఫోటోలను సైతం ఇద్దరూ తమ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. యశ్ దయాల్ దేశవాలీ క్రికెట్‌లో ఉత్తరప్రదేశ్‌కు, ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ప్రస్తుతం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు.

అతడు ఎడమచేతి వాటం గల పేస్ బౌలర్.

## ఇంగ్లాండ్ జట్టులో ఊహించని మార్పులు!

ఆనవాయితీ ప్రకారం మ్యాచ్ కు రెండ్రోజుల ముందుగానే ఇంగ్లాండ్ తమ ప్లేయింగ్ లెవన్ ను ప్రకటించింది. తొలి టెస్టులో ఆడిన జట్టుతోనే బరిలోకి దిగుతోంది. అయితే ఇంగ్లాండ్ తాజా నిర్ణయం పలువురిని ఆశ్చర్య పరుస్తోంది. రెండోటెస్టు కోసం ప్రకటించిన స్క్వాడ్ లో ప్రీమియర్ పేసర్ జోఫ్రా ఆర్చర్ పేరును చేర్చడమే దీనికి కారణం. అయితే అందుబాటులో ఉన్న అతడిని రెండో టెస్టులో ఆడించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. తను పూర్తి ఫిట్ గా లేడా..? అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. నిజానికి తొలి టెస్టులో అంతగా అనుభవం లేని పేసర్లతో బరిలోకి దిగి, భారీగా పరుగులను ఇంగ్లాండ్ సమర్పించుకుంది. తొలి వికెట్ ను తొలి ఇన్నింగ్స్ లో తీయడంలో ఇంగ్లాండ్ పేసర్లు తడబడ్డారు. ఈక్రమంలో తొలి ఇన్నింగ్స్ లో 6 పరుగుల స్వల్ప ఆధిక్యాన్ని కూడా భారత్ కు కోల్పోయింది. బ్యాటర్ల పుణ్యామా అని 371 పరుగుల టార్గెట్ ను ఛేదించడంతో ఆ మ్యాచ్ ను ఇంగ్లాండ్ తన ఖాతాలో వేసుకుంది. ఇక రెండో టెస్టుకి ఆర్చర్ అందుబాటులోకి రావడంతో అతడిని కచ్చితంగా ఆడిస్తారని అంతా, అనుకున్నా, తాజాగా అతడిని బెంచ్ కే పరిమితం



చేశారు. గత కొంతకాలంగా ఆర్చర్ పలు గాయాలతో ఇబ్బంది పడుతున్నాడు. తొలుత మోచేతి గాయం, ఆ తర్వాత వెన్ను నొప్పితో చాలా కాలం క్రికెట్ కు దూరమయ్యాడు. చాలాకాలం కిందట అంటే 2021 ఫిబ్రవరిలో తను చివరి సారిగా టెస్టు ఆడాడు. దాదాపు నాలుగేళ్లుగా తను సుదీర్ఘ ఫార్మాట్ కు దూరంగా ఉంటున్నాడు. అయితే ఇటీవలే కాస్త ఫిట్ నెస్ సంతరించుకుని, కౌంటీల్లో సస్సెక్స్ తరపున ఆడాడు. అందులో ఫర్వాలేదనిపించాడు. మునుపటి వేగం, లైన్ అండ్ లెంగ్త్ తో ఆకట్టుకున్నాడు. దీంతో అతడిని రెండో టెస్టు స్క్వాడ్ లోకి కూడా తీసుకున్నారు. అయితే తుదిజట్టులో మాత్రం చోటు కల్పించలేదు. తొలి టెస్టులో నెగ్గిన జట్టుతోనే బరిలోకి దిగాలని ఇంగ్లాండ్ టీమ్ మేనేజ్మెంట్ భావిస్తుండటంతో ఎలాంటి మార్పులు లేని జట్టుతో ఇంగ్లీష్ జట్టు ఆడుతోందని తెలుస్తోంది. ఇక ఎడ్జ్ బాస్టన్ లో జరిగే ఈ రెండో టెస్టులో ఇరుజట్లు గెలుపే టార్గెట్ గా బరిలోకి దిగుతున్నాయి. 5 టెస్టుల ఈ సిరీస్ లో 1-0తో ఆధిక్యంలో ఉన్న ఇంగ్లాండ్ ఈ మ్యాచ్ లో గెలిచి, సిరీస్ లో మరింత పట్టు సాధించాలని చూస్తోంది. ఇక ఇండియా ఈ మ్యాచ్ లో నెగ్గి, సిరీస్ సమం చేయాలని భావిస్తోంది.

ఇండియాతో రెండోటెస్టుకు ఇంగ్లాండ్ జట్టు: బెన్ స్టోక్స్ (కెప్టెన్), బెన్ డకెట్, జాక్ క్రాలీ, ఒల్లీ పోప్, జో రూట్, హేరీ బ్రూక్, జేమీ స్మిత్ (వికెట్ కీపర్), క్రిస్ వోక్స్, జోష్ టంగ్, బైడెన్ కార్స్, షోయబ్ బషీర్.

## రెండో టెస్టులో ఆకాశ్ దీప్‌ను ఆడించండి

### టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్

ఇంగ్లండ్ పర్యటనను ఓటమితో ప్రారంభించిన టీమిండియా.. మరో ఆసక్తికరపోరుకు సిద్ధమైంది. ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో భాగంగా బుధవారం నుంచి బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగే రెండో టెస్ట్‌లో ఆతిథ్య ఇంగ్లండ్‌తో టీమిండియా తలపడనుంది. అయితే ఈ మ్యాచ్‌కు టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా దూరంగా ఉండనున్నాడు. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా ఈ సిరీస్‌లో బుమ్రా మూడు మ్యాచ్‌లే ఆడుతాడని టీమిండియా మేనేజ్‌మెంట్ ఇప్పటికే తెలియజేసింది. ఈ క్రమంలోనే తొలి టెస్ట్ ఆడిన బుమ్రా.. రెండో టెస్ట్‌కు దూరంగా ఉంటాడని వార్తలు వస్తున్నాయి. అతని స్థానంలో అర్ష్‌దీప్ సింగ్ బరిలోకి దిగుతాడనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

అయితే బుమ్రా దూరమైతే అతని స్థానంలో అర్ష్‌దీప్ సింగ్ బదులు.. మహమ్మద్ షమీ తరహా బౌలర్ అయిన ఆకాశ్ దీప్‌ను తీసుకోవాలని టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్




పఠాన్ సూచించాడు.

తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన ఇర్ఫాన్ పఠాన్.. పలు కీలక వ్యాఖ్యలు చేశాడు. 'ఒకవేళ బుమ్రా అందుబాటులో లేకపోతే.. అతని స్థానాన్ని ఎవరితో భర్తీ చేస్తారు? నెట్స్‌లో ఆకాశ్ దీప్‌ను చూస్తుంటే అతను రిథమ్‌లోకి వచ్చినట్లు అనిపిస్తుంది. ఆకాశ్ దీప్ బౌలింగ్ చూసినప్పుడల్లా నాకు షమీ గుర్తొస్తాడు. అతను షమీ తరహా బౌలర్. ఆకాశ్ దీప్ స్ట్రైట్ సీమ్ డెలివరీలు ఇంగ్లండ్ బ్యాటర్లను ఇబ్బంది పెడుతాయి. ముఖ్యంగా అతని లేట్ మూవ్‌మెంట్ బాల్స్ ఆడలేరు. ఇంగ్లండ్ బ్యాటర్లు దూకుడుగా ఆడాలనుకున్నప్పుడు ఆకాశ్ దీప్ మరింత ప్రమాదకరంగా మారుతాడు. జస్‌ప్రీత్ బుమ్రా ఆడకపోతే అతని స్థానంలో అర్ష్‌దీప్ సింగ్‌కు బదులు ఆకాశ్‌దీప్‌ను ఆడించాలి'అని ఇర్ఫాన్ పఠాన్ చెప్పుకొచ్చాడు. ఎడ్జ్‌బాస్టన్ పిచ్ రికార్డ్ కూడా పేస్‌కు అనుకూలంగా ఉండనుంది. తొలి మూడు రోజులు పేసర్లకు సహకరిస్తోంది. మ్యాచ్ సాగుతున్నా కొద్దీ పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా మారుతుంది. ఆఖరి రోజు పిచ్‌పై పగుళ్లు ఏర్పడితే స్పిన్‌కు సహకరిస్తోంది. భారత్ తుది జట్టులో మూడు మార్పులు చేసే అవకాశం ఉంది. పేస్ ఆల్‌రౌండర్ శార్దూల్ ఠాకూర్ స్థానంలో తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డిని ఆడించనుండగా.. జడేజా స్థానంలో వాషింగ్టన్ సుందర్ బరిలోకి దిగవచ్చు.

# మా ఎస్వీసీ బ్యానర్ లో "సంక్రాంతికి వస్తున్నాం" తర్వాత "తమ్ముడు" మరో సూపర్ హిట్ ఇవ్వబోతోంది

## మూవీ రిలీజ్ ట్రైలర్ లాంఛ్ వేడుకలో నిర్మాత దిల్ రాజు

## తమ్ముడు" సినిమాను థియేట్రికల్ ఎక్సిపీరియన్స్ కోసం డిజైన్ చేశాం – మూవీ రిలీజ్ ట్రైలర్ లాంఛ్ వేడుకలో దర్శకుడు శ్రీరామ్ వేణు

"సంక్రాంతికి వస్తున్నాం" బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో వస్తున్న మరో సూపర్ హిట్ మూవీ "తమ్ముడు". నితిన్ హీరోగా దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్రీరామ్ వేణు దర్శకత్వం వహిస్తున్నారు. లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. జూలై 4న "తమ్ముడు" సినిమా వరల్డ్ వైడ్ గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు "తమ్ముడు" సినిమా రిలీజ్ ట్రైలర్ ను హైదరాబాద్ లో ఘనంగా లాంఛ్ చేశారు. ఈ కార్యక్రమంలో

డీవోపీ కేవీ గుహన్ మాట్లాడుతూ – దిల్ రాజు గారి బ్యానర్ అంటే నాకు హోమ్ బ్యానర్ లాంటిది. "తమ్ముడు" సినిమాకు ముగ్గురు డీవోపీలం పనిచేశాం. అయితే మీరు సినిమా చూస్తున్నప్పుడు ఆ తేడా ఎక్కడా కనిపించదు. టెక్నీషియన్స్ గా మేమే కాదు ఆర్టిస్టులు కూడా ఈ మూవీ కోసం చాలా కష్టపడ్డారు. ఈ సినిమా నేను చూశాను. బ్లాక్ బస్టర్ హిట్ అవుతుంది. అన్నారు.

ఎడిటర్ ప్రవీణ్ పూడి మాట్లాడుతూ – దిల్ రాజు గారు, నితిన్ గారు, శ్రీరామ్ వేణు గారితో నేను గతంలో పనిచేశాను. శ్రీరామ్ వేణు గారితో నాకిది మూడో మూవీ. చాలా మంచి క్యారెక్టర్స్ డిజైన్ చేసుకుని వాటి ద్వారా నావెల్టీ ఉన్న మూవీని శ్రీరామ్ వేణు గారు రూపొందించారు. వకీల్ సాబ్ మూవీ చేస్తున్నప్పటి కంటే ఎక్కువ గంటలు డైరెక్టర్ గారితో నేను డిస్కషన్స్ చేశాం. నాకు చాలా ఫ్రీడమ్ ఇచ్చి వర్క్ చేయించుకున్నారు. అన్నారు.

గీత రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు మాట్లాడుతూ – "తమ్ముడు" సినిమాలో పగడాలమ్మ జాతర నేపథ్యంలో జై బగళాముఖీ పాట రాసే అవకాశం రావడంతో నా జన్మ ధన్యమైందని భావిస్తున్నాను. ఈ పాటను అజనీష్ ఎంతో ప్రతిభావంతంగా కంపోజ్ చేశాడు. అమ్మవారి పాటను ఈ సినిమాలో చిత్రీకరించాలని ఆలోచన దర్శకుడు శ్రీరామ్ వేణు గారికి రావడం గొప్ప విషయం. ఇందుకు నిర్మాతలు ఎంతో సపోర్ట్ చేశారు. ఈ పాటకు పనిచేస్తున్నప్పుడు తమ్ముడు సినిమా కోసం టీమ్ అంతా ఎంత కష్టపడుతున్నారో తెలిసింది. తమ్ముడు సినిమా మీద కనకవర్షం కురవాలని కోరుకుంటున్నా. అన్నారు.

నటి హరితేజ మాట్లాడుతూ – "తమ్ముడు" సినిమాలో ఒక ఇంపార్టెంట్ క్యారెక్టర్ చేశాను. ఈ సినిమా కోసం వెళ్లినప్పుడు డైరెక్టర్ గారు జ్వరంతో ఉండి కూడా క్యారెక్టర్ నెరేట్ చేశారు. ఇది నేను ఇప్పటిదాకా చేసిన అన్ని క్యారెక్టర్స్ లోకి డిఫరెంట్ గా ఉంటుంది. సినిమా షూటింగ్ లో కష్టపడ్డాం అయితే ఆ కష్టం తర్వాత సక్సెస్ రూపంలో రాబోతున్న సంతోషం ఎంతో విలువైనదిగా భావిస్తాను. అన్నారు.

బేబి దిత్య మాట్లాడుతూ – "తమ్ముడు" మూవీలో నన్ను ఆడిషన్ లో సెలెక్ట్ చేసిన డైరెక్షన్ టీమ్ కు థ్యాంక్స్ చెబుతున్నా. అలాగే నన్ను ఈ క్యారెక్టర్ లో నటింపజేసిన డైరెక్టర్, మా నాన్న గారికి థ్యాంక్స్. నన్ను బాగా చూసుకున్న టెక్నీషియన్స్, ఆర్టిస్టులకు థ్యాంక్స్. "తమ్ముడు" మూవీ అమేజింగ్ గా ఉంటుంది. మీరంతా బాగా ఇష్టపడతారు. అన్నారు.

మ్యూజిక్ డైరెక్టర్ అజనీష్ లోకనాథ్ మాట్లాడుతూ – "తమ్ముడు" మూవీకి పనిచేసిన ఎక్సిపీరియన్స్ చాలా ప్రత్యేకం. ఈ సినిమాలో ఒక సందర్భంలో డైరెక్టర్ గారు సెల్ఫ్ రెస్పెక్ట్ గురించి, మన ఇంటిగ్రిటీ గురించి చెప్పారు. ఆ టైమ్ లో నాకు కన్నీళ్లు వచ్చాయి. శ్రీరామ్ వేణు గారు చెప్పిన సీన్స్ నుంచే కొత్త తరహా మ్యూజిక్ చేసే స్ఫూర్తి



కలిగింది. ఈ సినిమాకు వర్క్ చేశాక నాకొక సోదరి ఉంటే బాగుండేది అనిపించింది. థియేట్రికల్ గా ఎక్సిపీరియన్స్ చేయాల్సిన చిత్రమిది. ఈ సినిమాను థియేటర్స్ లో మిస్ కాకండి. అన్నారు.

హీరోయిన్ సప్తమి గౌడ మాట్లాడుతూ – ఈ సినిమాలో రత్న అనే క్యారెక్టర్ లో నటించాను. ఈ పాత్ర కోసం నన్ను సెలెక్ట్ చేసుకున్న డైరెక్టర్ శ్రీరామ్ వేణు గారికి, నిర్మాతలు దిల్ రాజు, శిరీష్ గారికి థ్యాంక్స్. రత్న క్యారెక్టర్ లో నేను బాగా నటించేందుకు సపోర్ట్ చేసిన డైరెక్షన్ టీమ్ అందరికీ థ్యాంక్స్. హీరో నితిన్ తో వర్క్ చేయడం హ్యాపీగా ఉంది. ఈ మూవీ కోసం మేమంతా 2 ఇయర్స్ కష్టపడ్డాం. మరో మూడు రోజుల్లో మా మూవీ మీ ముందుకు వస్తోంది. "తమ్ముడు" సినిమాను థియేటర్స్ చూసి సపోర్ట్ చేస్తారని ఆశిస్తున్నా. అన్నారు.

హీరోయిన్ వర్ష బొల్లమ్మ మాట్లాడుతూ – "తమ్ముడు" మూవీలో నేను నటించగలను అని నాకంటే ఎక్కువ నమ్మిన వ్యక్తి మా డైరెక్టర్ శ్రీరామ్ వేణు గారు. ఈ పొట్టిపిల్ల ఏం చేస్తుందని అనుకోకుండా ఆయన నాకు ఈ అవకాశం ఇచ్చారు. ఏ మేకప్ లేకుండా ఫ్లైట్ దిగి శ్రీరామ్ గారి ఆఫీస్ కు వెళ్లాను. నన్ను చూసి ఇలా ఓకే అని క్యారెక్టర్ కు సెలెక్ట్ చేశారు. హీరో నితిన్ గారితో వర్క్ చేయడం హ్యాపీగా ఉంది. ఎన్నో జోక్స్ చెప్పి ఆయనను విసిగించారు. లయ గారు స్వీట్ పర్సన్. ఆమె మాలాంటి ఎంతోమందికి ఇన్స్పిరేషన్. దిల్ రాజు గారు ఇటీవల దిల్ రాజు డ్రీమ్స్ అనే ప్లాట్ ఫామ్ అనౌన్స్ చేశారు. లక్షలాది మందికి ఆ ప్లాట్ ఫామ్ హోప్ ఇస్తుందని ఆశిస్తున్నా. అడవిలో షూటింగ్ చేస్తున్నప్పుడు మా కంటే టెక్నీషియన్స్ ఎక్కువ శ్రమించారు. వారికి థ్యాంక్స్ చెబుతున్నా. మనం కొన్ని సినిమాలు థియేటర్స్ లో మిస్సయితే బాధపడతాం. ఆ సినిమాలను థియేటర్స్ లోనే ఎక్సిపీరియన్స్ చేయాలి. అలా థియేటర్స్ లో చూసి ఎంజాయ్ చేయాల్సిన సినిమానే "తమ్ముడు". అన్నారు.

నటి లయ మాట్లాడుతూ – ఈ మూవీ స్క్రిప్ట్ చెప్పినప్పుడు డిఫరెంట్ గా ఉందని అనుకున్నా. ఇలాంటి క్యారెక్టర్ నేను ఇప్పటిదాకా చేయలేదు. నా పర్సనల్ లైఫ్ లో కూడా ఇలాంటి ఎమోషన్స్ ఎక్సిపీరియన్స్ చేయలేదు. ఎందుకంటే మా ఇంట్లో నేను సింగిల్ చైల్డ్ ను. బ్రదర్స్, సిస్టర్స్ ఎవరూ లేరు. ఈ సినిమా కోసం 2 ఏళ్లు అయ్యింది అని అంటున్నారు. పదేళ్లు టైమ్ పట్టినా ఇలాంటి మంచి సినిమా పనిచేస్తాం. నా గత చిత్రాలు చూసి నన్ను ప్రేక్షకులు ఎంతగా అభిమానించారో, అదే ప్రేమను "తమ్ముడు" మూవీ మీద చూపిస్తారని కోరుకుంటున్నా. అన్నారు

నిర్మాత శిరీష్ మాట్లాడుతూ – "తమ్ముడు" మూవీకి వర్క్ చేసిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. ఈ సినిమా జూలై 4న సాధించబోయే సక్సెస్ క్రెడిట్ మొత్తం శ్రీరామ్ వేణుకే దక్కాలి. ఈ సినిమాకు మేము పడిన కష్టం తక్కువ. ఈ సినిమా సక్సెస్ నీది. మనం ఘన విజయాన్ని అందుకోబోతున్నాం. ఇలాంటి వేదక మీదే మళ్లీ సెలబ్రేట్ చేసుకుందాం. నితిన్ కెరీర్ లో జయం, గుండెజారి గల్లంతయ్యిందే మూవీస్ సక్సెస్ కు ఎంత సంతోష పడ్డాడో, "తమ్ముడు" మూవీ విజయం అంతకు రెట్టింపు ఆనందాన్నిస్తుంది. ప్రొడ్యూసర్స్ గా మేము నితిన్ కు ఆ ప్రామిస్ ఇస్తున్నాం. అన్నారు.

నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ – "తమ్ముడు" మూవీ ఔట్ పుట్ ఇంత బాగా రావడానికి టెక్నీషియన్స్ కష్టమే కారణం. డీవోపీ గుహన్ గారు, ఎడిటర్ ప్రవీణ్ పూడి, వీఎఫ్ఎక్స్ సూపర్ వైజర్, ఆర్ట్ చేసిన శేఖర్..ఇలా టెక్నీషియన్స్ శ్రీరామ్ వేణు విజన్ ను స్క్రీన్ మీదకు అద్భుతంగా తీసుకొచ్చారు. జై బగళాముఖీ పాటతో మా సినిమాకు ఒక వైబ్ వచ్చింది. ఆ పాట రాసిన జొన్నవిత్తుల గారికి థ్యాంక్స్. అజనీష్ లోకనాథ్ తన మ్యూజిక్ తో సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లాడు. మాతో శ్రీరామ్ వేణు సుదీర్ఘ ప్రయాణం చేస్తున్నాడు. ఆయన ఏంటో మాకు పూర్తిగా తెలుసు. మా దగ్గర ఎంసీఏ, వకీల్ సాబ్ లాంటి సూపర్ హిట్స్ చేశాడు. ఆ మూవీస్ కు మా దగ్గర నుంచి ఏదైనా సపోర్ట్ తీసుకున్నాడేమో గానీ "తమ్ముడు" సినిమాకు మాత్రం తను సోలోగా కష్టపడ్డాడు. ఈ మూవీ సాధించబోయే సక్సెస్ క్రెడిట్ శ్రీరామ్ వేణుదే. కార్తీక్, సత్య..వీళ్లిద్దరు శ్రీరామ్ వేణుతో మొదటినుంచీ ట్రావెల్ చేస్తున్నారు. నితిన్ తో పాటు ఐదుగురు వుమెన్స్ లయ, సప్తమి గౌడ, వర్ష బొల్లమ్మ, స్వసిక, దిత్య..స్ట్రాంగ్ రోల్స్ చేశారు. వీళ్ల క్యారెక్టర్స్ ఎప్పటికీ గుర్తుంటాయి. నితిన్ తో పాటు వీళ్ల ఐదుగురినీ హీరోలుగా అనౌన్స్ చేయొచ్చు. అంత బాగా పర్ ఫార్మ్ చేశారు. నితిన్ గత కొన్ని చిత్రాలు సక్సెస్ కాలేదని బాధలో ఉన్నాడు. కానీ "తమ్ముడు" ఆయనకు కమ్ బ్యాక్ మూవీ అవుతుంది. సంక్రాంతికి వస్తున్నాం తర్వాత మా బ్యానర్ కు మరో హిట్ "తమ్ముడు" ఇవ్వబోతోంది. రామ్ చరణ్ తో గేమ్ ఛేంజర్ చేశాం. చరణ్ తో సూపర్ హిట్ చేయలేకపోయామనే లోటు ఉంది. త్వరలోనే రామ్ చరణ్ తో ఓ సూపర్ హిట్ మూవీ చేయబోతున్నాం. త్వరలో ఆ ప్రాజెక్ట్ అనౌన్స్ చేస్తాం. అన్నారు.

హీరో నితిన్ మాట్లాడుతూ – "తమ్ముడు" మూవీ జూలై 4న థియేటర్స్ లోకి వస్తోంది. ఈ సినిమా శ్రీరామ్ వేణు గారి కోసం, నా సినిమాలను ఇష్టపడే అభిమానులు, నాకు సక్సెస్ రావాలని కోరుకునేవారి కోసం ఘన విజయం సాధించాలి. నా గత చిత్రాలు మీకు ఆనందాన్ని కలిగించలేదు. కానీ ఈ సినిమా తప్పకుండా సంతోషపెడుతుంది. ఈ చిత్రం కోసం శ్రీరామ్ వేణు ఎంత కష్టపడ్డాడో జూలై 4న మాట్లాడతాను. నా గత మూవీస్ నిరాశపర్చాయి. ఇక నుంచి మంచి స్క్రిప్ట్స్ తో మీ ముందుకు వస్తానని ప్రామిస్ చేస్తున్నా. "తమ్ముడు" మూవీకి వర్క్ చేసిన టెక్నీషియన్స్ కు థ్యాంక్స్. అలాగే నా కో స్టార్స్ 80 డేస్ ఫారెస్ట్ లో షూటింగ్ చేశారు. అందులో సగం నైట్ షూట్స్, సగం డే షూట్స్ ఉంటాయి. అడవిలో జ్వరం వచ్చినా, ఫుడ్ పాయిజన్ అయినా, గాయాలు అయినా ఓర్చుకుని నటించారు. ఉదయం 7 గంటలకు షూట్ అంటే సెట్ లో టైమ్ కు ఉండేవారు. వీళ్లు లేకుంటే సినిమా కంప్లీట్ అయ్యేది కాదు. నేను కొంచెం దిగులుగా ఉంటే రాజు గారు శిరీష్ గారు నాకు బూస్ట్ ఇచ్చేలా మాట్లాడేవారు. ఇది థియేట్రికల్ గా మీకు మంచి ఎక్సిపీరియన్స్ ఇచ్చే సినిమా. జూలై 4న థియేటర్స్ కు వెళ్లి మూవీ చూడండి. అన్నారు.

డైరెక్టర్ శ్రీరామ్ వేణు మాట్లాడుతూ – రాజు గారు, శిరీష్ గారు నాకు ఫ్యామిలీ మెంబర్స్ లాంటి వాళ్లు. నాకంటే "తమ్ముడు" సినిమాను ఎక్కువగా నమ్మిన వ్యక్తి శిరీష్ గారు. నేను ఎప్పుడైనా దిగాలుగా ఉంటే అన్నం ఉడికిందంటే ఒక మెతుకు చూస్తే చాలు ఈ సీన్ చాలు అద్భుతంగా చేశావ్ అంటూ ఎంకరేజ్ చేసేవారు. "తమ్ముడు" సినిమాను ఇలా థియేట్రికల్ ఎక్సిపీరియన్స్ కోసం డిజైన్ చేశానని చెప్పినప్పుడు ప్రొడ్యూసర్స్ గా ఫుల్ ఫ్రీడమ్ ఇచ్చారు. రాజు గారు బిజీ వల్ల మాకు టైమ్ కేటాయించకున్నా శిరీష్ గారు ప్రతిసారీ మా యోగక్షేమాలు కనుక్కునేవారు. మాకు కావాల్సింది ప్రొవైడ్ చేసేవారు. రాజుగారు, శిరీష్ గారు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నాననే అనుకుంటున్నాను. హీరో నితిన్ గురించి చెప్పాలంటే ఈ సినిమా కోసం ప్రతి విషయంలో అన్ కండీషనల్ గా సపోర్ట్ చేశారు. నేను అనుకున్న క్యారెక్టర్ ను ఎంతో బాగా పర్ ఫార్మ్ చేశాడు. మా పాప దిత్య మూవీలో నటించింది. ఈ సినిమా షూటింగ్ లో నా వైఫ్, పాప నాతోనే ఉన్నారు. షూటింగ్ టైమ్ లో ఫ్యామిలీ మన దగ్గరే ఉంటే ఎంత సపోర్ట్ వస్తుందో నేను ఈ సినిమాకు ఎక్సిపీరియన్స్ చేశాను. ఈ మూవీలో మీరు కొత్త లయ గారిని చూస్తారు. ఆమె ఈ మూవీ కోసం ఎంతో కష్టపడ్డారు. వర్ష నాకు కూతురు లాంటిది. ఈ సినిమా కోసం కిక్ బాక్సింగ్ నేర్చుకుంది. ఈ మూవీ కోసం మెయిన్ ఆర్టిస్టులు ప్రతి ఒక్కరూ ఒక విద్య నేర్చుకున్నారు. ఈ సినిమాలో కీ రోల్స్ అన్నింటికీ యాక్షన్ పార్ట్ ఉంటుంది. ఈ సినిమాలోని ఫ్యామిలీ ఫిల్లర్ లాంటిది. వాళ్లమీదే ఎమోషన్ క్యారీ అవుతుంటుంది. డీవోపీలుగా చేసిన సేతు, సమీర్ రెడ్డి గారు, గుహన్ గారు బ్రిలియంట్ విజువల్స్ ఇచ్చారు. మ్యూజిక్ డైరెక్టర్ అజనీష్ సీన్స్ చూసి తను బాగా కనెక్ట్ అయ్యి బెటర్ మెంట్ కోసం రెండుసార్లు బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఇచ్చాడు. జూలై 4 తర్వాత "తమ్ముడు" మూవీ గురించి మాట్లాడుతాను. అన్నారు.

నటీనటులు – నితిన్, లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ, స్వసిక విజయన్, బేబీ శ్రీరామ్ దిత్య, తదితరులు

## "తమ్ముడు" మూవీలో పవర్ ఫుల్ వుమెన్ క్యారెక్టర్స్ చూస్తూ మహిళా ప్రేక్షకులు హ్యాపీగా ఫీలవుతారు

"సంక్రాంతికి వస్తున్నాం" బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో వస్తున్న మరో సూపర్ హిట్ మూవీ "తమ్ముడు". నితిన్ హీరోగా దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్రీరామ్ వేణు దర్శకత్వం వహిస్తున్నారు. లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. "తమ్ముడు" సినిమా ఈ నెల 4న వరల్డ్ వైడ్ గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ నేపథ్యంలో మూవీ హైలైట్స్ తో పాటు రత్న క్యారెక్టర్ లో నటించిన తన ఎక్సిపీరియన్స్ తెలిపారు హీరోయిన్ సప్తమి గౌడ.



– కాంతార సినిమా తర్వాత దర్శకుడు శ్రీరామ్ వేణు గారి దగ్గర నుంచి "తమ్ముడు" మూవీ కోసం కాల్ వచ్చింది. హైదరాబాద్ వచ్చి లుక్ టెస్ట్ ఇచ్చాను. లుక్ టెస్ట్ లో ఓకే అయ్యాక, డైలాగ్ వెర్షన్ చెప్పారు. అప్పటికే రత్న క్యారెక్టర్ గురించి కంప్లీట్ గా స్క్రిప్ట్ ఉంది. హార్స్ రైడింగ్ నేర్చుకోమని చెప్పారు. అరకులో షూటింగ్ చేశాం. నితిన్ గారి భుజానికి గాయం వల్ల షూటింగ్ కొంత ఆలస్యమైంది. "తమ్ముడు" మూవీకి వర్క్ చేయడం మంచి ఎక్సిపీరియన్స్ ఇచ్చింది.

– అంబరగొడుగు అనే ఊరిలో ఉండే రత్న అనే అమ్మాయి క్యారెక్టర్ నాది. తను పవన్ కల్యాణ్ అభిమాని. నా క్యారెక్టర్ కు ఒక డిఫరెంట్ లవ్ స్టోరీ కూడా ఉంటుంది. కాంతారతో చూస్తే లుక్ వైజ్ నా క్యారెక్టర్ ఒకేలా ఉంది అనిపించవచ్చు కానీ క్యారెక్టర్ గా చూస్తే పూర్తిగా భిన్నమైనది. "తమ్ముడు" కాస్త సీరియస్ సబ్జెక్ట్..ఇందులో నా క్యారెక్టర్ ద్వారా ఫన్ క్రియేట్ అవుతుంది. లయ, నితిన్ గారు కొన్ని పరిస్థితుల్లో అంబరగొడుగు అనే ఊరికి వస్తారు. వారి జర్నీలో రత్న ఎలా భాగమైంది అనేది ఆసక్తికరంగా ఉంటుంది. నితిన్, లయ గారు ఉన్న సిచ్యువేషన్ తెలియకుండా వారితో నా తరహాలో జోవియల్ గా ఉంటాను. అది ఆడియెన్స్ కు హ్యూమర్ ఇస్తుంది. రత్న రేడియో జాకీ కాదు. తను పాత్ర ఎలా ఉంటుందో మూవీలో చూడాలి. కొండలు, గుట్టల్లాంటి ప్రాంతంలో హార్స్ రైడింగ్ చేయాల్సివచ్చింది. రోజూ మూడు, నాలుగు గంటలు హార్స్ రైడింగ్ చేయడంతో ఇబ్బందిపడ్డాను. కానీ ఆ సన్నివేశాలన్నీ బాగా వచ్చాయనే సంతృప్తి ఉంది.

– పవన్ కల్యాణ్ గారి తమ్ముడు సినిమా గురించి నాకు ఐడియా ఉంది. వేణు గారు చెప్పారు. ఆ సినిమాతో పవన్ గారు ఎంత పెద్ద సక్సెస్ ఇచ్చారో మనందరికీ తెలుసు. నేను కంప్లీట్ మూవీ చూడలేదు. మా మూవీ రిలీజ్ లోపు పవన్ గారి తమ్ముడు మూవీ చూస్తాను.

– "తమ్ముడు" సినిమా నటిగా నాకు తప్పకుండా మంచి పేరు తెస్తుందని ఆశిస్తున్నా. ఈ చిత్రంలో నాది లెంగ్తీ రోల్ కాదు, కానీ ఇంపాక్ట్ ఫుల్ క్యారెక్టర్. రత్న క్యారెక్టర్ రాసేప్పుడు మిగతా వాటి కంటే ఎంజాయ్ చేశానని డైరెక్టర్ వేణు గారు చెప్పేవారు. ఈ సినిమాకు ఫస్ట్ సెలెక్ట్ అయిన ఆర్టిస్ట్ నేనే.

– "తమ్ముడు"లో నేను, లయ, దిత్య, వర్ష, స్వసిక..ఇలా మా అందరి క్యారెక్టర్స్ కు ఇంపార్టెన్స్ ఉంటుంది. మా ఐదు వుమెన్ క్యారెక్టర్స్ డిఫరెంట్ గా, పవర్ ఫుల్ గా ఉంటాయి. గుత్తి క్యారెక్టర్ చూస్తే బస్ డ్రైవ్ చేస్తుంది. తను బస్ డ్రైవింగ్ ఈ మూవీ కోసం నేర్చుకుంది. లయ గారు స్ట్రిక్ట్ ఆఫీసర్ గా కనిపిస్తారు. నేను, వర్ష..ఇలా మా అందరికీ ఫైట్ సీక్వెన్స్ లు ఉంటాయి. సినిమాల్లో హీరోతో సాంగ్స్ పాడే హీరోయిన్ క్యారెక్టర్స్ చూస్తుంటాం. కానీ ఇందులో ఫైట్ చేసే హీరోయిన్స్ ను చూస్తారు. వుమెన్ క్యారెక్టర్స్ ను ఇంత బలంగా తెరకెక్కించినందుకు రేపు థియేటర్స్ లో "తమ్ముడు" సినిమా చూసే మహిళా ప్రేక్షకులు చాలా హ్యాపీగా ఫీలవుతారు.

– ఈ మూవీలో నితిన్ తో నాకు లవ్ ట్రాక్ ఉంటుంది. మా టీనేజ్ ప్రేమ తర్వాత మరింత పరిణితి చెందుతుంది. మూవీలో రత్న, నితిన్ క్యారెక్టర్ కలవాలని ప్రేక్షకులు కోరుకుంటారు. దిల్ రాజు గారి ఎస్వీసీ సంస్థలో నా ఫస్ట్ తెలుగు మూవీ చేయడం హ్యాపీగా ఉంది. ఒక సినిమా బాగా ప్రమోషన్ చేసి రిలీజ్ చేయాలంటే మంచి సంస్థలకే సాధ్యమవుతుంది. డైరెక్టర్ శ్రీరామ్ వేణు గారు "తమ్ముడు" మూవీ కోసం ఎంతో కష్టపడ్డారు. ప్రతి క్యారెక్టర్ ను పక్కాగా డిజైన్ చేసుకున్నారు. ఆర్టిస్టులే కాదు టెక్నీషియన్స్ నుంచి కూడా తనకు కావాల్సిన ఔట్ పుట్ కాంప్రమైజ్ కాకుండా తీసుకున్నారు.

– బిగ్ థియేట్రికల్ ఎక్సిపీరియన్స్ కోసం "తమ్ముడు" మూవీని చూడండి. మీరు ట్రైలర్, రిలీజ్ ట్రైలర్ చూస్తే సినిమా ఎంత గ్రాండ్ గా ఉండబోతుందో తెలుస్తుంది. ఇంట్లో ఇలాంటి సినిమా చూస్తే ఎలాంటి ఇంపాక్ట్ ఉండదు. థియేటర్ లోనే "తమ్ముడు" చిత్రాన్ని బాగా ఎంజాయ్ చేస్తారు.

– నాకు కమర్షియల్ మూవీస్ చేయడం ఇష్టమే. "తమ్ముడు" కూడా కమర్షియల్ మూవీనే. పుష్ప లో రశ్మిక చేసిన పాత్ర నాకు చాలా నచ్చింది. అలాంటి ఆఫర్స్ వస్తే చేసేందుకు సిద్ధంగా ఉన్నాను. కాంతార సక్సెస్ తర్వాత నాకు అలాంటి క్యారెక్టర్స్ ఆఫర్ చేశారు. అందుకే చాలా మూవీస్ వదులుకున్నాను. ఎక్కువ చిత్రాల్లో మీకు నేను కనిపించకపోవడానికి కారణమదే. డిఫరెంట్ రోల్స్ వస్తే తప్పకుండా చేస్తా. ప్రస్తుతం తెలుగులో మరో రెండు చిత్రాలతో పాటు తమిళంలో, కన్నడలో మూవీస్ చేస్తున్నా. వాటి డీటెయిల్స్ త్వరలో వెల్లడిస్తా. భాషాలకు అతీతంగా అన్ని చిత్రాల్లో నటించాలని కోరుకుంటున్నా

## మిగిలింది ఎండిన రక్తపు మరక మాత్రమే..

### హృదయ విదారక ఘటనను గుర్తుకు చేసుకొని చలించిపోయాను.. జూలై 4న సోనీ LIVలో ప్రీమియర్ కానున్న 'ది హంట్: ది రాజీవ్ గాంధీ అస్సాసినేషన్ కేస్'పై అమిత్ సియాల్

**మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ హత్య ఆధారంగా 'ది హంట్: ది రాజీవ్ గాంధీ అస్సాసినేషన్ కేస్'ను జాతీయ అవార్డు గ్రహీత నాగేష్ కుకునూర్ తెరకెక్కించారు. అనిరుధ్య మిత్ర బెస్ట్ సెల్లింగ్ పుస్తకం 'నైన్టీ డేస్' నుంచి ఈ సిరీస్‌ను నగేష్ కుకునూర్ రూపొందించారు. ఆ కేసుని ఛేదించే క్రమంలో SITకి నాయకత్వం వహించిన వారు D.R. కార్తికేయన్. ఆయన పాత్రను అమిత్ సియాల్ పోషిస్తున్నారు.**

ఈ మేరకు అమిత్ సియాల్ మాట్లాడుతూ..'ఒక నటుడికి ఇలాంటి ఓ



గొప్ప పాత్రను పోషించే అవకాశం రావడం అదృష్టం.కార్తీకేయన్ లాంటి గౌరవప్రదమైన, దృఢ నిశ్చయం ఉన్న వ్యక్తిని పాత్రను బాధ్యతతో పోషించాల్సి ఉంటుంది. ఇది కేవలం రాజకీయ థ్రిల్లర్ కాదు. కార్తికేయన్ పేలుడు జరిగిన ప్రదేశాన్ని సందర్శించే క్షణం ఉంటుంది. అక్కడ శరీరం అయితే కనిపించ లేదు. ఎండిన రక్తానికి సంబంధించిన పెద్ద గుర్తు మాత్రమే ఉంటుంది. ఒకరిని కోల్పోవడం.. అసలు వీడ్కోలు చెప్పే వీలు కూడా లేని ఘటన ఎంతగానో కదిలిస్తుంటుంది.

ఈ సిరీస్‌లో ఎస్పీ అమిత్ వర్మగా సాహిల్ వైద్, డిఎస్పీ రగోత్తమన్‌గా భగవతి పెరుమాళ్, డిఐజి అమోద్ కాంత్‌గా దానిష్ ఇక్బాల్, డిఐజి రాధావినోద్ రాజుగా గిరీష్ శర్మ, మరియు ఎన్ఎస్జి కెప్టెన్ రవీంద్రన్‌గా విద్యుత్ గార్గ్. ఈ సిరీస్‌లో షఫీక్ ముస్తఫా, అంజనా బాలాజీ, బి. సాయి దినేష్, శ్రుతి జయన్, గౌరీ మీనన్ కూడా కీలక పాత్రల్లో నటించారు. 'ది హంట్: ది రాజీవ్ గాంధీ అస్సాసినేషన్ కేస్' సిరీస్ జూలై 4న సోనీ లివ్‌లో స్ట్రీమింగ్ కానుంది.

## విజయ్ సేతుపతి, సంయుక్త, పూరి జగన్నాథ్, చార్మీ కౌర్ అత్యంత ప్రతిష్టాత్మక పాన్ ఇండియా ప్రాజెక్ట్ కోసం JB మోషన్ పిక్చర్స్ తో కొలాబరేట్ అయిన పూరి కనెక్ట్స్ - పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది., జూలై మొదటి వారం నుంచి రెగ్యులర్ షూటింగ్

డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, వెర్సటైల్ హీరో విజయ్ సేతుపతితో కలిసి అత్యంత ప్రతిష్టాత్మక పాన్-ఇండియా



మూవీ చేయబోతున్నారు. ప్రీ-ప్రొడక్షన్ పూర్తయిన ఈ చిత్రం త్వరలో సెట్స్ పైకి వెళ్లనుంది. నిర్మాతలు స్టార్ నటీనటులను ఒక్కొక్కరిగా పరిచయం చేయడం ఈ ప్రాజెక్ట్ చుట్టూ అంచనాలు పెరుగుతున్నాయి. ఈ అత్యంత ప్రతిష్టాత్మకమైన వెంచర్ ని పూరి జగన్నాథ్ పూరి కనెక్ట్స్ బ్యానర్‌లో చార్మీ కౌర్ ప్రెజెంట్ గా, JB మోషన్ పిక్చర్స్ JB నారాయణ్ రావు కొండ్రోల్లా కొలాబరేషన్ తో నిర్మిస్తున్నారు. JB మోషన్ పిక్చర్స్‌తో కొలాబరేషన్ మూవీ గ్రాండియర్ ని మరింతగా పెంచుతోంది, దర్శకుడు పూరి జగన్నాథ్ సినిమాకి సంబంధించిన అన్నీ విషయాల్లో చాలా కేర్ తీసుకుంటున్నారు. దేశవ్యాప్తంగా ప్రేక్షకులని అలరించే స్క్రిప్ట్, నటీనటులని ఎంపిక చేశారు. ఈ చిత్రంలో విజయ్ సేతుపతి సరసన సంయుక్త కథానాయికగా నటిస్తుండగా, టబు, విజయ్ కుమార్ ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు. డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ – మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి కాంబినేషన్లో వస్తున్న చిత్రం ఈరోజు పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది., జూలై మొదటి వారం నుంచి ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది దేశవ్యాప్తంగా ప్రేక్షకులను అలరించే లక్ష్యంతో ఈ పాన్-ఇండియా ఎంటర్‌టైనర్ తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ.. ఐదు భాషలలో విడుదల కానుంది. మరిన్ని ఎక్సయిటింగ్ అప్‌డేట్స్ ని మేకర్స్ త్వరలో రివిల్ చేయనున్నారు.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038,
T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756